

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 21 జనవరి 2019 | హైదరాబాద్
సంపుటి 12 | సంచిక 82
| పేజీలు 12+16 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : పౌర్ణమి ఉ.11.21 నక్షత్రం. పుష్యమి తె.4.48, వర్జ్యం మ.2.06 నుంచి 3.34 వరకు
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.38 గం; సూర్యాస్తమయం: సా.5.51

గిన్నిస్ జల్లికట్టు



• స్వయంగా ప్రారంభించిన తమిళ సీఎం • పుదుక్కోట్టై జిల్లా విరాళిమలైలో అతిపెద్ద జల్లికట్టు • 2500 ఎద్దులను వదిలిన నిర్వాహకులు • వాటిని అదుపు చేసేందుకు ప్రయత్నించిన 3 వేల మంది • ఎద్దు పొడిచి ఒకరు మృతి

వివరాలు 6లో

సముద్ర విషాదం



• పల్టీ కొట్టిన అక్రమ వలసదారుల బోట్లు • మధ్యధరా సముద్రంలో 170 మంది గల్లంతు • ఇటలీ తీరం సమీపంలో ఘటన • లిబియా, మొరాకో బోట్లు పల్టీ • ప్రాణాలు దక్కించుకున్న ఒకే ఒక్కడు

వివరాలు 6లో

గతం కంటే మిన్న

పరిపాలనను కొత్త పుంతలు తొక్కిస్తాం



• ఆర్థిక ప్రగతిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ 1 • జీఎస్టీ వసూళ్లలో దేశంలోనే ముందంజలో ఉన్నాం • మొదటి ప్రాధాన్యత సాగునీటి పైనే • రానున్న మూడేళ్లలో ఒక కోటి 25 లక్షల ఎకరాలకు నీరందిస్తాం • సాగునీటి ప్రాజెక్టులపై ఇప్పటివరకు రూ. 99 వేల కోట్లు ఖర్చు పెట్టాం • ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రూ. లక్షా 17 వేల కోట్లు ఖర్చు చేస్తాం • సమగ్ర అధ్యయనం తరువాతే రుణ మాఫీపై నిర్ణయం • నిరుద్యోగ భృతిపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి అమలు చేస్తాం • ఆయుష్మాన్ భారత్ కంటే ఆరోగ్యశ్రీయే ఉత్తమం • కేసీఆర్ కిట్‌లో కేంద్ర ప్రభుత్వం వాటా ఏమాత్రం లేదు • అన్ని గ్రామ పంచాయతీలకు బీటీ రోడ్లు వేస్తాం • ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నిటినీ అమలు చేస్తాం • శాసనసభలో సీఎం కేసీఆర్

విపక్ష నేతగా భట్టి



• స్పీకర్‌కు లేఖను ఇచ్చిన కాంగ్రెస్ • గుర్తించిన పోచారం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన వాగ్దానాలు వందకు వందశాతం గతంలో నెరవేర్చినట్టుగానే ఇప్పుడు కూడా నెరవేరుస్తామని హామీ ఇస్తున్నట్లు సీఎం కేసీఆర్ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఎమ్మెల్యే కొప్పుల శాసనసభలో ప్రతిపాదించారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దాన్ని బలపరిచారు. అనంతరం కాంగ్రెస్ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి, మజ్లిస్ శాసనసభ్యులు బలాల, బీజేపీ నుంచి రాజాసింగ్ చర్చలో పాల్గొన్నారు. అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. చర్చలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన,

మిగతా 6లో

అసెంబ్లీ నిరవధిక వాయిదా

• ఆదివారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టిన కొప్పుల ఈశ్వర్ • సర్కారు మేనిఫెస్టోనే గవర్నర్ ప్రసంగంలో ఉందన్న కేసీఆర్

వివరాలు లోపలి పేజీల్లో

అది అస్థిర కూటమి

• వాళ్లది ధన శక్తి మాది జన శక్తి • ప్రజలు అవివేకులా? • 125 కోట్ల మంది మా వెంటే ఉన్నారు • విపక్షాలు కలిసినా బీజేపీని ఏమీ చేయలేరు • గోవా బీజేపీ కార్యకర్తలతో నరేంద్ర మోడీ • ఏపీ సీఎం చంద్ర బాబుపై పరోక్ష విమర్శలు



న్యూఢిల్లీ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమికి అప్పుడే 'మహా కూటమి' సాకులు వెతుక్కోవడం మొదలు పెట్టిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈవీఎంలను విలన్‌గా చూపించడం మొదలు పెట్టారని, ప్రతి పార్టీ ఎన్నికల్లో గెలవాలనుకోవడం సహజమేనని, అయితే ప్రజలు అవివేకులనుకుంటే అంత కంటే తెలివితక్కువతనం ఉండదని ఆయన అన్నారు. గోవా పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలతో మోడీ ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతిపక్షాలు ఒకరితో మరొకరు పొత్తు పెట్టుకుంటే, తమ పార్టీ 125 కోట్ల ప్రజలతో మమేకమవుతోందని చెప్పారు. వంశ పారపర్యం, అవినీతి, ప్రతికూల భావాలు, అసమానత్వ భావాలు ఉన్న వారంతా కలసి ఏర్పాటు చేసుకుంటున్నదే 'మహా కూటమి' అని మోడీ ఎద్దేవా చేశారు.

బాబుపై పరోక్ష విమర్శలు : టీఎంసీ సారథ్యంలో జరిగిన ప్రతిపక్షాల మహా ర్యాలీపై మోడీ మాట్లాడుతూ, 'కోల్‌కతాలో వేదికను పంచుకున్న నేతల్లో చాలా మంది ప్రముఖ నేతల కొడుకులు, సొంత పిల్లలను పైకి తీసుకురావాలని కోరుకుంటున్న వారే' అని పరోక్షంగా టీడీపీ చీఫ్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుమారుడిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్‌పై ప్రశంసలు కురిపిస్తూ, 'నా ప్రియతమ మిత్రుడు మనోహర్‌జీ, గోవా పాపులర్ ముఖమంత్రి, ఆధునిక గోవా రూపశిల్పి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. ఆరోగ్యం

మిగతా 6లో

వైసీపీకి వంగవీటి రాధా రాజీనామా

• వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖను పంపిన రాధా • ఫలించని బొత్స రాయభారం • జనసేనలోకి వెళ్లనున్నారా? • నేను ఎవరిపై ఆధారపడబోను • రెండు రోజుల్లో కార్యాచరణ • రాజీనామా అనంతరం మీడియాతో వంగవీటి



వివరాలు 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఎమ్మెల్యేల మధ్య ఘటన

• బెంగళూరు రిసార్టులో ఘర్షణ • ఎమ్మెల్యే తలపై బాటిల్‌తో కొట్టిన మరో ఎమ్మెల్యే • ఎమ్మెల్యేలను రిసార్టుకు తరలించిన కాంగ్రెస్ • ఆనంద్ సింగ్ తలపై బాటిల్‌తో కొట్టిన జేఎన్ గణేష్



6లో

అమిత్ షా డిశ్చార్జ్



6లో

• స్వైన్ ఫ్లూ బారిన పడడంతో ఎయిమ్స్‌లో చేరిన బీజేపీ చీఫ్ • మీ అభిమానంతో కోలుకుంటానని గతంలో ట్వీట్ • అనారోగ్యం కారణంగా కడప సమ్మేళనానికీ రాని షా

నేడే తొలివిడత పంచాయతీ

• పోలింగ్ ఏర్పాట్లు పూర్తి • ఉదయం 7 గంటల నుంచి 1 గంట వరకు పోలింగ్ • ఆ వెంటనే కౌంటింగ్ • సాయంత్రం మూడు గంటలకు ఉప సర్పంచ్ ఎన్నిక • ఏర్పాట్లు చేసిన ఎన్నికల కమిషన్ • పెద్ద ఎత్తున చేతులు మారుతున్న ధనం • మొత్తం 3,701 పంచాయతీలకు ఎన్నికలు • ఎన్నికల కేంద్రాలకు తరలివెళ్లిన అధికారులు • మద్యం షాపుల మూసివేత

రాష్ట్రంలోని 194మండలాల్లో మొదటి విడత పంచాయితీ ఎన్నికల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆదివారం రాత్రికి పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు పోలింగ్ సామాగ్రితో వెళ్లిపోయారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 3,701 పంచాయతీలకు పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ అనంతరం అక్కడే ఓట్ల లెక్కింపును చేపట్టి విజేతలను ప్రకటిస్తారు. అనంతరం ఉప సర్పంచ్ ఎన్నికను కూడా నిర్వహిస్తారు.



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి: మొదటి దశ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లను భారీ ఎత్తున ప్రలోభపెడుతున్నారు. వీరిని ప్రసన్నం చేసుకొనేందుకు అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో కూడా అభ్యర్థులు ఓటర్లను అట్రాక్టివ్ చేసేందుకు పలు మార్గాలు వెతుకుతున్నారు. అందులో భాగంగా మద్యం,డబ్బులను సైతం ఓటర్లకు భారీ ఎత్తున పంచుతున్నారు. ఎన్నికల సమయంలో వైన్ షాపులను మూసివేసే అధికారులు ఈ ఎన్నికల్లో కూడా అదే విధానం అనుసరించనున్నారు.

ఎక్సైజ్ శాఖ ఆదేశాలు : ఎన్నికలు జరుగనున్న 194 మండలాల్లో వైన్ షాపులు మూసివే



యాలని ఎన్నికల అధికారుల నిర్ణయంతో ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ జరగడానికి రెండు రోజుల ముందు సాయంత్రం 5 గంటలకు మద్యం దుకాణాలు బంద్ చేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ సోమేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనితో జనవరి 19వ తేదీ సాయంత్రం నుండి దుకాణాలు బంద్ అయ్యాయి. ఓట్ల లెక్కింపు పూర్తయిన తరువాతే దుకాణాలు తెరుచుకుంటాయి.


అంతే ఇంతే!



ఇకపై అచ్చే దిన్ కాస్తా అప్పు దిన్ అవుతుందేమో

కేసీఆర్ మరో మహాయాగం

5 రోజులు జరగనున్న సహస్ర మహా చండీయాగం



• ఏర్పాట్లను పరిశీలించిన సీఎం • 25 వరకు కొనసాగనున్న యాగం • సీఎం సొంత వ్యవసాయ క్షేత్రంలో చురుగ్గా ఏర్పాట్లు • కుటుంబ సభ్యులతో మాత్రమే నిర్వహించాలని యోచన? • చివరి నిమిషంలో వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి ఆహ్వానం • సన్నిహితంగా ఉండే పార్టీ రాష్ట్ర నాయకులకూ ఆహ్వానం? • శృంగేరి శారదాపీఠం సంప్రదాయంలో మహాయాగం • 200 మంది ఋత్విక్కులు హాజరు • యాగంలో మొత్తం వెయ్యి పారాయాణాలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సిద్దిపేట జిల్లా, జగదేవ్‌పూర్ మండలం లోని ఎర్రవల్లిలోని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వ్యవసాయక్షేత్రంలో భారీ ఎత్తున సహస్ర మహా చండీ యాగాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సోమవారం నుంచి నిర్వహించనున్న సహస్ర మహా చండీ యాగం ఏర్పాట్లను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పరిశీలించారు. ఈ యాగం సోమవారం ఉదయం 11గంటల నుంచి ప్రారంభం అవుతుంది. లోక కళ్యాణం కోసం ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు మహారుద్ర సహిత సహస్ర చండీ మహాయాగం చేయాలని సంకల్పించారు. ఈ

మిగతా 6లో



గండ్ర వ్యాఖ్యలపై మండిపడ్డ సీఎం కేసీఆర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మాన చర్చలో పాల్గొన్న గండ్ర మాట్లాడుతూ మీగవర్నర్ అంటూ ప్రభుత్వానుద్దేశించి అనడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకున్నారు. గవర్నర్ ఎవరికైన ఒకరే ఉంటారని, గండ్ర వ్యాఖ్యలను రికార్డుల్లో నుంచి తొలగించాలన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై గండ్ర స్పందిస్తూ గవర్నర్ ప్రసంగంలోని వ్యాఖ్యలను ఉటంకిస్తూ మైనార్టీ రిజర్వేషన్ల కోసం టీఆర్‌ఎస్ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. దాంతో మళ్లీ ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని అవునని, ఇక్కడ ఉన్నది టీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఎందుకంత అసహనమన్న ఆయన, ఖచ్చితంగా అలాగే రాస్తామంటూ విస్పష్టం చేశారు. కాంగ్రెస్ నేత గండ్ర వెంకటరమణారెడ్డిపై ముఖ్యమంత్రి కేసీఆర్ మడిపడ్డారు. గవర్నర్ తన ప్రసంగంలో టీఆర్‌ఎస్ మేనిఫెస్టోనే చదివారన్న గండ్ర విమర్శలపై కూడా సీఎం ధీటుగా స్పందించారు. ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్న పార్టీ మేనిఫెస్టోనే గవర్నర్ ప్రసంగిస్తారని అన్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అక్కడి గవర్నర్లు కాంగ్రెస్ మేనిఫెస్టోనే చదువుతారని, అలాగే తెలంగాణలో టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇక్కడ గవర్నర్ ప్రసంగం టీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోనే ప్రతిబింబిస్తుందని కేసీఆర్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలుచేసి తీరుతామని కేసీఆర్ స్పష్టం చేశారు. గత టర్మ్‌లో మ్యానిఫెస్టోలో లేకపోయినా 72 పథకాలు అమలుచేశామన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కూడా కాంగ్రెస్ ఆలోచన మారడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే రుణమాఫీ చేస్తామని, ఈసారి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని కేసీఆర్ హామీ ఇచ్చారు. రూ.24 వేల కోట్ల రైతు రుణాలు ఉంటాయని అంచనా వేసినట్లు చెప్పారు.



ప్రధాన పార్టీల్లో టిక్కెట్ల రగడ?

- టిక్కెటు రాదని తెలిస్తే జంప్ • వైసీపీని వీడిన వంగవీటి రాధా
- పాత, కొత్త నేతల మధ్య అంతర్యుద్ధం • టీడీపీ, వైసీపీలకు తప్పని తలనొప్పి • అధికార పార్టీలోనే ఎక్కువగా కొనసాగుతున్న ఆధిపత్య పోరు? • పాత, కొత్త నేతల మధ్య అంతర్గతంగా చిచ్చు
- పరిస్థితి చెయ్యిదాటితే అసలుకే ముప్పు అని ఆందోళన
- టీడీపీలో తిరుగుబాట్లపై వైసీపీ ఆసక్తి? • గ్రూపు రాజకీయాలపై బాబు పట్టు సాధిస్తారా • వైసీపీలోని నేతల మధ్య ఆధిపత్య పోరుపై జగన్ నియంత్రణ ఉంటుందా?

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : మొన్నటి వరకు సాగిన ఆపరేషన్ ఆకర్ష్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఒకే నియోజకవర్గానికి చెందిన నేతలు ఆపరేషన్ ఆకర్ష్‌వల్ల ఒకే పార్టీలో చేరడంతో టిక్కెట్ల రగడ మొదలైంది. అధికార టీడీపీ, ప్రధాన ప్రతిపక్షం వైసీపీలలో అంతర్గత పోరు రాజుకొంటోంది. ఇప్పటికే ఉన్న పార్టీలలోని పాత నేతలకు కొత్తగా వలసల ద్వారా వస్తున్న నేతల మధ్య పొసగని పరిస్థితి కనిపిస్తోంది. టీడీపీ, వైసీపీ రెండు పార్టీలలో ఈ గ్రూపు రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ఆపరేషన్ ఆకర్ష్ వల్ల తాత్కాలికంగా కొన్ని ప్రయోజనాలు పొందినా ముమ్ముందు మాత్రం ప్రధాన పార్టీల నాయకత్వాలకు గ్రూపు తగదాల తలనొప్పి తప్పకపోవచ్చు. ఈ పరిణామాలు వచ్చే ఎన్నికల్లో ఆయా పార్టీలపై ప్రభావం మెండుగా చూపినా ఆశ్చర్యపోనక్కర్లేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. సంపూర్ణ మెజార్టీ ఉన్నా టీడీపీ సర్కార్ తన ప్రత్యర్థి అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని చిత్తుచేయడమే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్‌ను ప్రారంభించింది. ఏకంగా ఆ పార్టీకి చెందిన 22 మంది ఎమ్మెల్యేలను తన పార్టీ వైపు తిప్పుకోవడమే కాకుండా వారిలో నలుగురికి మంత్రి పదవులు కూడా ఇచ్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ ఆపరేషన్ ఆకర్ష్‌తో టీడీపీ బలపడినా, ఇప్పటికే పార్టీలోనున్న పాత, వలసొచ్చిన కొత్త నేతల మధ్య ఎంతవరకు సమన్వయం సాధ్యమైందో ఆ పార్టీ నాయకత్వమే చెప్పలేని పరిస్థితి. పాత, కొత్త నేతల మధ్య టీడీపీలో గ్రూపులు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నది ఆ పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. మరోవైపు ఈ పాత, కొత్త నేతల మధ్య వివాదంతో టీడీపీలోనున్న అసంతృప్తి నేతలకు గాళం వేసే ప్రయత్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తోంది. ఆ పార్టీకి ఈ గ్రూపుల బెడదలేకపోలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆపరేషన్ ఆకర్ష్‌తో ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అలజడికి గురిచేసిన అధికార టిడిపిలోనూ ఈ వలసల వల్ల అంతర్గత పోరు తీవ్రమవుతోందన్న వాదనలు ఆ పార్టీలోనే వినవిస్తున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే ఏకైక లక్ష్యంగా సాగిన ఈ వలసలు తమ పార్టీకి కూడా ముమ్ముందు పెద్ద సవాల్‌గా మారే ప్రమాదాలు కనిపిస్తున్నాయని టీడీపీ నేతలు కొందరు వ్యాఖ్యనిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నుంచి వలసవచ్చిన ఎమ్మెల్యేలకు టీడీపీలోనున్న నేతలు గత ఎన్నికల సమయంలో ప్రత్యర్థులుగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఆపరేషన్ ఆకర్ష్‌తో టీడీపీలోకి వలసొచ్చిన వైసీపీ నేతలకు అప్పటికే ఆ పార్టీలోనున్న తెలుగు తమ్ముళ్లకు మధ్య పొసగని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు ప్రత్యర్థులు ఒకే వేదికను పంచుకోవడంతో ప్రస్తుతం టీడీపీలో అంతర్గత పోరు, ఆధిపత్యపోరుకు బీజం పడిందని తెలుగుదేశం పార్టీ నేతలు కొందరు వాపోతున్నారు. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొనసాగిన ఎమ్మెల్యేల వలసలతో టీడీపీ ఎంతగా బలపడినా పార్టీలో పెరిగే ఆధిపత్యపోరుపై పార్టీ అధినాయకత్వం దృష్టిసారించకపోతే ముమ్ముందు అవే ప్రమాద ఘటికలుగా మారే అవకాశాలున్నాయని ఆ పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. ఇప్పటి వరకు వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగిన ఎమ్మెల్యేల వలసల వల్ల ప్రతి జిల్లాలలో ఒకటి, రెండు చోట్ల మినహా పాత, కొత్త వారి మధ్య ఆధిపత్య పోరు సాగుతోందని తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు సైతం అంతర్గతంగా అంగీకరిస్తున్నారు. ఈ పోరుపై పార్టీ అధినేత దృష్టిసారించి వాటిని నియంత్రిస్తే తప్పా పార్టీ బాగుపడుతుందని లేకపోతే ఈ వలసలు అసలుకే ఎసరు తెచ్చే ప్రమాదంలేకపోలేదని తెలుగు తమ్ముళ్లు వాపోతున్నారు.

స్వపక్షంలోనే వైరీ వర్గం? : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకంగా 22 మంది ఎమ్మెల్యేలు టీడీపీలోకి వలస వచ్చారు. ఇంత పెద్ద ఎత్తున్న ఎమ్మెల్యేలు అధికార పక్షంలోకి వలసలు వెళ్లడం ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర వాతావరణమైతే ఈ వలసవచ్చిన నేతలతో అధికార పక్షానికి పెద్ద సవాల్ కూడా అని చెప్పవచ్చు. ఇలా వలస వచ్చిన ఎమ్మెల్యేల వల్ల టీడీపీలో ఒకటి, రెండు చోట మినహా ప్రతిచోట ఆధిపత్య పోరు కొనసాగుతోంది. ఈ వలస వచ్చిన ఎమ్మెల్యేలకు ఇప్పటికే టీడీపీలో ఉండి గత సార్వత్రిక ఎన్నికల్లో వారికి ప్రత్యర్థులుగా పోటీచేసి ఓడిపోయిన వారు ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. అంతేకాకుండా కొన్ని జిల్లాలలో వైసీపీ నుంచి వచ్చిన నేతలకు టీడీపీలో ఉన్న నేతలకు పాతగొడవలు కూడా అధికార పార్టీలో ఆధిపత్య పోరుకు బీజం వేస్తున్నాయి. ఇలా జిల్లాల వారీగా చూస్తే ఈ పరిస్థితి మనకు అవగతమవుతుంది. కర్నూలు జిల్లాలో నంద్యాల ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి టీడీపీలో చేరారు. అప్పటికే ఆ ప్రాంతం నుంచి టీడీపీలో ఉన్న శిల్పా మోహన్‌రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డిలు ఆ పార్టీని వీడి మళ్లీ వారు వైసీపీ తీర్థంపుచ్చుకొన్నారు. ఇక కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి టీడీపీలో చేరికతో అప్పటికే తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న టి.జి.వెంకటేష్ గుర్రుగా ఉన్నారు. అయితే టి.జి.వెంకటేష్‌కు ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా చంద్రబాబు ఎంపిక చేశారు. దీంతో టి.జి.వెంకటేష్ కొంతశాంతించారు అన్న వాదనలు వినిపిస్తున్నాయి. కానీ కర్నూలు నగరంలో ఆధిపత్యం విషయంలో టి.జి. వెంకటేష్, ఎస్వీ మోహన్‌రెడ్డి మధ్య సయోధ్య కుదురుతుందా అన్న దానిపై ఇంకా సందేహాలు లేకపోలేదని కర్నూలుజిల్లా టీడీపీ నేతలు వ్యాఖ్యనిస్తున్నారు. ఎందుకంటే టీజీ వెంకటేష్ తనయుడు కర్నూలు అసెంబ్లీ నుంచి టీడీపీ తరపున తానే పోటీచేస్తానని ప్రకటించగా ఇప్పటికే అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న ఎస్వీ మోహన్‌రెడ్డి కాదు తనకే టిక్కెట్టు అని ప్రకటిస్తున్నారు. ఎస్వీ మోహన్‌రెడ్డి వైసీపీ తరపున గెలిచాక కొన్నేళ్లకు టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఇక అనంతపురంజిల్లాలో జె.సి. బ్రదర్స్ రాకతో అటు పరిటాల సునీత, ఇటు ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి గిట్టడంలేదు. వారి మధ్య గ్రూపు పోరు, ఆధిపత్య పోరు టీడీపీని కుదిపేస్తోంది. ఇటీవల జె.సి.బ్రదర్స్‌కు ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి మధ్య విభేదాలు తీవ్రమైన విషయం తెలిసిందే. ఇక కడపజిల్లాలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి రాకతో ఎప్పటినుంచో టీడీపీలో కొనసాగుతున్న రామసుబ్బారెడ్డికి మధ్య ఆధిపత్య పోరు తీవ్రమైంది. ఈ రెండు కుటుంబాల మధ్య తొలి నుంచి ఫ్యాక్షన్ తగాదాలున్నాయి. దీంతో ఈ విభేదాలు ఇరువురు నేతలు ఒకే పార్టీలో కొనసాగడంతో ఇంకా తీవ్రమయ్యాయని టీడీపీ వర్గాలే వ్యాఖ్యనిస్తున్నాయి. ఇక గుంటూరు జిల్లా విషయానికి వస్తే రాష్ట్రవిభజన అనంతరం కాంగ్రెస్‌ను వీడి టీడీపీలోకి వచ్చిన ఎంపీ రాయపాటి సాంబశివరావు పదవుల విషయంలో పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. టీటీడీ ఛైర్మన్ పదవుల విషయంలో రాయపాటి సాంబశివరావుకు టీడీపీ సీనియర్‌నేత మురళీ మోహన్‌కు మధ్య వివాదం మొదలైంది. ప్రతిష్టాత్మక తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఛైర్మన్ పదవి కోసం తెలుగుదేశం పార్టీలో వీరి మధ్య చిచ్చు మొదలైంది. కడప జిల్లా టీడీపీలో లింగారెడ్డి, వరదరాజులరెడ్డి గ్రూపులు ఉన్నాయి. వరదరాజులరెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. అదే విషయంలో అనంతపురంజిల్లా కదిరి ఎమ్మెల్యే చాంద్‌భాషాకు అదే నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కొనసాగిన వ్యక్తికి విభేదాలు తీవ్రమయ్యాయి. చాంద్‌భాషా కూడా వైసీపీని వీడి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఇలా ప్రతిజిల్లాలో టీడీపీలో ఇప్పటికే కొనసాగుతున్న నేతలకు వైసీపీ నుంచి వలస వచ్చిన ఎమ్మెల్యేలకు మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది.






వైసీపీకి వదలని ఈ వలసల తలనొప్పులు? : ఆపరేషన్ ఆకర్ష్‌తో తమ పార్టీని చిత్తుచేసే ప్రయత్నం చేసిన టీడీపీని మళ్లీ చిత్తు చేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గత కొన్నాళ్ల నుంచి పావులు కదుపుతోంది. ఈ క్రమంలో టీడీపీలో ఉన్న అసంతృప్తులకు గాళం వేసి తమ పార్టీలోకి తీసుకొచ్చేందుకు వైసీపీ సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలోనే పలువురు నేతలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. ఇటీవల మల్లాది విష్ణు వైసీపీలో చేరారు. ఆయనకు విజయవాడ సెంట్రల్ టిక్కెట్టు హామీ ఇవ్వడంతో ఆ స్థానాన్ని ఆశిస్తున్న వంగవీటి రాధా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడారు. ఇటీవల దాదాపు ఏడాది కిందట నంద్యాలకు చెందిన శిల్పా మోహన్‌రెడ్డిని ఇటీవల టీడీపీని వీడి వైసీపీలో చేరారు. నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల వైసీపీ అభ్యర్థిగా కూడా ఆయన్ని జగన్ నిలబెట్టారు. కానీ ఆయన రాక వైసీపీలో అసంతృప్తి పుట్టిస్తున్నట్లు సమాచారం. నంద్యాల వైసీపీ సమన్వయ కర్తగా కొనసాగిన రాజగోపాల్‌రెడ్డికి, పార్టీలో ఉన్న గౌరు కుటుంబానికి శిల్పామోహన్‌రెడ్డి రాక రుచించడం లేదని సమాచారం. గతంలో టీడీపీని వీడి దాడి వీరభద్రరావు వైసీపీలో చేరడంతో వైసీపీలో అప్పటికే ఉన్న కొణతాల రామకృష్ణ ఆ పార్టీకి దూరమయ్యారు. అయితే మళ్లీ దాడి వీరభద్రరావు వైసీపీకి దూరమయ్యారు. తాజాగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి వైసీపీ తీర్థంపుచ్చుకొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన పాణ్యం ఎమ్మెల్యేగా గెలిచి పనిచేశారు. కానీ ప్రస్తుతం పాణ్యం ఎమ్మెల్యేగా వైసీపీ తరపున గౌరు చరితా రెడ్డి ఎన్నికయ్యారు. కాటసాని రాకతో పాణ్యం విషయంలో కాటసాని, గౌరు వర్గం మధ్య అంతర్గతంగా పోరుసాగుతోందని సమాచారం. ఇలా వలసల కారణంగా పాత, కొత్త నేతల మధ్య తలెత్తే వివాదాలు వైసీపీని సైతం వదలడంలేదు.

నిధుల ఖర్చుపై ఆడిట్ జరగాలి

- నీళ్లు,నిధులు, నియమాకాల కోసం పోరాటం
- కేసీఆర్‌కు టెక్నికల్ నాలెడ్జ్ ఉందా?
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నీళ్లు, నిధులు, నియమాకాల కోసం దశాబ్దాలకాలంగా పోరాటం అనంతరం వచ్చిన తెలంగాణాలో నిధుల వ్యయంపై ఆడిట్ జరగాలని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క మల్లు అభిప్రాయ పడ్డారు. రూ.2.25లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం శాసనసభలో ప్రకటించారని, అలా అయితే ఖర్చుచేస్తున్న నిధులు సక్రమంగా ఖర్చు అవుతున్నాయా లేదా? అని ప్రజలకు తెలువాల్సిన అవసరం ఉందని దీనికోసం అడిట్ నిర్వహించాలన్నారు. నూతన ప్రాజెక్టులన్నీ తానే డిజైన్ చేస్తున్నానని చెబుతున్న సీఎం కేసీఆర్‌కు టెక్నికల్ నాలెడ్జ్ ఉందా అంటూ మల్లు భట్టివిక్రమార్క ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టుల మీద రెండు లక్షల ఇరవై ఐదు వేల కోట్లు ఖర్చు చేయడాన్ని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. దీనిపై ప్రభుత్వం సెకండ్ ఒపీనియన్ తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం నిపుణులచే ఎప్పటికప్పుడు సలహాలు తీసుకోవాల్సిందాన్నారు. ఆదివారం సీఎల్పీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ

ఇప్పటివరకు ప్రాజెక్టుల మీద లక్ష కోట్ల వరకు ఖర్చు చేశామని ప్రభుత్వం బెబుతుంది.. కానీ ఒక్క ఎకరానికయినా నీళ్లు వచ్చాయా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చేసిన ఖర్చు పనిలో కనపడాలి కదా అని విమర్శించారు. ప్రాజెక్టులపై చేసిన ఖర్చుపై అర్థవంతమైన చర్చ జరగాలన్నారు. భూప్రక్షాళన మీద ఎలాంటి ప్రక్షాళన జరగలేదని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. భూ ప్రక్షాళన పేరు మీద కొత్త సమస్యలు వచ్చాయని భట్టి విక్రమార్క అన్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ హయాంలో రైతు సదస్సులు ఏర్పాటు చేసినవిషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సెషన్ ఫార్మల్‌గా సభ జరగాల్సి ఉంది కాబట్టి సభ జరిగిందన్నారు. వచ్చే సభలో ప్రజాసమస్యలను లేవనెత్తుతామని తెలిపారు. రెండున్నర లక్షల ఖర్చుతో కూడిన ప్రాజెక్టు లకు తానే డిజైన్ ర్ అని సీఎం అంటున్నారు కేసీఆర్ టెక్నికల్ గా అంత ఎక్సపర్ట్? మరి ఇంజనీర్లు ఎందుకు?ప్రజల డబ్బు వృధా కాకూడదుప్రతి పైసా జాగ్రత్తగా ఖర్చు చేయాలి ప్రభుత్వం చేసే ప్రతిదానికి కాపలాగా ఉండాలనే మమ్మల్ని ప్రజలు గెలిపించారని భట్టి తెలిపారు.



15 రోజులకోసారి సీఎల్పీ సమావేశం భట్టి : ఇకనుంచి 15రోజులకోసారి లేక నెలకోసారి సీఎల్పీ సమావేశం నిర్వహిస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. సీఎల్పీ నేతగా ఎంపిక చేసిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఢిల్లీకి వెళ్లి రాహుల్‌గాంధీతో పాటు అధిష్టానేతలను కలిసి కృతజ్ఞతలు తెలుపుతానన్నారు. పంచాయతీ ఎన్నికల తర్వాత సీఎల్పీ కమిటీలపై చర్చిస్తామన్నారు. సాంకేతిక నిపుణులతో ప్రాజెక్టుల బాటపడతాని భట్టి అన్నారు. ప్రభుత్వంపై నిర్మాణాత్మకంగా పోరాడుతా మని, రెండేళ్లుగా ప్రజా సమస్యలపై చర్చ జరగలేదని, ఇప్పుడైనా సభ జరుగుతుందని ఆశిస్తున్నానన్నారు. తాను పార్టీ కురువృద్దుడు జానా రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నానని తెలిపారు. పీసీసీ చీఫ్ ఉత్తమ్‌తో నాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యం, ప్రజా సమస్యలపై హుందాగా సభను నడుపుకుందామని చెప్పిన సీఎం పిరాయింపులకు పాల్పతారని తాను అనుకోవడంలేదన్నారు. త్వరలోనే సీఎల్పీ పూర్తి కార్యవర్గాన్ని పార్టీ ఎమ్మెల్యేలు, తీనియర్‌నేతలతో కలసి నిర్ణయిస్తామన్నారు.

పంచాయతీలో బిసిలను గెలిపించాలి

- బీసీల రిజర్వేషన్లు తగ్గించడం అన్యాయం • బీసీల డిమాండ్ల సాధనకై ఉద్యమించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మేజర్‌న్యూస్: నేడు జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికలలో జనరల్ స్థానాలలో బి.సి అభ్యర్థులను గెలిపించాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతంకు తగ్గించడం మూలంగా దాదాపు 1400 సర్పంచ్ సీట్లను, 18 వేల వార్డు మెంబర్ సీట్లను బి.సిలు కోల్పోయారు. బి.సి లకు ఇచ్చే 22 శాతం ను కూడా మొత్తం 12,751 సర్పంచ్ సీట్ల పై కాకుండా రిజర్వేషన్లు తీసి వేసిన తర్వాత వచ్చే 10,500 సీట్లపై లెక్కించడంతో కేవల బి.సిలకు 18 శాతం సీట్లు మాత్రమే వచ్చాయి. అంక గణితానికి కూడా వక్ర భాష్యం చెప్పారు. ఒకవైపు రిజర్వేషన్లు 34 శాతం నుంచి 22 శాతంకు తగ్గించారు. ఇంకొక వైపు 12,751 సీట్లపై గాకుండా 10,500 సెట్లపై లెక్కలు తీయడంతో ఇవి 18 శాతం మాత్రమే ఇచ్చినట్లు అయ్యింది. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన స్పందించలేదు. గత్యంతరం లేక సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశామన్నారు. ప్రభుత్వం లెక్కల ప్రకారం 56 శాతం జనాభా గల బి.సిలకు 18 శాతం ఇచ్చి అణచివేస్తున్నారు. బీసీలంతా ఏకమై ఆత్మ గౌరవంతో ఆలోచించవలిసిన సమయం ఆసన్నమైందన్నారు.



డబ్బుకు, మద్యానికి లొంగకుండ బి.సి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పంచాయత్ రాజ్ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్దత కల్పించడానికి బి.సిలు పోరాటం చేయవలిసిన సమయం ఆసన్నమైంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బి.సిల గురించి పట్టించుకోవడం లేదని కృష్ణయ్య విమర్శించారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగాన్ని సవరించారు. కాని బి.సి రిజర్వేషన్లకు రాజ్యాంగాన్ని 20 సం.రాలుగా కోరుతున్న పట్టించుకోవడం లేదు పార్లమెంటు లోని 36 రాజకీయ పార్టీలలో 33 పార్టీలు ఏకమై అగ్రకుల రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చారన్నారు. కాని బిసిలకు చట్ట సభలలో రిజర్వేషన్లు కావాలని 25 సం.రాల నుంచి పోరాడుతున్న ఒక్క పార్టీ కూడా పట్టించుకోవడం లేదన్నారు.


ఏకకాలంలో రుణమాఫీతోనే రైతులకు మేలు

- గత టీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో దశలవారీగా రుణమాఫీ • ఈసారైనా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలి • భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎన్నికల పూర్తయి నెలరోజులు గడిచినా పూర్తి స్థాయిలో ప్రభుత్వాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణ జరగకపోవడం వల్ల పాలన కుంటుపడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే పూర్తిస్థాయి కేబినెట్ ఏర్పాటు చేయాలంటూ ఆయన సూచించారు. గవర్నర్ ప్రసంగం ఎన్నికల్లో కేసీఆర్ ప్రసంగాన్ని తలపించిందంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ తన ప్రసంగంలో ఏది నిర్దిష్టంగా చెప్పలేదన్నారు. రైతురుణమాఫీ చేస్తామని గతంలోను ప్రకటించిన టీఆర్ఎస్ ప్రభుత్వం, దశలవారీగా రుణమాఫీ చేసిందన్నారు. ఈసారైన రైతాంగానికి రుణమాఫీ ఏకకాలంలో చేస్తారా?, లేకపోతే దశలవారీగా చేస్తారా? అన్న అంశంపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని గండ్ర డిమాండ్ చేశారు. ఏకకాలంలో రుణాలు మాఫీ చేస్తే రైతులకు మేలు కలుగుతుందని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. 94 శాతం మందికి పట్టాదారుపాసుబుక్‌లు రైతులకివడం జరిగిందని గవర్నర్ ప్రసంగంలో పేర్కొనడం జరిగిందని, ఇది సత్యదూరమన్నారు. రెండు పడకగదుల ఇళ్ల పథకంలో తీవ్రమైన జాప్యం జరుగుతోందని, దీని వల్ల ప్రజల సొంతింటి కల నెరవేరలేదన్నారు. రైతుబీమా చెల్లింపు దరఖాస్తు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయని, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో మిర్చి రైతులకు గిట్టుబాటు ధర దక్కక నష్టపోతున్నారని చెప్పారు. గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా రైతు ఆత్మహత్యలను నివారించవచ్చునని ఆయన పేర్కొన్నారు. పింఛన్లను పెంచుతామని ప్రకటించిన ప్రభుత్వం, వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగభృతి అందజేతపై ,ఉద్యోగకల్పనపై స్పష్టతనివాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవివిరమణ వయో పరిమితిని పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ఎప్పటిలోగా దానికి సంబంధించి నిర్ణయం తీసుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి ఒక వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, భూపల్లిపల్లి నియోజకవర్గంలో వందపడకల ఆసుపత్రి నిర్మించారన్నారు. ఆసుపత్రులను నిర్మించడమే కాదని వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారని, యూనిట్ల ఏర్పాటుకు బడ్జెట్‌లో నిధులు ఏమైన కేటాయిస్తారా? అని ప్రశ్నించారు.



సీఎం కేసీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ సీఎం కేసీఆర్ శాసనసభలో మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్రానికి అనుకూల ప్రభుత్వమని మాట్లాడడం బిజెపి రాష్ట్ర శాఖ తరపున రాష్ట్ర ప్రజల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డా.కే.లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీకి అనుకూల ప్రభుత్వమే కానీ తెలం గాణ ప్రజలకు అనుకూలమైన ప్రభుత్వం అని తెలిపారు. సీఎం మాట్లాడిన తీరు శాసనసభను, ప్రజలను తప్పుదారి పట్టించడమే. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా ఖర్చుపెట్టలేనటువంటి దీన స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది. ఆ విషయాలను పక్కనబెట్టి కేంద్ర ప్రభుత్వం పైన నిందలు మోపడం సరైంది కాదు. కేంద్ర ప్రభుత్వం అందరికి ఆరోగ్యం ఉండాలని ఆయుష్మాన్ భవ పథకాన్ని అమలు చేస్తే ఎందుకు రాష్ట్రంలో అమలు చేయడం లేదు చెప్పాలి. నేషనల్ హెల్త్ మిషన్ కు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తే ఎందుకు ఖర్చు చేయలేదు చెప్పాలి. దానితోపాటు అనేక కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిన ఖర్చు చేయకపోవడం వల్ల వెనక్కి తీసుకున్న విషయం పత్రికలలో ప్రసార సాధనాలలో వచ్చినా ఎందుకు స్పందించలేదని లక్ష్మణ్ ప్రశ్నించారు.

తెలంగాణ పోలీసుల పనితీరు భేష్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని హోంమంత్రి మహమూద్‌అలీ తెలిపారు. మైనార్టీలకు నాణ్యమైన విద్య కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేశారని అన్నారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శాసనమం డలిలో గవర్నర్ నరసింహన్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు.

ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్‌కు గుర్తింపు

భట్టిని ప్రతిపక్షనేతగా స్పీకర్ ప్రకటన



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమై కొనసాగుతున్నాయి. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఉభయ సభల్లో చర్చను చేపట్టారు. కాంగ్రెస్‌ను ప్రధాన ప్రతిపక్షంగా గుర్తిస్తున్నట్లు సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. మల్లు భట్టివిక్రమార్కను ప్రతిపక్షనేతగా ప్రకటించారు. ప్రతిపక్షనేతగా ఎన్నికైన భట్టి విక్రమార్కను సీఎం కేసీఆర్ అభినందించారు. 119 స్థానాలు కలిగిన తెలంగాణ అసెంబ్లీలో 10 శాతం సీట్లు సాధించే పార్టీకి ప్రతిపక్ష హోదా లభిస్తుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 స్థానాల్లో గెలుపొందింది.

బీజేపీకి ఎమ్మెల్యే ఆకుల రాజీనామా

నేడు జనసేనలో చేరనున్న ఆకుల



రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: గత కొన్ని రోజులుగా కొనసాగిన ఊహాగానాలకు తెరపడింది. అందరూ భావిం చినట్టుగానే భారతీయ జనతా పార్టీకి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా ఆకుల సత్యనారాయణ ఆదివారం రాజీనామా చేశారు. ఈమేరకు తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర, జాతీయ అధ్యక్షునికి పంపారు. అలాగే తన ఎమ్మెల్యే పదవికి కూడా సత్యనారాయణ రాజీనామా చేశారు. కాగా... ఈయన బీజేపీకి గుడ్ బై చెప్పనున్నారని గత కొద్దిరోజులుగా ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా ఆయన సోమవారం విజయవాడలో జనసేన పార్టీలో చేరనున్నట్లు సమాచారం. పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరుతున్నట్లు తెలుస్తోంది.

చంద్రబాబు ఎవరిని పార్టీలోకి తీసుకున్నా కలిసి పని చేసేందుకు సిద్ధం : బుద్ధా వెంకన్న



అమరావతి,సూర్యబ్యూరో: మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ టీడీపీలో చేరుతారన్న ప్రచారం ఇప్పటి వరకూ తమ దృష్టికి రాలేదని టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న తెలిపారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాధా తమ పార్టీలో చేరితే స్వాగతిస్తామన్నారు.ఆయన చేరితే తమ పార్టీ మరింత బలపడుతుందన్నారు. సీఎం చంద్రబాబు ఎవరిని పార్టీలోకి తీసుకున్నా వారితో కలిసి పని చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నట్టు బుద్ధా వెంకన్న తెలిపారు. రాధా మాత్రం తన అనుచరులతో చర్చించిన మీదటే ఏ నిర్ణయమైనా తీసుకుంటామని స్పష్టం చేశారు.

అవినీతి ఆర్భాటం తప్ప చంద్రబాబు ఏమీ చేయలేదు : బీజేపీ ఎంపీ జీవీఎల్



గుంటూరు,సూర్యబ్యూరో: అవినీతి, ఆర్భాటం తప్ప చంద్రబాబు ఏమీ చేయలేదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఆదివారం ఆయన గుంటూరులో విలేకరులతో మాట్లాడుతూ అన్ని ముసుగులు తొలగిస్తాం చంద్రబాబునాయుడు బండారాన్ని బయటపెడతామని ఆయన పేర్కొన్నారు. మోదీ పథకాలకు చంద్రబాబు పసుపు ముసుగు వేశారన్నారు. ఏపీకి కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోందని, గృహనిర్మాణంలో అంతులేని అవినీతికి పాల్పడుతున్నారని జీవీఎల్ అన్నారు. రాష్ట్రానికి వారానికో కేంద్రమంత్రిని తీసుకొచ్చి వాస్తవాలు చెప్పిస్తామన్నారు. అవినీతి, ఆర్భాటం తప్ప చంద్రబాబు ఏమీ చేయలేదని జీవీఎల్ అన్నారు. ఏపీకి కేంద్రం వేల కోట్లు నిధులిస్తోందని,గృహ నిర్మాణంలో జరుగుతున్న అవినీతికి అంతు లేదని ఆయన తెలిపారు.



అదే జగన్‌కు బాబుకు ఉన్న తేడా : వైసీపీ నేత పార్థసారథి

విజయవాడ, మేజర్‌న్యూస్ : కలకత్తాలో జరిగిన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయం గురించి గానీ, ప్రత్యేక హోదా గురించి మాట్లాడలేని దమ్ము ధైర్యంలేని పిరికిపంద, అసమర్థుడు సీఎం చంద్రబాబు నాయుడు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పార్థసారథి మండిపడ్డారు. అదే ఫెడరల్ ఫ్రంట్ అని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చర్చలు జరిపితే తొలి ప్రాధాన్యంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక హోదా గురించే మాట్లాడారని తెలిపారు. అదే వైఎస్ జగన్‌కు చంద్రబాబుకు ఉన్న తేడా అన్నారు. టీఆర్ఎస్ నేతలతో కలిసి కుట్రలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు, టీడీపీ నేతలు అబద్ధపు ప్రచారాలు చేశారని ధ్వజమెత్తారు. వీటిని ప్రజలందరూ అర్థం చేసుకోవాలని, ఎల్లో మీడియా చేస్తున్న అబద్ధపు ప్రచారాలను నమ్మొద్దని సూచించారు. విజయవాడ వైసీపీ రాష్ట్ర కార్యాలయంలో పార్థసారథి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 'కేటీఆర్, వైఎస్ జగన్ చర్చలు జరిపితే అది ఫిడేల్ ఫ్రంట్ అని ఎద్దేవా చేశారు. కలకత్తాలో జరిగింది తోడేళ్ల ఫ్రంటా, వైఎస్ జగన్ కలుగులో దాక్కున్నారని మంత్రి దేవినేని ఉమ కళ్లులేని కబోదిలా మాట్లాడారు. సంవత్సరం మూడు నెలలపాటు ప్రజాసంకల్పయాత్ర చేసిన వైఎస్ జగన్ ప్రజల హృదయాలలో ఉన్నారనే విషయం మరిచిపోయావా, ఎన్నికలు వస్తున్నాయని చంద్రబాబు తంత్రాలు కుతంత్రాలు మొదలు పెట్టారు. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు చంద్రబాబును ఓడించాలని ఎప్పుడో నిర్ణయించుకున్నారు." అని పేర్కొన్నారు.

కోటి ఎకరాల మాగాణమే సీఎం కేసీఆర్ లక్ష్యం

● శరవేగంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ● రాష్ట్రాభివృద్ధికి అద్దం పట్టిన గవర్నర్ ప్రసంగం ● దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధుపథకం ● ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కోటి ఎకరాల మాగాణమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ అన్నారు. కోటి ఎకరాలకు నీళ్లిచ్చే విధంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా కొనసాగుతుందని వెల్లడించారు. ఉభయసభలనుద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం రాష్ట్రాభివృద్ధికి అద్దం పట్టిందని కొప్పుల ఈశ్వర్ తెలిపారు. గత నాలుగేళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని ఆయన అన్నారు. ఆదివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త రాష్ట్రమైనప్పటికీ సంక్షేమ పథకాల అమల్లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామని చెప్పారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాయి కాబట్టే మళ్లీ టీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజల హృదయాలను గెలుచుకుందని కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకొని పాలన సాగిస్తే, అభివృద్ధి సాధ్యమని తెలం గాణ నిరూపించిందని పేర్కొన్నారు. రైతుబంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన వెల్లడించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేసే దిశగా ఆలోచన చేస్తున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయినిగా నిలిచిందన్న కొప్పుల, కోటి ఎకరాలకు నీరు అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని చెప్పారు. రైతుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. రైతుబీమా కింద ఆరునెలల్లోనే రైతు కుటుంబాలకు రూ.2200 కోట్లకు పైగా పరిహారం అందజేశామని ఆయన వివరించారు. ప్రాజెక్టుల నిర్మాణంపై వేసిన కేసులు ఉపసంహరించుకొని విపక్షాలు కలిసిరావాలని ఈశ్వర్ కోరారు. ఆర్థికవృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలి చిందన్నారు. కరెంట్ కోతలను అధిగమించి, మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఎదిగాలిగమన్నారు. గతంలో కల్తీ విత్తనాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.

దేశంలోనే ఆదర్శ సభగా తీసుకెళ్తా!

● రాష్ట్ర ప్రగతి, పేదలు,రైతుల అభివృద్ధిపై చర్చజరగాలి ● అందుకు సభ్యులు సహకరించాలి ● ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం ● దారితప్పితే మైక్ కట్ ● సంప్రదాయాలు, నిబంధనలపై సభ్యులకు శిక్షణ ● ప్రజల గొంతుకగా నినదిద్దాం ● ఈ పదవులు 'వారసత్వం' కావు ● ప్రజల నమ్మకం, విశ్వాసతకనుగుణంగా వ్యవహరించాలి ● ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సీఎంతో పాటు అన్ని పక్షాలకు ధన్యవాదాలు ● శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం అణతికాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిం దని, రాష్ట్ర శాసనసభను సైతం ఆదర్శశాసనసభగా గుర్తింపు వచ్చేందుకు తన వంతు ప్రయత్నిస్తానని, అందుకు శాసనసభ్యులు సైతం సహకరించాలని శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఆదివారం శాసనసభ నిరవధిక వాయిదా పడ్డ అనంతరం అసెంబ్లీ కమిటీహాల్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు 119మందిని ఎమ్మెల్యేలుగా గెలిపించారని, అందుకు ప్రజలకు శిరస్సువంచి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అందరిపై గురుతరబాధ్యత ఉందన్నారు. బాధ్యతలు సైతం పెరిగాయని అంటూ ఆహంబావం పెరుగొద్దని, ఎంత ఎదిగితే అంతే ఒదిగి ఉంటే ప్రజలు గుర్తిస్తారన్నారు. సభలో మొదటిసారి వచ్చిన సభ్యులతో పాటు 7సార్లు గెలిచిన సీనియర్ సభ్యులున్నారన్నారు. ఈ ఎమ్మెల్యే పదవి 'వారసత్వం' కాదని, ప్రజలు నమ్మకం, విశ్వాసంతో వ చ్చాయన్నారు. ప్రజల నమ్మకం, విశ్వాసానికి అనుగుణంగా సభలో ప్రతి సభ్యుడు చక్కగా వ్యవహరించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి మాత్రమే వేదికగా ఉండాలని ఆకాంక్షించారు. పరస్పర విమర్శలకుపోకుండా..ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని సభ్యులందరికీ పోచారం శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సభాపతిగా ఎన్నిక కావడం నాకు గొప్ప అవకాశంగా భావిస్తున్నా, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని పోచారం అన్నారు. 1977లో సొసైటీ అధ్యక్షుడుగా రాజకీయ ఆరగ్రేటం ప్రారంభించిన తాను మంత్రిగా పనిచేశానని, ప్రస్తుతం స్పీకర్‌గా అవకాశం వచ్చిందని తెలిపారు. ప్రజలు మాపై నమ్మకం, విశ్వాసంతో ఇచ్చిన పదవులు ఇవి అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు శాసనసభలో మేం సరైన పద్ధతిలో వ్యవహరించాలన్నారు.

సభా సాంప్రదాయాలను గౌరవిస్తాం. సభా నియమ నిబంధనలకు అనుగుణంగా సభను నిర్వహిస్తాం. సభా గౌరవాన్ని కాపాడేలా అన్ని పక్షాలు నాకు సహకరిస్తాయని భావిస్తున్నా. మంచి సలహాలు, సూచనలను నేను స్వీకరిస్తాను. సభా గౌరవం, హుందాతనంతో గౌరవప్రదంగా నడుపుదాం. సీఎం కేసీఆర్ నాయకత్వంలో నేను వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశాను. వ్యవసాయ రంగంలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందంజలో నిలిపామన్నారు. స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికకావడానికి అన్నిపక్షాలు ఆమోదించాయని, అందుకు అన్ని పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సభ హుందాగా, పేద ప్రజలు, రైతుల సమస్యలతో పాటు రాష్ట్రాభివృద్ధికోసం చర్చజరగాలని, అందుకు అన్ని పక్షాలు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

హద్దుదాటితే...మైక్ కట్! : సభ్యులు ప్రజా సమస్యలపై, ఏజెండాలోని అంశాలపై మాట్లాడాలని హద్దుదాటి అడ్డగోలుగా మాట్లాడితే మైక్ కట్ చేయకతప్పదని పోచారం తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసినప్పుడు ఢిల్లీలో జరిగిన ఓ సదస్సులో తాను రైతుబంధు, రైతు భీమా, రైతాంగానికి రాయితీలు కల్పిస్తున్నట్లు తెలిపితే సీనియర్ అధికారులతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన నేతలు ఆశ్చర్యపడ్డారన్నారు. సభను కూడా సీఎం, ఎమ్మెల్యేల సహకారంతో దేశంలోనే ఆదర్శంగా తీసుకెళ్తానని చెబుతూ..ప్రతి నిమిషం..ప్రతి మాట ఎంతో విలువైనద న్నారు. కొత్త సభ్యులు పొరపాటున చిన్నచిన్న విషయాలు తప్పుగా మాట్లాడితే మీడియా పెద్దదిగా చేయకుండా సహకరించాలని పోచారం కోరారు. నాలుగు రోజులుగా జరిగిన సభలో గవర్నర్ ప్రసంగంలో పాలనకు దర్పణం పట్టిందన్నారు. ఆదివారంనాడు సీఎంతో పాటు విపక్షాలు బ్రహ్మాండంగా మాట్లాడారని కితాబిచ్చారు.

ఎమ్మెల్యేలకు, మీడియాకు శిక్షణ : కొత్తగా శాసనభకు ఎన్నికైన ఎమ్మెల్యేలతో పాటు కొత్తగా మీడియాలో పనిచేస్తున్న వారికి అసెంబ్లీ నిబంధనలు, సమావేశాలు, ఏజెండా తదితర అంశాలపై శిక్షణ తరగతులు సైతం నిర్వహించబోతున్నామన్నారు. ఇది ఉన్నత సభ అంటూ చిల్లర,మల్లర చేయొద్దని, సభగౌరవాన్ని కాపాడాలని అలాగే తాను సభ్యుల గౌరవాన్ని కాపాడాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిని ఆధునికంగా నిర్మించేదెప్పుడు?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉస్మానియా ఆస్పత్రి భవనం చాలా ప్రమాదకరంగా ఉందని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. శిథిలావస్థకు చేరిన ఆస్పత్రిని ఆధునికంగా నిర్మిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం సందర్భంగా చేపట్టిన చర్చలో ఆయన మాట్లాడారు. ఉస్మానియా ఆస్పత్రిలో వైద్యులు హెల్మెట్లు పెట్టుకుని తిరిగే పరిస్థితి నెలకొని ఉందని రాజాసింగ్ అన్నారు. కొందరు ఏ పార్టీ అధికారంలోకి వస్తే వారితో వెళ్తున్నారని.. అవకాశవాద పార్టీకి అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి బాగానే గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజాసింగ్ కోరారు. కళ్యాణలక్ష్మి పథకంలో లబ్దిదారులకు వెంటనే చెక్కులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగు పథకం ఉద్దేశం మంచిదే కానీ ఇప్పటివరకు ఎంతమందికి శస్త్ర చికిత్సలు చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని ప్రశంసిస్తూనే మాదక ద్రవ్యాల(డ్రగ్స్) కేసు ఏమైందని, ఆ కేసు దర్యాప్తు ఎందుకు అర్థాంతరంగా ఆగిపోయిందని నిలదీశారు. పోలీసుల ఎదుటే దారుణ హత్యలు జరుగుతున్నా నిలువరించలేక పోతున్నారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టిందో చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ హామీ మేరకు ధూల్‌పేటలో సారా తయారీ ఆపేశారని.. సారా తయారీ కుటుంబాలను ఆదుకోవాలని రాజాసింగ్ ప్రభుత్వాన్ని కోరారు.

వార్డు మెంబర్‌గా పోటీ చేశాడని కుల బహిష్కరణ

మంచిర్యాల: నాగరిక సమాజంలో ఇంకా కుల బహిష్కరణలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో కులబహిష్కరణ కలకలం రేపుతోంది. వార్డు మెంబర్‌గా పోటీ చేశాడని ఓ వ్యక్తిని కుల బహిష్కరణ చేశారు. వివరాల్లోకి వెళితే.. హాజీపూర్ మండలం గుడిపేటలోని నేతకానిగూడెంలో పగిడి మహేందర్ 6వ వార్డు మెంబర్‌గా పోటీ చేశాడు. వద్దంటే వార్డు మెంబర్‌గా పోటీ చేశావంటూ అతనిపై నేతకాని కులస్తులు కుల బహిష్కరణ శిక్ష విధించారు. మహేందర్ ను తన కులస్తులు వెలి వేశారు. మహేందర్‌తో మాట్లాడితే వెయ్యి రూపాయల జరిమానా విధిస్తామని కుల పెద్దలు హెచ్చరికలు జారీ చేశారు.

విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ ప్రయాణికుడి నుంచి 2కేజీల బంగారాన్ని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ రూ.66.27లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ఇండోర్ నుంచి వచ్చిన ప్రయాణికుడిని సోదా చేయగా.. బంగారం బయటపడినట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాణికుడు తన కాలి బూట్లలో విదేశీ మార్కు గల బంగారు పలకలను రహస్యంగా పెట్టుకుని విమానాశ్రయంలో దిగాడని చెప్పారు. షార్జా నుంచి త్రివేండ్రం వెళుతున్న మరో ప్రయాణికుడి నుంచి ఈ బంగారాన్ని తీసుకున్నట్లు నిందితుడు చెప్పినట్లు అధికారులు తెలిపారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. త్రివేండ్రం విమానాశ్రయాధికారులను అలర్ట్ చేశారు.

కేంద్రంపై దుమ్మెత్తిపోయడమే చంద్రబాబు పని



గుంటూరు,సూర్యబ్యూరో: కేంద్ర ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడమే చంద్రబాబు నాయుడు పనిగా పెట్టుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఆయన గుంటూరులో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్రానికి రానున్నారని, ఒక్క గడ్కరీ శాఖ నుంచే రూ. 3 లక్షల కోట్లు ఏపీకి వచ్చాయని కన్నా అన్నారు. అలాగే గ్రామీణాభివృద్ధికి రూ. 24 వేల కోట్లను కేంద్రం ఇచ్చిందని ఆయన అన్నారు. నరేంద్రమోదీ మళ్లీ ప్రధానమంత్రి అయితే జైలుకు పోవాలనే భయంతోనే దొంగలంతా ఒక చోటుకు చేరారని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 21, జనవరి 2019
editpage@suryaa.com

ఆరాధన



నా బ్రతుకు స్టూడియోలో
ఊహల సెట్టింగు వేసి
రేవు ఆశ అనే లైట్లు వెలిగించి
కన్నుల కెమరాలతో నిన్ను ఫోటో
తీస్తాను..
చెలీ..!
మెదడు అనే నెగెటివ్ ప్లేటులో నిన్ను
భద్రపరచి
జ్ఞాపకాల కాగితాల మీద
ప్రింటు చేసి
మనస్సు అనే ఫ్రేంలో
అందంగా ఆ ఫోటోను బంధించి
అనుభవం అనే గోడకు
ఆనందం అనే మేకును కొట్టి
ఆ మేకుకు నీ సజీవ చిత్రాన్ని
తగిలించి
అనుక్షణం అంతర్నేత్రంతో నిన్నే
చూస్తూ
కాలాన్ని ఛోంచేస్తూ జీవిస్తాను..!
నా దృశ్యారాధన కొనసాగిస్తాను...!!

= గొల్లపెల్లి రాంకిషన్ (రాకీ)
9849693324.

కూతురంటే..?



కూతురంటే కూడికల
తీసివేతల లెక్క కాదు
నీ వాకిట్లో పెరిగే తులసి మొక్క
కూతురంటే దించేసుకోవాల్సిన
బరువు కాదు
నీ ఇంట్లో వెలసిన కల్పతరువు
కూతురంటే భద్రం గా చూడాల్సిన గాజు
బొమ్మ కాదు
నీ కడుపున వుట్టిన మరో అ మ్మ
కూతురంటే కష్టాలు కన్నీళ్ళకి
వీలునామా కాదు
కల్మషం లేని ప్రేమకి చిరునామా
కళ్యాణమవగానే నిన్ను విడిచి వెళ్ళినా
ఎరిగెత్తుకొస్తుంది నీకే కష్టమొచ్చినా
నీ ఇంటి పేరు మార్చుకున్నా
కడ దాకా వదులుకోదు వుట్టింటి పైన ప్రేమ
వున్నామ నరకాలు దాటించలేకున్నా
తను ఉన్న ప్రతి చోటుని చేస్తుంది స్వర్గ సీమ
కొడుకులా కాటి వరకు తోడు రాకున్నా
అమ్మై నీకు ప్రాసాదించగలదు మరో జన్మ
కూతురున్న ఏ ఇల్లు అయినా
అవుతుంది దేవతలు కొలువున్న కోవెల
కూతురిని కన్న ఏ తండ్రి అయినా
గర్వ పడాలి యువరాణి ని కన్న మహారాజులా..!

-బ్రహ్మ బత్తులూరి
9966604883

కథల పోటీ

హ్యూస్టన్ అమెరికాలోని అర్చన ఫైన్ ఆర్ట్స్ సంస్థ, శారద సత్యనారాయణ మెమోరియల్ సొసైటీ వారి తరవున కథలపోటి నిర్వహిస్తున్నారు. నవరసాల్లో ఏ అంశం మీద ఎంచుకుని యూనీకోడ్ లో టైప్ చేసి , వర్డ్ డాక్యుమెంట్ లో మాత్రమే 4 పేజీలలో కథను రాసి, మెయిల్ ద్వారా పంపాలి. ఆఖరు తేదీ: 31 మార్చి 2019

క్యాండీ క్రష్



తొలి జన్మలో కలగన్నాను..
మైమరచినాను
మరు జన్మలో నువ్వెవరో తెలిసింది
మరో లోకపు దేవ కన్యవని.
మూడో జన్మలో
నీ కటాక్షం కోసం కఠోర తపస్సు చేశాను
తపోభంగం చేస్తూ నిటలాక్షుడు ప్రత్యక్షమైనాడు
చలించక, చెలి వస్తే చాలన్నాను
చిరునవ్వుతో అర్థమైందన్నాడు అర్ధ నారీశ్వరుడు


నాలుగో జన్మలో కరుణించావు
నాలాగే నర జన్మనెత్తావు
ధన్యుడనయ్యాను
ఐదారు జన్మలు హాయిగా గడిచాయి
అరక్షణం లా గతం గా,స్మృతులు గా మారాయి
చెలీ, ఇది ఏడో జన్మ..
ఖర్మ! బహుశా ఆఖరి జన్మ
బంగారు, వెండి క్షణాలివి ఒడిసిపట్టాలి
కాస్తా నువ్వాడుతున్న క్యాండీ క్రష్ పక్కన పెట్టరాదూ!

-డా.డి.వి.జి.శంకరరావు, 9440836931

ఛాయా ఆహ్వానం

ఈ నెల 26 శనివారం సాయంత్రం 6 గంటలకు అఫ్సర్ సాహిల్ వస్తాడు మరికొన్ని కథలు వుస్తక సభ హైదరాబాద్ స్టడీ సర్కిల్ దోమలగూడ లో జరుగుతుంది . ప్రముఖులు పాల్గొనే ఈ సభకి అందరికి ఇదే మా పిలువు .

బంగారు కవిత్వపు దీవి



పుస్తక సమీక్ష

నాడు తిలక్ గారు వెన్నెల్లో ఆడుకునే ఆడపిల్లలు నా అక్షరాలని ప్రకటించారు. విప్లవ, అభ్యుదయ కవి శ్రీశ్రీ గారు మరో ప్రపంచం,మరో ప్రపంచం,మరో ప్రపంచం పిలిచింది పదండి ముందుకు, పదండి త్రోసుకు! పోదాం, పోదాం పైపైకి! అంటూ తనదైన కవితాత్మక విప్లవ ధోరణిలో తెలుగు సమాజాన్ని ఉత్తేజ పరచారు. నేటి ఆధునిక కవితా పితామహుడు శివారెడ్డి గారు ఇటీవల విడుదల చేసిన పక్కకి ఒత్తి గిల్లితే వుస్తకంలో కవిత్వం గురించి చెప్తూ కవిత్వం రాయడమంటే ఖడ్గంతో సహవాసం చేసినట్టే మోడుగా ఉండకూడకు మొద్దుబారడానికి వీల్లేదు అన్నారు. అవును కవిత్వం నిత్యనూతనం, కవిత్వం రీడర్ ని సంతృప్తి పరచాలి, కవిత్వం స్వాంతనను ఇవ్వాలి, కవిత్వం ఆలోచింపచేయాలి, కవిత్వం ఉత్తేజపరచాలి, కవిత్వం రొమాంటిక్‌గా ఫీల్ అయ్యేలా చేయాలి, కవిత్వం వాస్తవికతకు దగ్గరగా ఉండాలి. అదిగో ఈ చివర చెప్పిన వాక్యం చాలామందికి రుచించదు నాతో సహా సీనియర్ కవులు సామాన్య ప్రజల హృాదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవడానికి కారణం ఆ చివరి వాక్యమే సుమీ. కవిత్వంలో మాత్రమే కాదు ఏ సాహిత్య ప్రక్రియలోనైనా వాస్తవికత కొరవడినప్పుడు సామాన్య ప్రజలకు చేరువ కాదు అని నా వ్యక్తిగత అభిప్రాయం.బాగా గమనిస్తే కథలు, నవలలు కూడా వాస్తవికతకు దగ్గరగా ఉన్నవి మాత్రమే అత్యంత ప్రాచుర్యంలో ఉన్నాయి. ఉదాహరణకు కథల్లో సింగమనేని గారి నుం డి నేటి వేంపల్లి గంగాధర్ గారి వరకు అలాగే నవలల్లో నాటి మాలతి చెందుర్ గారి నుండి నేటి సయ్యద్ సలీం గారి వరకు వారి రచనలు పరిశీలిస్తే అందులో వాస్తవికత శాతం ఎక్కువగా కనపడుతుంది. అలాగే వేమన కూడా పద్యాల్లో ఎం దుకంత ఫేమస్ అంటే వాస్తవికత ఉంది కాబట్టే. వేమన పద్యాల్లో కొన్ని నేటికి సరితూగవు అది వేరే విషయం కాని పద్యం అనగానే మనకు గుర్తు వచ్చేది మాత్రం వేమన అని చెప్పాల్సిందే. కవిత్వం నేడు సాధారణమైన రీడర్ కి దూరమయ్యిందని ఒక వాదన, వచన కవిత్వం విస్తృాఎతంగా వస్తోంది అయినా కవిత్వం రీడర్ కి ఎందుకు చేరువ కావడం లేదని సందేహం వస్తుంది.

నా పరిశీలన ప్రకారం చాలామంది కవులు మెటాఫర్, సింబాలిక్, ఇమేజినరీస్ పేరుతో రీడర్‌కి అందకుండా పోతున్నారేమో అనిపిస్తుంది. అందులో నేను కూడా ఉన్నాను అనుకోండి దానివల్ల సాధారణమైన రీడర్ కి మాత్రం చేరుకోలేమేమో అనిపిస్తుంది. ఉదాహరణకు నేను నాన్న అని 2016 లో పితృాదినోత్సవం నాడు ఆదివారం ఆంధ్రప్రభలో ఒక కవిత రాశాను అది చదివి రాజంపేట నుండి ఒక రీడర్ ఫోన్ చేసి వారి నాన్నగారు తన చిన్నప్పుడే మరణించారని వారి ప్రేమ పొందలేకపోయనని ఏడ్చేశారు. నాకు ఆశ్చర్యం వేసింది నా కవిత ఒకరిని ఇంతలా హత్తుకుందా అనుకున్నాను. ఇప్పుడు నాకు అర్థం అవుతోంది అందులో వాస్తవికతకు దగ్గరగా ఉండటం సాధారణమైన రీడర్ కి అర్థమయ్యేభాషలో రాయడమే కారణం. అచ్చు అలాగే శ్రీ వెంకట కృాఎష్ణ గారి కవిత్వం చదివాక చాలారోజుల తర్వాత ఒక రీడర్ గా మంచి కవిత్వం చదివినందుకు సంతృాప్తి పొందాను సంతృాప్తి అంటే మనసు తృాప్తి చెందింది.

శిల్పంలో గాఢత, పదునైన వాక్యాలు, వస్తు వైవిధ్యం, విషయ పరిజ్ఞానం, కవితను మలిచిన పద్ధతి, ఎత్తుగడ, ముగింపు కవితంటే ఇలా ఉండాలని చెప్పవచ్చు. కవిత్వంలో స్పష్టత ఈ కవికి మాత్రమే సొంతమేమో! మెటాఫర్ రాసిన అది ఊహకు అందేలా రాయడం వీరి సొత్తు అనుకుంటాను. చినుకు దీవి అని ఇటీవల వీరు తెలుగు సాహిత్య లోకానికి అందించిన కవిత్వ సంపుటిలో కవిత్వపు నది గల గల పారు తుంటే ఒక రీడర్‌గా అత్యంత ఆనందాన్ని ఇచ్చింది. వుస్తకంలో కొన్ని వాక్యాలు విశ్లేషించే ప్రయత్నం చేస్తాను. ఒక వ్యూహంలో మలచిన పాత్రలు/ అవతా రలై వునరుజ్జీవిస్తుంటారు/ఊహాగా మసలిన ఆదర్శవంతులు/ కాళముద్రలు పడి సమాధి గతమవుతుంటారు. అదిగో నేను చెప్పినాను కదా వాస్తవికత అని ఇందులో మీకు కన పడిందా లేదో చెప్పండి. ఇందులో మెటాఫర్ ఉంది. ఇందులో కవిత్వం ఉంది. ఇందులో ఖడ్గం కూడా ఉంది. ఎందుకిన్ని అవతరాలు బహుశ ఒకే ఒక అవతారంలో అందరిని తృప్తి పరచలేరు అందుకే ఇన్ని అవతారాలెత్తి ఒక్కో అవతారంలో ఒక్కో వర్గాన్ని తృప్తిపరచారేమో అనే ప్రశ్న అందులో కనపడలేదా! ఎన్నో విలువలు,సమాజంపట్ల సానుకూలతతో ఉన్నవారు ఏ విధంగా విస్మరించబడ్డారో కవి సమాధిని సూచికగా తీసుకొని చెప్పారు నేను చూశాను మీరు కూడా చూడండి. దుఃఖాంతం అనే సుదీర్ఘమైన కవితలో నిర్మాణ క్రమాన్ని తెలువుతూ ఒక నిర్మాణంలో వికారంగా మారి యిరిగి ముక్కలయ్యే యిటిక పెళ్లలెన్నో అంటారు. ఇలాంటి మెటాఫర్ కదా మనకు కావాల్సింది ఇక్కడి నిర్మాణం అంటే జీవితం అనుకోండి, ఆలోచన అనుకోండి, ఒక విజయం కోసం కష్టపడుతున్నప్పుడు సంభవించే ఘటనలు అనుకోండి. అవును జీవిత నిర్మాణంలో ఎన్నిసార్లు మన మనసు యిరిగిపోయిన యిటికపెళ్ల అవుతుందో, ఎన్నిసార్లు ప్రయత్నించి ఓడినప్పుడు ఇలా జరుగుతుందో అయినా పోరాడేదే కదా జీవితమంటే ఇదే కవితలో మరో వాక్యం చూడండి ముగిసిన ప్రతిక్షణమూ ప్రారంభ క్షణానికి కొనసాగింపులా ఇందులో గతం విలువ కనపడుతుంది. ఒక హస్తం మనల్ని మరో క్షణమై నేనున్నానని తెలియపరుస్తుంది. ఇక్కడ కవి విలువను చెప్తూనే ఆశను చిగురింపచేశారు. నా ఉద్దేశంలో కవి రీడర్ మెదడులోకి చొచ్చుకుపోవాలి అప్పుడే కవి యొక్క కవిత్వానికి రీడర్ స్పందించడం మొదలుపెడతాడు. అమ్మ, నాన్న, స్నేహితుడు,ప్రకృతి ఇలాంటి వస్తువులపై ప్రతి కవి తప్పకుండ కవిత్వం రాసి ఉంటారు. అలాగే వెన్నెలపై కూడా చాలామంది కవిత్వం రాసి ఉన్నారు. ఎంతమంది రాసిన మనం ఎంత డిఫరెంట్ గా వెన్నెలను రీడర్ కి చూపించామనేదే ముఖ్యం. వెన్నెల అనే కవితలో ఈ కవి వెన్నెలను ఎలా ప్రస్తావించారో చూడండి. ఆకసం పొయ్యి లోన/ పగలు మణిగిన జాబిల్లి పిల్లి/ రాత్రి సంచారానికి లేచి/అంటిన బూదిని దులుపినట్లు వెన్నెల/ ఇందులో అర్థం కాకుండా ఏదైనా ఉందా ఊహకు అందని విధంగా ఏమైనా అనిపించిందా? ఆకాశాన్ని పొయ్యి అంటున్నారు పగలు దాకున్న జాబిల్లి అనే పిల్లి రాత్ర సంచారానికి వచ్చి ఆకాశానికి అంటుకున్న వెన్నల బూదిని దులిపితే ఎలా ఉంటుందో అలాగే వెన్నెల ఉంది/కురుస్తోంది అన్నారు. ఈ కవి కవిత్వంలో కొత్తదనం, అందమైన, సరైన, ఊహలు రాయడంలో మేటి కాదు కాదు దిట్టా.

కవి కవితా వస్తువుల కోసం పాకులాడే వాడు కాదు. ఏదో రాసెయ్యాలని అసలు అనుకోరు తన ఇంట్లో ఉండే వూల కుండీల గురించి చెప్తూ సూర్యున్ని చూస్తున్న చంద్ర వంకలు అంటారు. ఆహా ఇదే కదా కవిత్వం అంటే ఇదే కవితలో ఒక వాక్యం నన్ను చంపేసింది అవును నన్ను ఈ కవి హత్య చేశారు. తన కవిత్వంతో కోలుకోలేని దెబ్బకొట్టారు. ఇప్పుడు నేను కవిత్వ గాయానికి గురైయ్యాను. వూలకుండీలను మా ఇంట్లో మా అమ్మమ్మ గారు బాగా పెంచుతారు. మేమున్న ఊరికి రమ్మంటే అమ్మో నా వూలకుండీలకు నీళ్ళు ఎవరు పోస్తారు. అవి నేను లేకుంటే ఉండలేవు. అమ్మమ్మ వయసు ఎనభై కాని ఎంత చలాకీగా ఆ వూల కుండీలకు నీళ్ళు, ఎరువు వేసుకుంటూ కన్నపిల్లలా చూసుకుంటారు. ఒకరోజు మా ఇంట్లో ఉన్న కరివేపాకు మొక్క ఎండిపోయిందని మాకు కాల్ చేసి ఆమె ఏడుస్తుంటే వింతగా అనిపించింది కాని నేడు అది సహజమే అనిపిస్తుంది. ఈ వాక్యం చదివిన తర్వాత పిల్లలు లేని తల్లులకు గంపెడు సంసారాన్ని/చాటెడు చాకిరినీ ఇచ్చి అలరిస్తాయి/ ఈ వాక్యాల్లో ఎంత సహజత్వం ఉందో! మా అమ్మమ్మకు ఎనిమిది మంది ఆడపిల్లలు అందరికి పెళ్ళిళ్ళు అయ్యాయి ఆమె ఇప్పుడు మా పెద్దమ్మ దగ్గర ఉంటున్నారు ఆమె పిల్లలు ఇప్పుడు ఆ వూలకుండీలే.

నవ్వుతూ ఉన్నవారి కోసం వారి దగ్గరికి వెళ్ళడానికి నేను ఎంత దూరమైనా ప్రయాణిస్తాను అని చెప్తూ సాగిన కవిత ప్రయాణం. ప్లాస్టిక్ నవ్వులను తొడుక్కొని జీవిస్తున్న మనషుల్లో సహజ, తృాప్తి, ఆనంద నవ్వులు కరువయ్యాయి. ఎప్పుడూ ఎదో ఆలోచన, ఏంటో పోగొట్టుకున్నామన్న ముఖాలు, పరిమళమే లేని నవ్వు, ఆనందంగా నవ్వుకొని ఎన్ని రోజులైందో ఆ నవ్వు కావాలి దానికోసం అలాంటి నవ్వు నవ్వే వారి కోసం ఎంతదూరం ప్రయాణించిన తప్పులేదు. మరో కవితలో వాస్తవాలు చెప్పి రీడర్స్ కళ్ళు తెరిపించారు. నువ్వు ప్రారంభించినదే ముగించలేకపోయినది/నువ్వు బంధం పంచుకున్నదే నిర్దాక్షిణ్యంగా తెంచుకున్నది. నీలో రక్తగతమై ఇంకినదే నిను చింతనకు గురి చేస్తుంది. ఇందులో చివరి లైన్ చూశారా! మన రక్తంలో ఇంకిన విషయమే మనల్ని చింతనకు గురి చేస్తుంది. మనకు ఇష్టమున్నదే మనల్ని వేదనకు గురిచేస్తుందనే విషయం అలతి అలతి పదాలతో మనకందించారు. ఇలాంటి కవితలు ఎన్నో ఈ చినుకు దీవిలో నేను ప్రస్తావిస్తూ రాసినవి కొద్ది శాతమే ఇందులో ఎన్నో విలువైన, అరుదైన, సహజమైన, లోతైన, గాఢమైన, ఆలోచనపరమైన కవితలు మన మనసును హత్తుకుపోతాయి.

గుండెను జారనీయొద్దు అనే కవితలో భయం గురించి చెప్తూ భయం శరీరంలో విడుదల అయ్యే ఒక రసాయనం అంటారు. భయం అవసరమేరకు ఉండాలి కాని ప్రతి విషయంలో భయపడుతూ ఉంటే ముందుకు సాగలేము. భయం బద్ధలైతే పిరికితనం, బరితెగిస్తే సహసోపేతం మీలోని భయాన్ని దాటి ప్రయాణించండి అప్పుడే జీవితంలో ఓటమి లేదా విజయం సాధించగలరు. అవును కనీసం ఓటమి కూడా పొందని జీవితాలెందుకు. ఇలా భయాన్ని వివిధ కోణాల్లో మనకు కవిత్వంగా అందించారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి కవితను నేను విశ్లేషణ చేయాల్సి వస్తుందేమో. ప్రతి ఒక్కరు చదవాల్సిన మరికొన్ని కవితల ఫేస్బుక్ పద్యం, చలన సంగీతం, ఆ దారి చివరి ఇల్లు, బుడగలు– చైతన్య తరగలు మళ్ళీ చూడండి వుస్తకంలో ఉన్నా అన్ని కవితల శీర్షికలు రాసేస్తున్నా. మొత్తం మీద ఈ చినుకు దీవి అట్టపై ఉన్న చినుకు అనే కవిత నుండి అన్ని కవితలు చదవండి కాదు కాదు వీలైతే భుజించండి.

జాని.తక్కెడశిల , 7259511956

స్వేచ్ఛా భారత్



రాజులేలిన గడ్డ ఈ భారతావని
పరాయి దేశీయుల పాలాయె క్రమంగా
మొదలాయె బ్రిటిష్ దొరలపాలన
బానిసత్వం వేళ్ళూనె ఎందరో యోధులు
ఎదిరించిరి తెల్లవారిపాలన
తూటాలకు ఎదురొడ్డిరి
సైన్యాన్నే సన్నద్ధం చేసె మన సుభాష్ జీ
అహింస సిద్ధాంతం అన్నాడు బావూజీ
ఆబాటలో క్విట్ ఇండియా అన్నాడు
తెరిపించారు బ్రిటిష్ పాలకుల కళ్ళు
ఈ పోరాటంలో నేలకు ఒరిగె అల్లూరి
సంకెళ్ళు వేసిరి వీరపాండ్య కట్టబ్రహ్మనకు
అయినా పౌరుషం చావలేదు
మర ఫిరంగులకు ఎదురు నిలిచి నేలకొరిగె
జైలు బాట పట్టిరి ఎందరో
ఉరి కంబం పాలాయె భగత్ సింగ్
అయినా లెక్క చేయని వీరులెందరో
జలియన్ వాలా బాగ్ మారణహోమం

బ్రిటిష్ వారి కర్కశానికి నిలిచె పరాకాష్టయై
చివరకు సిద్ధించె స్వరాజ్యం భారతావనికి
అది సంపూర్ణంగా సిద్ధించిన రోజే
నేటి గణతంత్ర దినోత్సవం
ప్రజాస్వామ్యం ప్రజారాజ్యం
ఓటు అనే ఆయుధం తెచ్చె ప్రతి పౌరునికీ
అయినా ఫలమేమి
ఓటరు వేసిన ఓటుకు తిలోదకాలిచ్చి
ఊసరవెల్లి రంగులు మార్చి నట్లు
నాయకులు కండువాలు మార్చటం

నేటి భారతం చూస్తున్న వింత
అందుకే ఈ స్వతంత్రావని ఎటుపోతుందో
ఏమైపోతుందో
ప్రజలు కోరుకునే రామ రాజ్యం ఎప్పుడో!

ఇవి నేటి తరం వేసే ప్రశ్నలు
అవినీతి కంవు నానాటికీ ఎక్కువాయె
రైతన్నగోడు తీర్చే వారే లేరాయె
ఆసుపత్రులు కార్పోరేట్ పాలాయె
నిరుద్యోగులగోడు తీర్చే వారేలేరాయె
విద్యాలయాలు వ్యాపార సంస్థలాయె
వెరసి పేదవారికి మిగిలింది కన్నీరాయె
వారి ఆశలు అడియాశలాయె
బ్రిటిష్ వారి పాలనైతే
తరిమికొట్టాం గాని
నేటికి అప్పటి చట్టాలే చలామణి
నీకో రీతి నాకో రీతి
అర్ధమయ్యే చట్టాలు
చట్టం చూస్తే ఒకటే అందరికి
అటు వాదించేది న్యాయకోవిదుడే
ఇటూ వాదించేది న్యాయకోవిదుడే
ఫలితం చట్టసభలు చేసిన చట్టాలపై

వుంకాలు వుంకాలుగా తీర్పులు
చట్టాలు జానెడైతే తీర్పులు బారెడు
కోర్టు కోర్టుకు ఓ తీర్పు
ఆ తీర్పు పై కోర్టులో నిలువచ్చూ పోవచ్చు
ఈ మధ్య నలుగుతున్న సగటు మనిషి
దశాబ్దాలుగా ఈ తగాదాలు కోర్టుల్లో సాగి
కేసు ఓడిన వాడు కోర్టు బయట
గెలిచిన వాడు ఖర్చుల భారంతో ఇంటా
ఇద్దరికీ తప్పని ఏడువుతో
అగమ్యగోచరమైంది మన న్యాయవ్యవస్థ
రాష్ట్రాలు కేంద్రం మధ్య గిల్లీ గజ్జాలు
అత్త కోడళ్ళు నయమేమో

ప్రశ్నించే పౌరులు లేకపోలేదు
స్వాతంత్ర్యం సమరంలో జైలుపాలైనట్లు
వీరు అవుతున్నారు జైలుపాలు
నిత్యం జరిగే సత్యమిది
ఇలాసాగు తుంది మన భారతా వని

ఈ గణతంత్ర దినోత్సవం
విద్యార్థికులు మరో సమరానికి
పలకాలి నాంది
రాజకీయం కారాదు రణరంగం
అరాచకాలను ఎండకట్టే
యువత రావాలి ముందుకు
కాలం చెల్లిన చట్టాలు
అవి మారాలి సమూలంగా
భారతావని జెండా రెప రెపలాడాలి
ప్రతి పౌరుని ఆనందాలకేళితో
గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలతో

డా విడి రాజగోపాల్
9505690690

ఆజాద్ హిందూ ఫౌజ్



ఏమైనా
పిల్లవాడి చేతిలోని బిస్కెట్టా..
అడిగితే తిరిగివ్వటానికి...
వాడు కూర్చున్నది ఏమైనా
పెళ్ళి వాకిట వేసిన కుర్చీనా...
పెళ్ళవగానే లేచి పోవటానికి..
వాడు గుప్పెట పట్టింది
ముప్పది కోట్ల భారతీయ
బలవంతవు
ఒప్పంద బానిసల ఆత్మగౌరవం
వాడు సత్యాగ్రహాలను గ్రహిస్తాడా..
వాడు సంపన్న భారతీయ
సాంస్కృతికాస్తులను తొడు
బిస్కెట్లకు తాకట్టు పెట్టుకున్న
కుటిల కుట్రవూరిత
వలసదారుడు..ఆంగ్లేయుడు
శాంతివచనాలను స్వాగతిస్తాడా..
వుట్టగతులు లేని వూటకూడోడని
బతుకమని చెప్పి కట్టుబడిన
మన మాటను
పెట్టు బడిగా మార్చి నిట్టనిలువుగా
దోచిన తెల్లతోలు దొంగ

భారతీయుల కన్నీటి బాధలు,
కష్టాల స్వేదంపై
అధికార సౌధాన్ని నిర్మించి
ఆంగ్లేయ ఆదిపత్య
కేతనమెగరేసాడు...తిన్నగావెళ్తాడా..
తిన్న ఇంటి వాసాలు లెక్కేస్తాడుకాని
మరిగిన రక్త రుచిని మరిగిన
మరుగుజ్జులు
తిరిగి వెళ్ళండని ఉపవాస
అలుగుళ్ళకు
వాడు వెళ్ళిపోతాడా..
మంత్రాలకు చింతకాయలు,
మాటలకు ఈతాకులు రాలవని
ఆయుధమే సమాధానమని
సుభాష్ చంద్రబోస్ ఉత్తేజభరిత
ఉద్బోధన సైనిక దళ స్థాపన....
బరితెగించి బడితె పడితె..
తూటాలే కోటలోని పీఠాన్ని
పెకిలించి తరిమి కొట్టతరమని
ఆయన అచంచల అనన్య ఆత్మ
విశ్వాసం..
శతృావు శతృావు మితృాడనే
సూత్రీకరణను బ్రిటిషేతర దేశాల
విద్వేశాలను
కూడగట్టి ఆంగ్లేయులపై
ఆయుధాలనెక్కు పెట్టిన
ఆజాద్ హిందూ ఫౌజ్

– కె.యాదయ్య
9494273703

అరుదైన కవితా వస్తువు పై



పుస్తక సమీక్ష

కాదేదీ కవితకు అనర్హం అనే కవిత్వ స్వాభావిక ధర్మాన్ని రుజువు చేస్తూ ఎన్నో కవితా వస్తువులు శూన్యం నుండి అనంతం వరకు కవిత్వంగా రూవుదిద్దుకున్నాయి. ప్రబంధ,భావ,అభ్యుదయ,దిగంబర,విప్లవ కవిత్వాలు తమ స్వభావాలకు అనుగుణంగా,ఆయా కాలాల పరిస్థితులని, సమాజ పోకడలను అన్వయించుకుంటూ తమ తమ వస్తు శిల్ప పద్ధతులను సమాజంలోకి జొప్పించాయి. ప్రేమ, ఆరాధన, మానవత్వం,ప్రశ్నించడం,నిరసించడం ఇలా ఏ భావజాలాన్ని కవిత్వీకరించినా,అది సమాజంలోని ఏదో వర్గాన్ని,విభాగాన్ని ప్రతిబింబించేదే.స్త్రీలపై ఉన్న చిన్న చూవును,అనాగరిక సంప్రదాయ పద్ధతులను నిరసిస్తూ స్త్రీ వాద రచయితలెందరో తమ గొంతుకను వినిపించారు. అంటరాని వర్గాలకు అండగా దళిత వాద రచయితలూ తమ రచనలతో ఆధిపత్య భావజాలాలను ప్రశ్నించారు.

గతం నుండి వర్తమానం వరకు సాగిన కవితా వస్తు ప్రక్రియ లలో బాహాటంగానే,ఉద్దేశ పూర్వకంగా అసజత్వా న్ని ఆపాదించి,ఓ కవితా వస్తువు కవిత్వ ప్రక్రియ నుండి దూరంగా వెలియవేయబడింది.

సమాజంపై,సంఘ అభివృద్ధిపై,సమసమాజ స్థాపనపై కార్యశీలత ప్రకటించిన ఎందరో కవులు ఆ వస్తువును కవితా వస్తువుగా విస్మరించారు.దానిని విమర్శించడం ఇక్కడ ఉద్దేశం కాకపోయినా తరతరాలుగా వెలివేయబడిన ఓ వర్గం అంతర్వేదనను,సంవేదనను ఆత్మగా ఎంచుకుని, నలిగిపోతున్న ఆ జాతి పక్షాన తామున్నామని ప్రకటిస్తూ అడపాదడపా వారిపై కవితలు వెలువడినా,సంఘం నుండి వెలివేయబడిన ఆ జాతిని పూర్తి స్థాయి వస్తువుగా ఎంచుకుని,ఆ వస్తువుకు ప్రాణం పోసిన రచనలు దాదావు లేవనే చెప్పాలి.'వేసిన దారివెంట వెళ్లిపోవడం సులభం,అంతే కాదు పదిలం. నలుగురికీ తెలిసిందీ,చిరకాలం నుంచీ నలిగింది,ఒక దారి సిద్ధంగా సుప్రసిద్ధంగా ఉంటూనే వున్నప్పుడు వేరే ఒక కొత్త దారి వెతకడం అవివేకం,ప్రమాదంఅని అంటారు కొందరు. కానీ వురోగమనానికి కొత్తదారులు రాచబాటలు' అన్నారు కన్యాశుల్కం వుస్తక సమీక్షలో శ్రీ శ్రీ.అప్పటికే పరిచిన దారుల వెంట అది భావమో,అభ్యుదయమో,విప్లవ తత్వమే ఏదైనా కానీ,ఆయా దారుల వెంట కవుల చూవు ఉన్న ఈ కాలంలో,ఓ కొత్త దారిలో అడుగులు వేసాడు ప్రవర్ధమాన యువ కవి తక్కెడ శిల జానీ భాషా చరణ్.తన కలం నుండి వెలువడిన ఆ దీర్ఘ కావ్యం 'వై' అను సంకలనం,వస్తువులోని లోటును పూడ్చుతూ కాదేదీ కవిత్వానికి అనర్హం అన్న నానుడికి పూర్తి అర్థాన్ని ఇచ్చిందని చెప్పవచ్చు. ఆ వెలివేయబడిన జాతి పేరు హిజ్రాలు.' హిజ్రాల ఆత్మ ఘోషే 'వై' వుస్తకం ఆత్మగా, శిల్పంగా రూవుదిద్దుకుంది. సహజంగానే తమ శరీరాలలో మార్పులు జరిగినప్ప టికీ, వారికి అసజత్వాన్ని ఆపాదించి కుటుంబం,సంఘం వెలివేసినవుడు,కన్న వారి నుండి, సమాజం నుండి ఈసడించబడి,ఎన్నో చీత్కారాలను, అవమానా లను, వేధింవులను ఎదుర్కుంటున్న ఈ మూడవ వర్గం తరువున గొంతెత్తుతూ,మాకు ఈ భూమిపై బ్రతికే హక్కు ఉందని,ఆసరా ఇస్తే మేమూ శిఖరాలకు ఎదుగుతామని, తమ నైరాశ్యాన్ని,దీన స్థితిని వురుష,స్త్రీ జాతులకు వివరించే అర్థతతో కూడిన సమాజ హిత కావ్యం 'వై'.ఈ దీర్ఘ కావ్యం కవికి,పాఠకుడికి మధ్య జరుగుతున్న సంభాషణలానో, హిజ్రాల దీన స్థితిని స్త్రీ,వురుష జాతికి వివరిస్తున్నట్టుగానో ఉండదు.హిజ్రాలు తమ మనసులోని అంతర్వేదనని, ఆత్మఘోషను మిగిలిన రెండు వర్గాలతో పంచుకున్నట్లుగా సహజంగా భావావేశాలను అక్షరబద్ధం చేసారు కవి.ఇందలి కావ్యంలోని కొన్ని వాక్యాలు హిజ్రాల జీవన స్థితిగతులను, ఎదుర్కుంటున్న సమస్యలను, గాయపడిన వారి మనసులను లోతుగా విశ్లేషించాయి. చిన్న చిన్న వాక్యాల్లో లోతైన భావాలు ఇమిడాయి.మేము 'సమాజవు వృక్షం నుండి రాలిన విషాదవు ఆకులం' అని వారి నిర్వేదాన్ని చెప్తూ,సమాజం వారిపై చూపే వివక్షను ఒక్క వాక్యంలో అర్థంగా చిత్రీకరిం చారు.విషాదాన్ని వారి బతుకులో భాగమైన యాంత్రిక తత్వంగా,విషాద ఆకుని తమ జీవితంగా పోలుస్తూ అంతర్లీ నంగా సమాజాన్ని ప్రశ్నించారు.ఆ విషాదం 'కాలం కరుగు తు న్నప్పటి నుండీ/విధి విధించిన కాటుకు బలవుతూ' 'నడి బజారులో ఒంటరి స్తంభాలమయ్యాము'అన్న పదాలు అనా దిగా కాలం విసిరివేయబడిన చీకటి బతుకులకు నిదర్శనం గా నిలుస్తూ భావావేశానికి బలం చేకూర్చాయి.'మా రోదన లు ఆ అజ్ఞాత శక్తి చెవులలో ప్రతిధ్వనించి ఈ ప్రపంచాన్ని మారిస్తే బావుందు' అన్న వాక్య ప్రయోగం,ఆ అజ్ఞాత శక్తి ఎవరు అన్న ప్రశ్నను పాఠకుడికి,సమాజానికి కవి వదిలిపెట్టిన వ్యూహం బాగుంది. హక్కులకై పోరాటం చేస్తా ం అంటూ గొంతెత్తే మొదటి రెండు వర్గాల గొంతుల కు, ప్రాథమిక హక్కులలో కనీస హక్కైన జీవించే హక్కుకు సైత ం నోచుకోని దౌర్భాగ్య పరిస్థితిలోనున్న,మాకై పోరాటం చేసే దెవరు అని హిజ్రాలు ఆర్ధంగా సంధించిన ప్రశ్న ఇది.' అటువంటి మానవత్వవు మనిషి కోసం ఒంటరిగానే అన్వేషి స్తున్నాము' అంటూ తమ గోడు పట్టని సమాజంలో మేము ఒంటరిగా 'ఒంటరితనంలో నిశ్శబ్దంగా' ఉన్నామంటూ అం డ లేని నిస్సహాయతను వెలిబుచ్చారు.ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో 'చీకటి వెలుగులను సైతం లాక్కునే వాళ్ళను చూసి' అనే భావ ప్రయోగం,ఆ నిర్భాగ్యులు ఇంకా ఇంకా మానసికంగా, శారీరకంగా ఎలా వంచించబడుతున్నారో చెప్తూ సాయం చేయకున్నా,మమ్మల్ని వంచించకండి అనే చెమ్మలు నిండిన విజ్ఞప్తులను హృాద్యంగా వెలుబుచ్చారు కవి.ఈ కావ్యంలో సమాజానికి తమ బాధను వ్యక్త పరచడమే కాదు,తమను తాము 'నాలుగు గోడలు నేత్రాలు విసిరే చూవులకి అంధకార బిలంలోకి దిగబడుతూనే ఉం టాము' అంటూ ఆత్మవిమర్శ చేసుకునే కోణాన్నీ ఎత్తి చూ పాదు కవి.వారి ఆత్మ ఘోషను 'భూమాత తన కబంధ హస్తాలతో తన గర్భంలోకి లాక్కుంది' అనడం ఆ అభా గ్యుల వేదన ముందు,సమాజం చెవిటిదైంది అని చెప్పిన అంతర్లీన భావం.చీకటి ఈ ప్రపంచం వారికిచ్చిన బహుమతి, వెలుగులు వారి ఆత్మ స్థైర్యానికి ప్రతీకలు.ఈ దీర్ఘ కావ్యంలో కవి ప్రతీకలు,పోలికలను అద్భుతంగా ప్రయో గిం చారు.ఇలాంటి పోలికలే కవిత్వాన్ని ఎక్కువ కాలం గుర్తుండిపోయేలా చేయగలవు.రాతిని వారి మసకబారిన మనసుకు ప్రతింబింబముగా,చీకటి బొట్లను కన్నీరుగా, వేదనా వలయాన్ని తోరణంగా, జాబిల్లోలోని నల్లని మచ్చ లను తానుగా,శిశిరాన్ని మనిషితో పోలిక పెడుతూ, విసిరేయబడ్డ ఆకుని తానుగా అభివర్ణించుకుంటూ,ఉలిని తన చేతులతో పోల్చుతూ,తనను తాను అర్ధనారీశ్వరుడిగా... ఇలా ఎన్నో ఉదాహరించదగిన మెటాఫర్‌లను,సిమిలీ లను ఈ యువ కవి ప్రయోగించి వస్తువుకు,కవిత్వానికి బలం చేకూర్చారు.వర్తమానం తెలియని జీవితాలను శోధిస్తూ బతుకీడుస్తున్నా,హిజ్రాలు ఆశావాద దృాఎక్పధాన్ని వీడరన్న భావానికి బలం చేకూర్చుతూ 'సమాజం మాకు చేయూ తనిస్తే సూర్యచంద్రులతో పోటీ పడుతూ నక్షత్రాలై వెలు గులను పంచుతాము' అని అంటూ, ఇంతలా మేము కోరు కునేది అష్టైశ్వర్యాలో,మరేదో కాదు 'ఒంటరి ఊహా ప్రపం చంలో మా పాద ముద్రల ప్రయాణం మీ అనురాగవు గమ్యంవైపే' అని అనడం సమాజంలో ఒకరిగా తామూ భాగమవ్వాలన్న సందేశాన్ని వ్యూహాత్మకంగా చిత్రించారు కవి.ఇలా ఈ కవితా వస్తువు హిజ్రాల వేదనను,సమాజ భాధ్యతను ప్రతిబింబించేలా కొలువు దీరింది.కవితా సంపు టితో పోల్చుకుంటే ఒకే వస్తువును దీర్ఘ కావ్యంగా మల చడం క్లిష్ట మైన ప్రక్రియ.పదాలు, భావాలు తిరిగి ధ్వనిం చ కుండా జాగ్రత్త పడడమే కాదు,ఒక క్రమ పరిణామ పద్ధతిని అనుసరిస్తూ ,పాఠకుడి ఏకాగ్రతను నిలిపి ఉంచేలా చేయ డము సవాలే.ఎంత బలంగా ప్రారంభిస్తామో,అంతే బలంగా ముగిస్తేనే ఆ కావ్యం మనసుల ను తాకగలుగు తుంది. ప్రారంభం నుండీ ముగింపు వరకు చక్కని పోలికలు, ప్రతీకలతో సాగుతూ,వస్తువు యొక్క సంవేదనను పాఠకుడి ముందు ఆవిష్కరించిన యువ కవి భాష చరణ్ అభినంద నీయులు.ఇటువంటి వస్తువుపై మరిన్ని రచనలు వెలువడ డానికి వైకావ్యం దోహదపడగలదని ఆశిస్తూ అభినందనలు.

– పరవస్తు, 8328384951

కవితల పోటీ ఫలితాల ప్రకటన

తెలుగు వూల తోట ఫేస్‌బుక్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్నం సత్యవతమ్మ స్మారక జాతీయ స్థాయి కవితా పోటీ ఫలితాలు వెలువడ్డాయి. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా ప్రముఖ కవి, విమర్శకులు డా. ఎస్.రఘు వ్యవహరించారు. వీటిలో ప్రథమ బహుమతి(రూ.3000) పద్మావతి రాంభక్త, విశాఖపట్నం (తీరం దాటని స్వప్నాలు) దక్కించుకోగా ద్వితీయ బహుమతి(రూ.2000) యెలిషాల నాగమోహన్,ఖమ్మం(కృతఘ్నులమౌతున్నం) పొందింది. అలాగే తృతీయ బహుమతి(రూ.1000) బి.వి.శివప్రసాద్, విజయవాడ (ప్రస్తుతాలు– జ్ఞాపకాలు) వారు అందుకున్నారు. ఇక ప్రోత్సాహక బహమతులు(ఒక్కొక్కరికి రూ.500) కటుకోఝ్వల రమేశ్,(ఇక కుదరదు దొర), సమ్మెట విజయ(నేను చనిపోయానా), గొంటు ముక్కల గోవిందు(నాదీ బాల్యమే), చొక్కావు లక్ష్మునాయుడు(కదలని అకులు), మంత్రవాది మహేశ్వర్(వీల్ చైర్),సి.ఎస్ రాంబాబు (కన్నార్పకుండా), గంగి రెడ్డి ప్రద్యుమ్న కుమార్ రెడ్డి (పల్లె మాయమౌతుంది), సి.హెచ్.వి.వి.ఎస్. మూర్తి(ఎక్వేరియం) విజేతలకు త్వరలో నగదు బహుమతులు అందజేయబడతాయని నిర్వాహకులు వెన్నెల సత్యం, శ్రీమతి శాంతికృష్ణ తెలిపారు.



పన్నీర్‌లో ప్లాస్టిక్: జొమాటో క్షమాపణలు

ముంబై: జొమాటో డెలివరీ చేసిన పన్నీర్ చిల్లీలో ప్లాస్టిక్ ఫైబర్‌ను గుర్తించిన ఓ వినియోగదారుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటన మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో చోటుచేసుకుంది. గత శుక్రవారం ఔరంగాబాద్‌కు చెందిన సచిన్ జామ్‌దారే జొమాటోలో పన్నీర్ చిల్లీ, పన్నీర్ మసాలాను ఆర్డర్ చేశాడు. దాన్ని కుటుంబ సభ్యులతో కలిసి తింటుండగా.. సచిన్ కుమార్తె అది తన పళ్లకు అంటుకుంటోందని, గట్టిగా చూయింగం ఉందని, పేర్కొంది. దీంతో దానిని పరీక్షించిన సచిన్ అందులో ఫైబర్ ఉన్నట్టు గుర్తించాడు. వెంటనే ఆ ఆహారం సరఫరా చేసిన రెస్టారెంట్‌కు వెళ్లి ఫిర్యాదు చేసాడు. వారు పట్టించుకోకపోగా, జొమాటో డెలివరీ బాయ్ ఏదో చేసి ఉంటాడని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఈ సమాధానంతో కంగుతిన్న సచిన్ వెంటనే పోలీసుకు ఫిర్యాదు చేశాడు. రెస్టారెంట్ సరఫరా చేసిన ఆహారం తినడానికి ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. రూ.150 ఆహారంలోనే కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న ఇలాంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ తరహా మోసంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సచిన్ డిమాండ్ చేశాడు. ఇక ఈ ఆహారాన్ని పరీక్షలకు పంపించామని, నివేదిక అనంతరం దానిని సరఫరా చేసిన రెస్టారెంట్‌పై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో ఆ వినియోగదారుడికి క్షమాపణలు తెలిపింది.

భారీగా హోవిట్జర్ శతఘ్నులు కొంటున్న పాక్

- లక్ష గుళ్లకు కూడా ఆర్డర్
- 121 తుపాకులు డెలివరీ చేసిన ఇటలీ
- ఆందోళన చెందుతున్న భారత్
- పాక్ కదలికలపై గట్టి నిఘా
- పాక్ చర్యలపై అప్రమత్తమైన భారత్

న్యూఢిల్లీ: భారత్-పాక్‌ల మధ్య కశ్మీర్‌లో ఉన్న సరిహద్దు నియంత్రణరేఖ వెంబడి పాక్ దళాలు విచక్షణారహితంగా చేస్తున్న కాల్పులకు భారత్ ధీటుగా జవాబిస్తోంది. భారత దళాలు విరుచుకుపడటంతో దిక్కుతోచని పాక్ మరో కొత్త పన్నాగానికి తెరలేపింది. తన దగ్గర ఉన్న హోవిట్జర్ తుపాకులకు అవసరమైన తూటాలను కొనుగోలుచేసేందుకు ఇటలీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఏకంగా 1 లక్ష గుళ్లకు ఆర్డర్ ఇవ్వడం గమనార్హం. 2017 నవంబరులో అమెరికాతో హోవిట్జర్‌లను కొనుగోలుచేసేందుకు భారత్ ముందుకువచ్చింది. ఈ ఒప్పందం విలువ దాదావు రూ. 5 వేల కోట్లు అని రక్షణ వర్గాలు తెలిపాయి. అయితే వీటిలో కొన్ని మాత్రమే భారత్‌కు చేరుకున్నాయి. అదే సమయంలో పాక్ మాత్రం 121 హోవిట్జర్‌లను ఇటలీ నుంచి దిగుమతి చేసుకుంది.

దాదావు లక్ష గుళ్ల సరఫరాకు పాక్ ఆర్డర్ ఇవ్వడంపై భారత నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి. ఇంత భారీ స్థాయిలో వీటిని దిగుమతి చేసుకొని ఎవరిపై ప్రయోగించేందుకు అన్న అంశాన్ని తెలుసుకునేందుకు యత్నిస్తున్నాయి. గత 15 సంవత్సరాల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ 2,936 సార్లు అతిక్రమించింది. సరిహద్దుల్లో జనావాసాలపై మోర్టార్లను ప్రయోగించడం, హోవిట్జర్లతో కాల్పులు జరపడపం పాక్‌దళాలకు నిత్య వ్యవహారంగా మారింది. వీటిని భారత దళాలు సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయి. భారత తిరుగు



కాల్పుల్లో పాక్ దళాలు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నాయి. జనవరి16న భారతదళాలు జరిపిన కాల్పుల్లో పాక్ సైనికులు ఐదుమంది చనిపోయారు. ఏడు బంకర్లు నేలమట్టమయ్యాయి.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తమ బ్రిగేడ్లను అప్రమత్తంగా ఉండామని పాక్‌సైనికాధికారులు ఆదేశించారు. దీంతో పాటు నియంత్రణరేఖ వెంబడి పాక్‌దళాల సంచారం పెరిగిందని భారత సైనికవర్గాలు తెలిపాయి. భారత్‌లోకి పాక్‌నుంచి చొరబాట్లను సాయుధదళాలు చాకచక్యంగా ఎదుర్కొంటున్నాయి. దీంతో పాక్ దళాలు మరిన్ని దాడులు చేసే అవకాశాలను కొట్టిపారేయలేమని భారత నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి.


పాక్ నుంచి వచ్చే సవాళ్లను ఎదుర్కొంటామని వారి కంటే మనం ఒక్క అడుగు ముందుగా ఉంటామని భారత సైన్యం ఉత్తరకమాండ్ ప్రకటించింది. పాక్ ఎలాంటి దుస్సాహసం చేసిన అందుకు తగిన మూల్యం అనుభవించక తప్పదని భారత దళాలు పాక్‌ను హెచ్చరించాయి.

గడ్డకట్టించే చలితో ఊటీలో స్తంభించిన జనజీవనం



న్యూఢిల్లీ: నీలగిరి జిల్లాలో చలి తీవ్రత రోజు రోజుకి పెరిగిపోతోంది. వేసవి విడిది కేంద్రమైన ఊటీ, కొడనాడు తదితర ప్రాంతాల్లో చలి తీవ్రతను తట్టుకోలేక స్థానికులు మధ్యాహ్నం 12 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. పగటి ఉష్ణోగ్రత గరిష్ఠంగా 18 డిగ్రీలు, కనిష్ఠంగా 4 డిగ్రీల సెల్షియస్‌గా నమోదవుతోంది. రెండజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రత 2 డిగ్రీలకు పడిపోయింది. తెల్లవారు జామున, రాత్ర వేళల్లో దట్టంగా మంచుకురుస్తోంది. దీంతో, జనజీవనం స్తంభించింది. పర్యాటకుల రాక కూడా గణనీయంగా తగ్గిపోయింది. సంక్రాంతి సెలవుల్లో రోజుకు 10 వేల మంది పర్యాటకులు ఊటీకి తరలివెళ్లిన నేపథ్యంలో, ఈ సంఖ్య శుక్ర, శనివారాల్లో 4 వేలకు తగ్గింది. మంటలు వేసుకుని చలి నుంచి ప్రజలు ఉపశమనం పొందారు. దీనిపై జిల్లా వాతావరణ శాఖ అధికారి మణివన్నన్ మాట్లాడుతూ. గజ తుఫాన్ ప్రభావానికి ఉత్తరాది నుంచి శీతల గాలులు వీస్తున్నాయని, మరో వైపు బంగాళాఖాతం నుంచి తేమ గాలులు వస్తున్నాయని, ఈ కారణాల వల్ల ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడి పోతుండడంతో జనం ఇంటి నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారని తెలిపారు. ముఖ్యంగా, వృాఎద్దులు, పిల్లలు చలితో అల్లాడిపోతున్నారని, గిరిజనులు చలి పెరగడంతో అవస్థలు పడుతున్నారని చెప్పారు. వారంలో పరిస్థితి మెరుగువుతుందని మణివన్నన్ తెలిపారు.

జాతీయ పాప్‌కార్న్ దినోత్సవం



హైదరాబాద్: ప్రపంచంలో రెండవ అతిపెద్ద మూవీ థియేటర్ సర్క్యూట్‌గా గుర్తింపు దక్కించుకున్న సినీపోలిస్ జాతీయ పాప్ కార్న్ దినోత్సవాన్ని నిర్వహించింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్‌లలోని సినీ ప్రేమికులను సినిపోలిస్ డిఎల్‌ఎఫ్ ప్లేస్, సాకేత్, సినిపోలిస్, అంథేరిల్లో రోజంతా నిర్వహించే వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానం పలికింది. వేడుకల్లో భాగంగా డాడా పాప్‌కార్న్, మమ్మీ పాప్‌కార్న్, లిటిల్ పాప్‌కార్న్ పాత్రలతో పాప్‌కార్న్ కుటుంబాన్ని సినిపోలిస్ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. సినిపోలిస్ ఉద్యోగులు ప్రత్యేకంగా రూపొందించిన అతిధి పాత్రలతో, నృత్య రూపకాలతో సినీ ప్రేమికులకు స్వాగం పలికి వారిని అబ్బురపరిచారు.

మార్కెట్లో హయర్ కొత్త ప్రొడక్టులు



న్యూఢిల్లీ: గృహోపయోగ ఉపకరణాలు, వినియోగదారుల ఎలక్ట్రానిక్స్‌లో విశ్వ వ్యాప్తంగా అగ్రస్థానంలో ఉంటూ, ప్రముఖ ఉపకరణాల విభాగంలో వరుసగా 10 ఏళ్ల నుంచి ప్రపంచ నం.1 బ్రాండ్ హయర్ తాజాగా అత్యంత పల్చని సైడ్‌బై సైడ్ రిఫ్రిజిరేటర్ హెచ్‌ఆర్‌ఎఫ్- 619 కెఎస్‌బ్లాక్ స్టీల్ ఎడిషన్ విడుదలను ప్రకటించింది. ఇది వంట గదులకు ఆకర్షణీయ రూపాన్ని అందించడమే కాకుండా, తన సౌందర్యంతో అప్‌స్కేల్ ఫీల్‌ను అందిస్తుంది. ఈ రిఫ్రిజిరేటర్ 655 మి.మీ.లోతును కలిగి ఉండగా, మెరుగుపరచిన ప్రత్యేకతలైన స్మూత్ టచ్ గ్లాస్ డిజిటల్ కంట్రోల్ ప్యానల్ . హాలిడే, స్మార్ట్ ఫంక్షన్ కలిగి ఉండడంతో వినియోగదారులు సెలవు రోజుల్లో బయట ఉన్నప్పుడు కూడా ఉష్ణోగ్రతలను సెటింగ్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని సంస్థ తెలిపింది.

లాస్య దృతలో వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్: లాస్య దృత, సెంటర్ ఫర్ ఫెర్‌ఫార్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్స్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ వేడుకలను రిథం-2019 పేరుతో సికింద్రాబాద్‌లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కర్నాటిక్, వీణ కార్యక్రమాలతో పాటుగా మోహినీయాట్టం ప్రదర్శనలను సుప్రసిద్ధ శాస్త్రీయ సంగీత ప్రేమికుల సమక్షంలోలో నిర్వహించారు. లాస్యదృతవిద్యార్థుల సంగీత, నృత్యాలతో గురుస్వామి కేంద్రం ఆహ్లాదకరంగా మారడమే కాకుండా ఆహుతుల మనసులను రంజింపజేసింది. కర్నాటక్ వోకల్‌ను సమర్పించిన విద్యార్థులలో ప్రేరణ, సురానా, టి. తేజస్ కుమార్, పీ. వేద సుధ తదితరులున్నారు.

మార్కెట్లో హిమాలయ న్యూ ప్రొడక్ట్స్



హైదరాబాద్: భారతదేశపు అగ్రగామి వెల్‌నెస్ కంపెనీ, హిమాలయ డ్రగ్‌కంపెనీ తన పూర్తి యాంటీ-హెయిర్ ఫాల్ శ్రేణిఉత్పత్తులను హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక ప్రయోగాత్మక కార్యక్రమంలో ప్రదర్శించింది. నాలుగు-దశల శిరోజసంరక్షణ విధానాలను అనుసరించడం ద్వారా ఆరోగ్యవంతమైన శిరోజాలను పొందవచ్చుని, కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు కంపెనీ ఇటీవల తాను ప్రారంభించినజాగతి హెల్తీ హెయిర్ కావాదా ద్వారావిశదీకరించింది. ప్రత్యేకంగారూపొందించిన నాలుగు ఉత్పత్తుల శ్రేణిలో హిమాలయ

మరో 10 రోజుల్లో అన్ని గృహాలకూ విద్యుత్



- 100 శాతం ఇళ్లకు కరెంట్ సరఫరా
- 2017లో ప్రారంభమైన 'సౌభాగ్య'
- పూర్తికానున్న ప్రధాన మంత్రి సహజ్ బిజ్లీ హర్ ఘర్ యోజన
- ఇప్పటివరకూ 2.44 కోట్ల గృహాలకు విద్యుత్
- మిగిలివున్న 3.58 లక్షల ఇళ్లు

న్యూఢిల్లీ: దేశంలో నూరుశాతం గృహాలకు విద్యుత్తు కనెక్షన్లు అందజేయాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ఈ నెలాఖరకు పూర్తికానుంది. ఈ దిశగా ప్రభుత్వం చాలా వేగంగా అడుగులు వేస్తోంది. రూ.16,320 కోట్లతో మొత్తం 2.48 కోట్ల ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వాలన్న లక్ష్యంతో సెప్టెంబర్ 2017లో సౌభాగ్య (ప్రధాన మంత్రి సహజ్ బిజ్లీ హర్ ఘర్ యోజన) పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటి వరకు ఈ పథకం కింద 2.44 కోట్ల గృహాలకు విద్యుత్తు కనెన్షన్లు కల్పించారు. రోజుకు 30,000 కనెక్షన్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెలాఖరకు లక్ష్యం నెరవేరనుందని అధికారులు చెబుతున్నారు.

దేశంలోని అన్ని గృహాలకు విద్యుత్తు కనెక్షన్లు కల్పించాలని ప్రస్తుత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. దీనిని 2018 డిసెంబర్ నాటికే పూర్తి చేయాల్సి ఉంది. కానీ విద్యుత్తు శాఖ మంత్రి ఆర్.కె.సింగ్ దీనిపై సమీక్ష నిర్వహించి లక్ష్యాన్ని 2019 మార్చి 31కు పొడిగించారు. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల, మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పనుల్లో జాప్యం జరుగుతోంది. మొత్తం నాలుగు రాష్ట్రాల్లో దాదావు 3.58లక్షల ఇళ్లకు విద్యుత్తును అందజేయాల్సి ఉంది. వీటిల్లో అసోం(1,63,016), రాజస్థాన్ (88,219), మేఘాలయ(88,317), ఛత్తీస్‌గడ్(20,293) ఉన్నాయి.

ట్రావెల్ డాక్యుమెంట్‌గా చెల్లుబాటు కానున్న ఆధార్

న్యూఢిల్లీ : నేపాల్, భూటాన్‌లు సందర్శించేందుకు ఇకపై 15 సంవత్సరాల లోపు, 65 ఏళ్లు పైబడిన భారతీయులు తమ ఆధార్ కార్డులను ట్రావెల్ డాక్యుమెంట్‌గా చూపవచ్చని హోంమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ స్పష్టం చేసింది. ఇతర వయో వర్గాల్లో ఉన్న భారతీయులు ఈ రెండు దేశాల్లో ఆధార్ కార్డును ఉపయోగించలేరని పేర్కొంది. పొరుగు దేశాలైన నేపాల్, భూటాన్‌లో వీసాలు లేకుండా సరైన పాస్‌పోర్ట్‌తో భారతీయులు అడుగుపెట్టవచ్చు. పాస్‌పోర్ట్‌తో పాటు ఎన్నికల కమిషన్ జారీ చేసే ఫోటో గుర్తింపు కార్డు లేదా భారత ప్రభుత్వం జారీ చేసే గుర్తింపు కార్డులతో ఆయా దేశాల్లో భారతీయులు ప్రయాణించవచ్చు. గతంలో 65 ఏళ్లుపైబడిన వారు, 15 సంవత్సరాలలోపు వారు తమ గుర్తింపు కార్డుగా పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, సీజీహెచ్‌ఎస్ కార్డు, రేషన్ కార్డులను చూపుతుండగా, తాజాగా ఆధార్ కార్డును ఈ జాబితాలో చేర్చారు. భారత్, నేపాల్ మధ్య ప్రయాణించేందుకు ఖట్మండులో భారత రాయబార కార్యాలయం జారీ చేసే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ సరిపోదని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సర్టిఫికెట్ నేపాల్ నుంచి భారత్‌కు తిరిగివచ్చే ఒక ప్రయాణానికే చెల్లుబాటవుతుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇక 15 నుంచి 18 సంవత్సరాల లోపు టీనేజర్లు భారత్, నేపాల్‌ల మధ్య ప్రయాణించేందుకు స్కూల్ ప్రిన్సిపాల్ ఇచ్చే నిర్దేశిత రూపంలో జారీ చేసిన గుర్తింపు కార్డును కలిగిఉండాలని వెల్లడించాయి.

ఎల్లకాలం అక్కడే ఉండలేవు

- విజయ్ మాల్యాపై ముంబై న్యాయమూర్తి
- రాజకీయ కక్ష సాధింపు చర్యలుంటాయంటున్న మాల్యా
- ఇంకెంతో కాలం బ్రిటన్‌లో ఉండలేరు
- ఆర్థిక నేరగాడేనన్న ముంబై ప్రత్యేక కోర్టు



ముంబై: తాను ఇండియాకు వెళితే, రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఉంటాయని చెబుతూ, ఎల్లకాలమూ బ్రిటన్ లోనే ఉండాలంటే కుదరదని, మాల్యా ఇంకెంతో కాలం అక్కడ ఉండలేరని ముంబై ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎంఎస్ అజ్మి వ్యాఖ్యానించారు. మాల్యాను ఆర్థిక నేరగాడిగా ప్రకటించే ఆర్డర్ ను చదివిన ఆయన, తానేదో చట్టానికి కట్టుబడిన వాడినన్నట్టు మాల్యా ప్రవర్తిస్తున్నారని అన్నారు.

రాజకీయ నేతలు తనను జైల్లో పెట్టి ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తున్నారని, ఇండియాలో తనకు న్యాయం జరగదని, అందుకే తాను స్వదేశానికి వెళ్లేందుకు నిరాకరిస్తున్నానని మాల్యా చెబుతున్న సంగతి తెలిసిందే. కొత్తగా మారిన చట్టం ప్రకారం, మాల్యాను ఆర్థిక నేరగాడిగా ప్రకటించాలని కోరుతూ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ పిటిషన్ దాఖలు చేయగా, విచారించిన కోర్టు ఆ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

అంతకుముందు మాల్యా తరవున వాదనలు వినిపిస్తూ, మార్చి 2016లో తన క్లయింట్ ఓ సమావేశం నిమిత్తం విదేశాలకు వెళ్లారేతప్ప, రహస్యంగా, చట్ట విరుద్ధంగా వెళ్లలేదని, అప్పటికి ఆయనపై అరెస్ట్ వారెంట్ ఏమీ లేదని గుర్తు చేశారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, చట్టాన్ని గౌరవించే వ్యక్తే అయితే, ఇంతకాలం ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

యూపీకి లక్ష కోట్ల ఆదాయం



- కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు
- రూ. 1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరనుందని సీఐఐ అంచనా
- 6 లక్షల మందికి పైగా ఉపాధి
- పలు దేశాల నుంచి వస్తున్న విదేశీ టూరిస్టులు

న్యూఢిల్లీ: జనవరి 15వ తేదీన మకర సంక్రాంతి సందర్భంగా ప్రారంభమైన కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ మహా వేడుక ద్వారా ఉత్తరప్రదేశ్‌కు రూ. 1.2 లక్షల కోట్ల మేర ఆదాయం సమకూరనుందని సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) అంచనా వేసింది. ఇది పూర్తిగా మతపరమైన వేడుక అయినప్పటికీ... మతంతో సంబంధం లేకుండా వివిధ రంగాల్లోని ఆరు లక్షల మందికి పైగా ఉపాధిని కల్పిస్తోందని తెలిపింది. ఆతిథ్య రంగంలో రెండున్నర లక్షల మందికి, ఎకో టూరిజం, మెడికల్ టూరిజంలో 85 వేల మందికి, ఎయిర్ లైన్స్, ఎయిర్ పోర్ట్స్ లో లక్షన్నర మందికి ఉపాధి కల్పిస్తోందని వెల్లడించింది. వీటితో పాటు ట్యాక్సీ డ్రైవర్లు, టూర్ గైడ్స్, వాలంటీర్లు తదితర మరో 55 వేల మందికి ఉపాధి లభించిందని సీఐఐ తెలిపింది. ఈ భారీ ఆదాయం ద్వారా ఉత్తరప్రదేశ్ తో పాటు ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కూడా లబ్ధి పొందనున్నాయని చెప్పింది. మరోవైవు, కుంభమేళాకు సింగపూర్, న్యూజిలాండ్, మారిషస్, మలేషియా, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వేల నుంచి కూడా విదేశీ టూరిస్టులు విచ్చేస్తున్నారు.


హైబ్రీడ్ ఎలక్ట్రికల్ వెహికిల్‌ను ఆవిష్కరించిన టయోటా

న్యూఢిల్లీ: ప్రముఖ కార్ల ఉత్పాదక సంస్థ టయోటా కిర్లోస్కర్ కామ్రి హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికిల్‌ను ఆవిష్కరించింది. అత్యాధుని సౌకర్యాలతో రూపొందించిన సెల్ఫ్ చార్జింగ్ ఎలక్ట్రికల్ వెహికిల్ ఇది. దీనిలో నూతనంగా డెవలప్ చేసిన డైనమిక్ ఇంజిన్, ఫోర్త్ జనరేషన్ టయోటా హైబ్రిడ్ సిస్టం మొదలైనవి పొందుపరచడంతో వాహనం అత్యంత సామర్థ్యాన్ని సమకూర్చుకుంది. దీనిలో వాహనదారుని రక్షణ కోసం 9 ఎస్‌ఆర్‌ఎస్ ఎయిర్ బ్యాగ్స్‌ను అమర్చారు. మూడు రంగులలో ఈ కారు లభ్యం కానుంది. దీని ఎక్స్‌షోరూం ధర రూ. 36,95,000 అని సంస్థ పేర్కొంది. అలాగే ఎల్‌ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్స్, ఎల్‌ఈడీ డే టైమ్ రన్నింగ్ ల్యాంప్స్, ఫాలోమీ హోమ్ ఫంక్షన్, ఫ్రంట్ ఎల్‌ఈడీ ఫాగ్ ల్యాంప్స్ మొదలైనవి అమర్చారు.





జీ-డి6 నుంచి నికోను వైదొలగాలని కోరిన రిలయన్స్



న్యూఢిల్లీ: ప్రముఖ రిలయన్స్ ఇండస్ట్రీస్ తన కేజీ-డీ6 గ్యాస్ బ్లాక్‌లో భాగస్వామిగా ఉన్న నికో రిసోర్సెస్‌ను వైదొలగాలని కోరింది. ఈ ప్రాజెక్టు అభివృద్ధి అయిన ఖర్చులో నికో తన వంతు వాటాను చెల్లించడంలో విఫలమైంది. ఈ నేపధ్యంలోనే రిలయన్స్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే కెనడాకు చెందిన ఈ కంపెనీ ఈ ఉదంతంలో కోర్టునుంచి మధ్యంతర ఉత్తర్వులు పొందే ప్రయత్నం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ తీరంవెంబడి బంగాళాఖాతం సమీపంలో గల ఈ గ్యాస్ బ్లాకలో నికో రిసోర్సెస్ 10 శాతం వాటాను కలిగివుంది. ఈ భాగస్వామ్య వాటాను కాపాడుకునే యత్నంలో ఆ కంపెనీ విజయవంతం కాలేకపోయింది. అదే విధంగాఈ ప్రాజెక్టు అభివృద్ధిలో తన వంతు వాటాను కూడా చెల్లించలేకపోయింది. ఈ నేపధ్యంలోనే రిలయన్స్ ఈ ప్రాజెక్టు నుంచి వైదొలగాలని కోరుతూ నికో రిసోర్సెస్ కంపెనీకి నోటీసు జారీ చేసింది.

టాప్-10 కంపెనీల్లో 6 కంపెనీల ముందంజ



న్యూఢిల్లీ: సెన్సెక్స్‌లో ని టాప్- 10 కంపెనీల్లో ఆరు కంపెనీలు మార్కెట్ క్యాప్‌లో గత వారంలో రూ. 1,08274.79 కోట్ల రూపాయల పెట్టుబడులను సమకూర్చుకున్నాయి. వీటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ మంచి ప్రతిఫలాలను అందుకుంది. అలాగే టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంకులు కూడా మార్కెట్ క్యాప్‌లో అభివృద్ధిని చవిచూశాయి. గతంతో పోలిస్తే హిందుస్తాన్ యూనీలీవర్, ఐటీసీ, ఎస్‌బీఐ, ఐసీఐసీఐసీఐ మొదలైన సంస్థలు మార్కెట్ క్యాప్‌లో అభివృద్ధి క్షీణించింది. ఈ వారంలో రియయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ. 53,918.87 కోట్ల మేరకు పెరిగి రూ. 7,49,829 కోట్ల రూపాయలకు చేరుకుంది.

ఆడి క్వాట్రో కప్‌ను ప్రకటించిన ఆడి



భువనేశ్వర్: ప్రపంచంలోనే భారీ గోల్ఫ్ టోర్నమెంట్ సిరీస్ అయిన ఆడి క్వాట్రో కప్ ఇండియన్ ఎడిషన్ 12వ సీజన్ భువనేశ్వర్‌లోని గోల్ఫ్‌క్లబ్‌లో ప్రారంభమైంది. ఈ ఆడి క్వాట్రో కప్‌లో మొత్తం 750 మంది గోల్ఫర్లు పాల్గొననున్నారు. ఇది కార్పొరేట్ గోల్ఫ్ ఈవెంట్. దీనిలో దేశంలోని ప్రముఖ పట్టణాలకు చెందిన గోల్ఫర్లు పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆడి ఇండియా హెడ్ రాహిల్ అన్సారీ మాట్లాడుతూ ఆడి కంపెనీ ప్రతినిత్యం వినియోగదారుల సంతృప్తి కోసం పరితపిస్తుంటుంది. ఆడి క్వాట్రో కప్ అనేది ఆడి ఫ్యాన్స్‌ను వినియోగదారులకు కలిపే వేదకలాంటిది. రెండు దశాబ్ధాలుగా ఆడి ఇటువంటి పోటీలను నిర్వహిస్తోందని తెలిపారు.

హైదరాబాద్‌కు జాగ్వర్ ఎక్స్ ఇ ప్రదర్శన



హైదరాబాద్: హైదరాబాద్‌లో ది ఆర్ట్ ఆఫ్ పర్‌ఫార్మన్స్ టూర్ ను విజయవంతంగా ప్రారంభించిన తరువాత విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై, అహ్మదఃబాద్, జైపూర్, ఢిల్లీ, చండీగఢ్, రాయ్‌పూర్, నాగపూర్, ఇండోర్, కోల్‌కతా, కోయంబత్తూర్, కొచి, బెంగళూరుల మీదుగా ఉద్వేగభరిత డ్రైవ్ అనుభూతి అందించే ఈ కార్యక్రమాన్ని తిరిగి హైదరాబాద్‌కు తీసుకువచ్చింది జాగ్వర్. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ది ఆర్ట్ ఆఫ్ పర్‌ఫార్మన్స్ టూర్ భారతదేశవ్యాప్తంగా ఉద్వేగభరిత డ్రైవ్ అనుభూతిని పొందేందుకు వీలుకల్పించే కార్యక్రమం ఇది. జాగ్వర్ కార్ల తిరుగులేని పనితీరును ప్రదర్శించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిన సిరీస్ ది ఆర్ట్ ఆఫ్ పర్‌ఫార్మన్స్ టూర్. స్పీడ్ రన్, స్లాలామ్ ఎక్సర్‌సైజ్, లేన్ ఛేంజ్, బ్రేక్ టెస్ట్ అనే మూడు ట్రాక్ కార్యకలాపాలు ప్రతీ జాగ్వర్ కారు అందించే తిరుగులేని ఆకర్షణీయ రూపురేఖలను, రెస్పాన్సివ్‌నెస్‌ను చాటిచెబుతాయి.

ఆసక్తికరంగా పాథ్ ఆఫ్ ఎ పయనీర్




హైదరాబాద్: చిన్నారులపై లైంగిక వేధింపులను నిరోధించడం లక్ష్యంగా రూపుదిద్దుకున్న సోషల్ ఇన్నోవేషన్ కార్యక్రమం ప్రోగ్రామ్ ఫర్ ప్రైమరీ ప్రివెన్షన్ ఆఫ్ సెక్స్‌వల్ వయొలెన్స్ (పీపీపీఎస్‌వీ) డాక్యుమెంటరీ ప్రివ్యూను రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ (ఆర్‌ఐ డిస్ట్రిక్ట్ 3150) అందించింది. కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ (పుణె), బెర్లిన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్సాలజీ (ఛారిటీ), బాయర్ గ్రూప్ ఇండియా సంయుక్త ప్రయత్నమిది. నాన్ అఫెండింగ్ పెడోఫైల్స్ (చిన్నారులతో లైంగిక చర్యలు చేయడం / ఆ చిత్రాలు చూడాలన్న కోరిక ఉన్నప్పటికీ, నేరపూరితచర్యలకు పాల్పడనటువంటి వారు) కు చికిత్స అందించడం ద్వారా నిరోధించడం పీపీపీఎస్‌వీ ప్రాజెక్ట్ ఆశయం. శనివారం నాడు ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈ సినిమాను ప్రదర్శించారు.

చూడాల్సింది ఆమెలోని ధైర్యాన్ని... సమయాన్ని కాదు

చెన్నై : గ్రేడ్-2 కానిస్టేబుల్ నియామకాల కోసం నిర్వహించిన పరుగులో నిర్దేశిత సమయం కంటే 30 సెకన్లు అదనంగా తీసుకున్నందుకు ఓ గర్భిణికి ఉద్యోగం నిరాకరించారు. దీంతో ఆమె మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. కేసును విచారించిన న్యాయస్థానం ఆమెకు ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించింది. ఆమె గర్భిణి అని, కాబట్టి సమయాన్ని లెక్కలోకి తీసుకోకుండా, ఆమెలోని ధైర్యాన్ని మాత్రమే చూడాలని తీర్పులో పేర్కొంది. మదురైకి చెందిన ఆర్. దేవిక అనే వివాహిత కానిస్టేబుల్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన 100 మీటర్ల పరుగును 17:50 సెకన్లలో పూర్తి చేయాల్సి ఉండగా, ఆమె 30 సెకన్లు అదనంగా తీసుకున్నారు. దీనితో ఫిజికల్ ఫిట్‌నెస్‌లో ఫెయిల్ అయినట్టు అధికారులు ప్రకటించారు. తనను ఫెయిల్ అయినట్టు ప్రకటించడంతో దేవిక మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన జస్టిస్ ఎస్. విమల ఆమె గర్భవతి అని, గర్భవిచ్ఛిత్తి జరిగే ప్రమాదం ఉందని తెలిసినా ఆమె పరుగులో పాల్గొన్నారని పేర్కొంది. ఇక్కడ చూడాల్సింది ఆమెలోని ధైర్యాన్ని తప్పితే సమయాన్ని కాదని తేల్చి చెప్పారు. ఆమెకు ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించారు. గ్రేడ్-2 కానిస్టేబుల్ పోస్టు కానీ, లేదంటే గ్రేడ్-2 జైలు వార్డెన్ పోస్టు కానీ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, 2018 అక్టోబర్ 31 నుంచి అటెండెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వాలని ఆదేశించారు.

వైసీపీకి వంగవీటి రాధా రాజీనామా

• ఫలించని బొత్స రాయబారం • జనసేనలోకి వెళ్లనున్నారా ? • నేను ఎవరిపై ఆధారపడేవాడిని కాను : వంగవీటి రాధా



విజయవాడ, మేజర్‌న్యూస్:ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వైసీపీకి ఝలక్‌లు మొదలవుతున్నాయి. కృష్ణ జిల్లాకు చెందిన వైసీపీ కీలక నేత వంగవీటి రాధాకృష్ణ ఆ పార్టీకి రాజీనామా చేశారు. గత కొద్దిరోజులుగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్న ఆయన ఆదివారం సాయంత్రం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించేశారు. తన రాజీనామా లేఖను వైసీపీ అధినేత జగన్‌కు పంపించారు. ఇదిలావుంటే ఆదివారంనాడు సాయంత్రం వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ పార్టీ మారొద్దని అధిష్టానం టికెట్ విషయంలో న్యాయం చేస్తుందని సుమారు అరగంటకు పైగా రాయబారం నడిపారు. అయితే ఈ భేటీ అయిన అరగంటకే రాధా రాజీనామా చేయడం గమనార్హం. రాధా ఏ పార్టీలో చేరతారనే విషయంపై ఇంత వరకూ స్పష్టత రాలేదు. కానీ జనసేనలోకి ఆయన వెళ్లే అవకాశముందని ప్రచారం సాగుతోంది.

టిక్కెటు చిచ్చు...?

పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలుసుకుని అలెర్టయిన వైసీపీ అధిష్టానం రాధాతో మంతనాలు ప్రారంభించింది. ఆదివారం సాయంత్రం వైసీపీ సీనియర్ బొత్స సత్యనారాయణ.. వంగవీటి రాధాతో భేటీ అయ్యారు. సుమారు అరగంటకు పైగా టికెట్‌తో పాటు పలువిషయాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. పార్టీలో క్రియాశీలకంగా ఉండాలని రాధాను బొత్స కోరినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో తాను తూర్పునుంచి పోటీ చేయనని తేల్చిచెప్పారని సమాచారం. రాధా రాజీనామా చేస్తున్నట్లు వచ్చిన వార్తలన్నీ అవాస్తమేనని వైసీపీ వర్గాలు చెబుతూ వచ్చాయి. ఇదిలావుంటే విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ బాధ్యతలను వైసీపీ అధ్యక్షుడు జగన్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుకు అప్పగించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైనా రాధాకృష్ణ పార్టీ నిర్ణయంపై గతంలోనే నిరసన వ్యక్తం చేశారు. రాధాకృష్ణకు సన్నిహితంగా ఉండే గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానితో పాటు, పలువురు వైసీపీ నేతలు బుజ్జగించడంతో రాధాకృష్ణ కొంతకాలం మౌనంగా ఉన్నారు. దీంతో తీవ్ర అసంతృప్తికి లోనైన రాధా పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆఖరికి వైఎస్ జగన్ పాదయాత్ర ముగింపునకు ఇచ్ఛాపురానికి కూడా వెళ్లలేదు. దీంతో అప్పట్లో ఆయన వైసీపీని వీడి జనసేన కండువా కప్పుకుంటారని కూడా పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో మళ్లీ సెంట్రల్ టిక్కెట్ వ్యవహారం తెరపైకి వచ్చింది. వైసీపీ అధిష్టానం రాధాకృష్ణను మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలపాలని భావిస్తున్నట్లు సమాచారం. కానీ రాధాకృష్ణ తనకు సెంట్రల్ టిక్కెట్ ఇవ్వాల్సిందేనని గట్టిగా పట్టుబట్టారు. అధిష్టానం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడం చివరికి రాధాకృష్ణ వైసీపీని వీడారు.


రాజీనామా లేఖలో రాధా ఇలా అన్నారు...

పేద ప్రజల స్ఫూర్తి, ఆకాంక్షలకు అనుగుణంగానే నా ప్రయాణం. ప్రజల ఆశయాలను కొనసాగించే దిశలో ప్రయాణం సాగించాలన్నదే నా ఆకాంక్ష. సీఎం కావాలన్న మీ కాంక్ష నెరవేరాలంటే వైసీపీలో అందరికీ ఆంక్షలు విధించడం తప్పనిసరి. నా ఆకాంక్ష నెరవేరాలంటే ఆంక్షలు లేని ప్రజా ప్రయాణం తప్పనిసరి అని రాధాకృష్ణ వైసీపీ అధినేత జగన్‌కు రాసిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

నేను ఎవరిపై ఆధారపడను–వంగవీటి రాధా

తన కార్యాచరణ రెండు రోజుల్లో వెల్లడిస్తానని వంగవీటి రాధా తెలిపారు. రాజీనామాకు కారణాలేంటన్నదానిపై స్పష్టత ఇస్తానన్నారు. ఈ రెండు రోజులు సహకరించాలని కోరారు. తనది ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే మనస్తత్వం కాదన్నారు. వైసీపీలో తన ఆకాంక్షలు నెరవేరడం లేదని, ఆకాంక్షలు నెరవేరాలంటే ఎలాంటి ఆంక్షలులేని ప్రజా ప్రయాణం తనకు అవసరమని చెప్పారు. తన తండ్రి వంగవీటి రంగా ఆశయాన్ని కొనసాగించేందుకు ప్రజా ప్రయాణం కొనసాగించాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. ఆంక్షలు ఎక్కువగా ఉండటం వల్లే వైసీపీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే మనస్తత్వం తనది కాదని ఆయన చెప్పారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని వైసీపీ అధినేత జగన్ ను కోరుతున్నానని తెలిపారు.

చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుంది



రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో: వైసీపీ ప్రకటించిన నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. వైసీపీ తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం బూత్ కమిటీ సమావేశంలో వైవీ సుబ్బారెడ్డి తోపాటు తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ పాల్గొన్నారు. చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే వైసీపీ ప్రకటించిన పథకాలను ఆయన కాపీ కొడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు వందల హామీలల్లో ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ చేసే కుటిల యత్నాలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొని వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన వైసీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రత్యేక హోదా సాధన సమితి సంచలన నిర్ణయం

ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్



విజయవాడ,సూర్యబ్యూరో: ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి కేంద్రప్రభుత్వంపై పోరాడేందుకు సిద్ధమైంది. ప్రధాని మోదీ ఏపీ పర్యటనలో నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించింది. రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి నాయకులు.. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మోదీ రాష్ట్రానికి వచ్చే సమయంలో ఖాళీకుండల ప్రదర్శనతో పాటు ఓటాన్ అకౌంట్ రోజు బంద్, విద్యార్థులతో గుంటూరు, విజయవాడలో భారీ ర్యాలీ, నాగార్జున యూనివర్సిటీ ఎదుట భారీ బహిరంగ సభ, రాష్ట్ర సరిహద్దుల ముట్టడి, రైల్‌రోకో చేయాలని ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ ఇంటికి చేరుకున్న అమిత్ షా



న్యూఢిల్లీ : స్వైన్ ఫ్లూ బారినపడి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఆదివారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి చేరుకున్నారు. ఈ విషయాన్ని బీజేపీ ప్రతినిధి అనిల్ బలుని తెలిపారు. మీ అందరి ఆదరాభిమానాలతో త్వరలోనే కోలుకుంటానని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తానని ఆసుపత్రిలో ఉండగా షా అభిమానుల కోసం ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. అనారోగ్యం వల్ల ఇటీవల కడపలో జరిగిన పార్టీ సమ్మేళన్‌లో కూడా షా పాల్గొనలేకపోయారు. ఆయన బదులు కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వచ్చి వెళ్లారు.

జల్లికట్టులో గిన్నిస్ రికార్డు



పుదుక్కోట్టై : రంకెలేస్తూ పరుగులు తీసే ఎద్దులు... వాటిని అదుపు చేసి మగాడిననిపించుకోవాలని ఉర్రూతలూగే యువత... సంక్రాంతి సీజన్‌లో తమిళనాడులో గ్రామ గ్రామాన కనిపించే జల్లికట్టు. ఇప్పుడు ఈ జల్లికట్టు గిన్నిస్ రికార్డు సాధించింది. మొత్తం 2,500 ఎద్దులను ఒక్కొక్కటిగా వదులుతుంటే, వాటిని అదుపు చేసేందుకు 3 వేల మంది యువకులు ప్రయత్నిం చారు. పుదుక్కోట్టై జిల్లా విరాళిమలైలో జరిగిన ఈ జల్లికట్టు పోటీలను తమిళనాడు ముఖ్యమంత్రి ఎడప్పాడి కె పళనిస్వామి స్వయంగా ప్రారంభించారు. పోటీలను పరిశీలించేందుకు హాజరైన గిన్నిస్ రికార్డు ప్రతినిధులు ఇంత పెద్ద స్థాయిలో మరెక్కడా పోటీలు జరగలేదని వ్యాఖ్యానించారు.

అతిపెద్ద జల్లికట్టులో విషాదం

చెన్నై : గిన్నిస్ బుక్ రికార్డు కోసం తమిళనాడులో అధికారులు ఏర్పాటు చేసిన అతిపెద్ద జల్లికట్టులో విషాదం చోటు చేసుకుంది. పుదుక్కోట్టై జిల్లా విరాళీమలైలో జల్లికట్టులో ఎద్దు కుమ్మేయడంతో పుదుక్కోటైకి చెందిన రాము అనే వ్యక్తి మృతి చెందారు. విరాళీమలైలో సీఎం పళనిస్వామి ఆదివారం జల్లికట్టు పోటీలను ప్రారంభించారు. దీనిలో 2500 ఎద్దులతో పాటు 3 వేల మంది యువకులు పాల్గొన్నారు.

బెంగళూరు రిసార్టులో ఘర్షణ

- **ఎమ్మెల్యే తలపై బాటిల్‌తో కొట్టిన మరో ఎమ్మెల్యే**
- **కర్నాటకలో ఆపరేషన్ లోటస్**
- **ఎమ్మెల్యేలను రిసార్టుకు తరలించిన కాంగ్రెస్**
- **ఆనంద్ సింగ్ తలపై బాటిల్‌తో కొట్టిన జేఎన్ గణేష్**

బెంగళూరు : కర్నాటకలో మళ్లీ రిసార్టు రాజకీయాలు మొదలయ్యాయి. తమ ఎమ్మెల్యేలను లాక్కుని, సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చేందుకు భారతీయ జనతా పార్టీ యత్నిస్తుండడంతో బెంగళూరులోని ఈగిల్టన్ రిసార్టుకు తమ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ తరలించింది. ఈ నేపథ్యంలో, రిసార్టులో కొందరు ఎమ్మెల్యేల మధ్య శనివారం ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే ఆనంద్ సింగ్ తలపై మరో ఎమ్మెల్యే జేఎన్ గణేష్ ఓ బాటిల్‌తో కొట్టారు. గాయపడ్డ ఆనంద్ సింగ్‌ను ఆసుపత్రికి తరలించారు. ఆయన చికిత్స పొందుతున్న అపోలో ఆసుపత్రికి ఆదివారం ఉదయం కాంగ్రెస్ నేతలు క్యూ కట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రఘునాథ్ మీడియాతో మాట్లాడుతూ, తాము లోపలకు వెళ్లేందుకు అనుమతించడం లేదని చెప్పారు. మరో వైపు, ఎమ్మెల్యేల మధ్య ఘర్షణ జరిగిందనే వార్తల్లో నిజం లేదని మంత్రి డీకే శివకుమార్ తెలిపారు. ఇంకో వైపు కాంగ్రెస్ తీరుపై భారతీయ జనతా పార్టీ నేతలు విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత పరిస్థితులు ఎంతగా దిగజారిపోయాయో చెప్పేందుకు ఇంత కన్నా రుజువు మరేమి కావాలని వారు ప్రశ్నించారు. ఈగిల్టన్ ఘర్షణలో ఒక ఎమ్మెల్యే ఆసుపత్రిపాలయ్యారని, అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీపై కాంగ్రెస్ ఎంత కాలం ఆరోపణలు చేస్తుందని అన్నారు.

దీనిపై డీకే శివకుమార్ స్పందిస్తూ, అసత్య వార్తలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ఎమ్మెల్యేలంతా ఐకమత్యంగా, కలిసి మెలసి ఉన్నారని చెప్పారు. ఈగిల్టన్ రిసార్టుకు 76 మంది ఎమ్మెల్యేలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరలించింది.



పారిశ్రామిక విప్లవం హోదాతోనే సాధ్యం



కడప,మేజర్‌న్యూస్: పారిశ్రామిక విప్లవం రావాలంటే ప్రత్యేక హోదా తోనే సాధ్యమని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రాయ చోటిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా అనేక ఉద్యమాలతో ప్రత్యేక హోదా అంశా న్ని సజీవంగా ఉంచామన్నారు. చివరి అస్త్రంగా తమ పార్టీ ఎంపీలతో కూడా రాజీనామా చేయించామని తెలి పారు. విభజన హామీలతో పాటు నదుల అనుసంధానమైన దొమ్మగూ డెం, బ్రహ్మంసాగర్, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలిగోండ వంటి ప్రాజెక్టులకు జాతీయ హోదా తీసుకో రావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ ప్రత్యేక హోదా కోసం తెలంగాణ ఎంపీలు సహకరిస్తామంటున్నారని, మొత్తం 42 ఎంపీలతో కలిసి పోరాడితేనే తెలుగు రాష్ట్రాలకు ప్రయోజనం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరమని తెలిసినా టీడీపీ, కాంగ్రెస్‌లు ఏనాడు అడిగింది లేదని, బీజేపీ ఇచ్చింది లేదన్నారు. సరిగ్గా ఎన్నికల ముందు హోదా కావాలంటూ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని చంద్రబాబు నాయుడు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఘాటుగా విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి


అది అస్థిర కూటమి



మోడీ డైలాగ్‌తో మార్మోగిన మ్యూజియం : నేషనల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ సినిమా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ అన్న డైలాగ్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ముంబయిలో శనివారం ఈ మ్యూజియాన్ని మోడీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగిస్తూ జోష్ ఎలా ఉంది అని అడిగారు. ఇటీవల విడుదలై బ్లాక్ బస్టర్ విజయం అందుకున్న 'ఉరీ: ది సర్జికల్ స్ట్రయిక్స్' సినిమాలోని డైలాగ్ అది. ఓ మేజర్ మరో జవానును జోష్ ఎలా ఉంది అని అడుగుతారు. ఇందుకు సదరు జవాను హై సర్ అని సమాధానమిస్తారు. మోడీ ఆ డైలాగ్ చెప్పగానే కార్యక్రమానికి వచ్చిన సినీ ప్రముఖుల చప్పట్లతో మ్యూజియం మార్మోగిపోయింది. మోడీ డైలాగ్ విని ఆమిర్ ఖాన్ హై సర్ అని సమాధానం ఇచ్చారు. మోడీ ఆ డైలాగ్ చెబుతున్నప్పుడు రికార్డ్ అయిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. మ్యూజియం ఆవిష్కరణ కార్యక్రమానికి సినీ ప్రముఖులు మనోజ్ కుమార్, ఆమిర్ ఖాన్, కంగనా రనౌత్, కరణ్ జోహార్, రోహిత్ శెట్టి, కంగనా రనౌత్, ఆనంద్ ఎల్ రాయ్, పూనమ్ ధిల్లాన్, బోనీ కపూర్ తదితరులు హాజరయ్యారు.

మొదటి పేజీ తరువాయి

గతం కంటే మిన్న



అవలంభించిన అన్ని విధానాలను ప్రజలు గత నాలుగున్నర సంవత్సరాలు పరిశీలించారు. అనంతరం మాత్రమే ప్రజలు తిరిగి అఖండ మెజార్టీ ఇచ్చి ఈ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించారన్నారు. ఇంత విశ్వాస్వాన్ని తమ మీద ఉంచినందుకు శిరస్సు వచ్చి నమస్కరిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. గవర్నర్ ప్రసంగం పబ్లిక్ మీటింగ్‌లో కేసీఆర్ ప్రసంగం లాగా ఉందని కొంతమంది అన్నారు. వారి రాజకీయ పరిజ్ఞానానికి జాలిపడటం తప్ప చేయగలిగింది ఏమి లేదన్నారు. కేసీఆర్ ప్రసంగాన్ని ఆమోదించి, ఏ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించినరో, ఆ పార్టీ మేనిఫెస్టో, అదే పాలసీ గవర్నర్ ప్రసంగంలో ఉంటదని సీఎం పేర్కొన్నారు.

రాష్ట్ర పభ్రుత్వం మొదటి ప్రాధాన్యత ఇరిగేషన్‌పైనేనని, రానున్న మూడేళ్లలో ఒక కోటి 25 లక్షల ఎకరాలకు నీరందించబోతున్నామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై ఇప్పటివరకు రూ.99 వేల కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రూ.లక్షా 17 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నాం. మనకు కేటాయించిన నీటి వాటాను సంపూర్ణంగా వినియోగించుకునేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. కౌలు రైతుల సంక్షేమాన్ని చూనే బాధ్యత భూ యజమానులే తీసుకోవాలని సీఎం కేసీఆర్ తెలిపారు. మా రెండో ప్రాధాన్యం రోడ్లు..కొత్తగా ఏర్పడిన అన్ని గ్రామపంచాయతీలకు బీటీ రోడ్లు వేస్తమని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. పాత రోడ్లు అద్దాల్లాగా తీర్చిదిద్దేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మేము ప్రకటించిన అన్ని హామీలు అమలు చేస్తం. నిరుద్యోగ భృతిని క్షుణ్ణంగా అధ్యయనం చేసి..ఎలాంటి లోటుపాట్లు లేకుండా అమలు చేస్తాం. శాంతిభద్రతలు అద్భుతంగా అమలు కావడం మాకు గర్వకారణం. పోలీస్ కమాండ్ కంట్రోల్ అన్ని విభాగాలను సమన్వయం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు 24వేల కోట్ల నిదులు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసింది. కానీ కేంద్రం మనకు రూ.24 కూడా ఇవ్వలేదని సీఎం కేసీఆర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో తెలంగాణ సమకూర్చుకునే ఆదాయం, పెట్టే ఖర్చు రూ.10 లక్షల కోట్లపైనే ఉంటది. ఈ ఐదేళ్లలో రూ.2 లక్షల 40 వేల కోట్లు అప్పు చెల్లించాలి. నాలుగు నుంచి ఐదు లక్షల కోట్లు అభివృద్ధి పనులకు ఉంటాయని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ లో కేంద్ర ప్రభుత్వం వాటా ఏమాత్రం లేదని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే కేసీఆర్ కిట్ అమలు చేస్తున్నామని కేసీఆర్ మరోసారి స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తెచ్చిన ఆరోగ్య పథకం చాలా మంచి పథకమని అన్నారు. ఇప్పుడు కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ కంటే ఆరోగ్యశ్రీనే బాగా ఉంది. అందుకే ఆయుష్మాన్ భారత్ లో చేరమని ప్రధానికి చెప్పాం. కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వాల హక్కు తప్ప దయాక్షిణ్యం కాదన్నారు. ఆర్థిక ప్రగతిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ 1 గా ఉంది. జీఎస్టీ వసూళ్లలో దేశంలోనే నంబర్ 1గా ఉన్నామన్నారు. చాలా మంచి ఉద్దేశంతో ఎవరూ అడగకుండానే కంటివెలుగు కార్యక్రమం ప్రవేశపెట్టామని సీఎం కేసీఆర్ అన్నారు. కంటివెలుగు పథకం కింద ఇప్పటి వరకు 1.32 కోట్ల మందికి పరీక్షలు జరిగాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కంటివెలుగు పథకాన్ని సునేత్ర పేరుతో ఇతర రాష్ట్రాలు అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని సీఎం కేసీఆర్ వెల్లడించారు. త్వరలో చెవి, ముక్కు, గొంతు పరీక్షల శిబిరాలు కూడా నిర్వహిస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు.

కేసీఆర్ మరో మహాయాగం



మేరకు తన వ్యవసాయ క్షేత్రం (ఫాం హౌస్)లో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన సతీమణి శోభ చండీ యాగంలో ప్రధానంగా పాల్గొంటారు. ఇంకా కుటుంబ సభ్యులతో మాత్రమే నిర్వహించాలని భావించారు. అయితే ఎందుకో కానీ చివరి నిమిషంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించినట్లు సమాచారం. గతంలో వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులను, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తదితరులను ఆహ్వానించిన సంగతి తెలిసిందే. కాగా ఈసారి రాజకీయ నాయకులను ఆహ్వానించకుండా కేవలం కుటుంబ సభ్యులతో, తనకు సన్నిహితంగా ఉండే పార్టీ రాష్ట్ర నాయకులను పిలవాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇలాఉండగా గతంలో నిర్వహించిన ఆయుత చండీ మహాయాగం తరహాలో ఈ దఫా కూడా శృంగేరి జగద్గురువుల ఆశీస్సులతో శృంగేరి శారదాపీఠం సంప్రదాయంలో ఈ మహాయాగాన్ని నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ యాగంలో 200 మంది ఋత్వికులు పాల్గొంటారు. సహస్ర చండీ యాగంలో మొదటి రోజు సప్తశతి చండీ పారాయాణాలు నిర్వహిస్తారు. రెండో రోజు 200, మూడో రోజు 300, నాలుగో రోజు 400 పారాయాణాలు నిర్వహిస్తారు. ఇలా మొత్తం వెయ్యి పారాయాణాలు పూర్తి చేస్తారు. ఐదవ రోజున ఏకాదశ యజ్ఞ కుండాల వద్ద వంద పారాయాణాలు, స్వాహకారాలతో హోమం నిర్వహించి, ఆ తర్వాత పూర్ణాహుతితో యాగం పరిసమాప్తి అవుతుంది. మహారుద్ర యాగంలో నాలుగు రోజులూ రుద్ర పారాయాణాలు, చివరి రోజు రుద్ర హవనం పూర్ణాహుతి జరుగుతుంది. ఈ యాగానికి వివిధ ప్రాంతాల నుంచి పీఠాధిపతులు, ధర్మాచార్యులు, స్వామిజీలు, అథ్యాత్మిక, థార్మికవేత్తలు, వేద పండితులు, ప్రముఖులను ఆహ్వానించారు.



అర్చకులపై ఒత్తిడి వద్దు : చెరువు రామకోటయ్య

అమరావతి, సూర్య బ్యూరో : విజయవాడ నిత్యం ధూప దీప నైవేద్యాలతో లోక కళ్యాణం కోసం, దైవారాధన కోసం అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న అర్చకులపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఒత్తిడి తెచ్చేలా వ్యవహరించవద్దని రాష్ట్ర దేవాదాయ శాఖ సలహాదారు చెరువు రామకోటయ్య చెప్పారు. ఆదివారం ఆది శైవ సంఘం కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర ఆది శైవ (అర్చక) సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అర్చకులకు కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను వివరించారు. రాష్ట్రంలోని 13 జిల్లాలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయాలలో ప్రతి అర్చకునికి కనీస వేతనంగా పదివేల రూపాయలు వేతనంగా చెల్లించేందుకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖత వ్యక్తం చేశారన్నారు. అర్చకులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న వంశపారంపర్య అర్చక విధానానికి జీవో నెంబరు 64 ద్వారా ప్రభుత్వం అర్హులైన అర్చకులందరికీ అవకాశం కల్పిస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ జి.వి.హనుమంతరావు మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం పొందడం ద్వారా సొసైటీ నుంచి వివిధ పథకాలకు రుణాలు పొందవచ్చని సమావేశంలో కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి హాజరైన అర్చకులతో పాటు ఆది శైవ అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు పాల్గొన్నారు.

టిడిపికి అండగా నిలవాలి

- చంద్రబాబుతోనే నవ్యాంధ్రాభివృద్ధి సాధ్యం
- చరిత్రలో నిలిచిపోయేలా దర్శి నియోజకవర్గం అభివృద్ధి
- టిడిపి అభివృద్ధి చూసే పార్టీలోకి భారీ చేరికలు
- తాళ్లూరు మండల పరిధిలోని వైసిపి శ్రేణులకు టిడిపి తీర్థం
- పార్టీ కండువా కప్పి స్వాగతించిన రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో చంద్రన్నకు అండగా నిలవాలని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. ఆదివారం ఒంగోలులోని మంత్రి నివాసంలో తాళ్లూరు మండలం తూర్పు గంగవరం, హరిదాస్ నగర్ కు చెందిన 150 మంది వై.సి.పి కార్యకర్తలు ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నపటికీ 3 వేల కోట్ల రూపాయలతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. దర్శి నుండి చిమకుర్తి రోడ్డు 90 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వెల్లంపల్లి నుండి తాళ్లూరు, దర్శి నుంచి పొదిలి, దర్శి నుండీ అద్దంకి ఆర్.బి ,రోడ్డులను



అద్భుతముగా నిర్మించామన్నారు. దర్శిలో 18 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూలు, 2కోట్ల రూపాయలతో పార్కును, సెంట్రల్ లైటింగ్, ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కురిచేడులో 30 కోట్ల రూపాయలతో సోషవెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దర్శి నియోజకవర్గ పరిధిలోని 90 శాతము సిమెంటు రోడ్డులు పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటీకి కుళాయిలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. దర్శి నియోజకవర్గ పరిధిలో గత 40 సంవత్సరాల్లో జరగని అభివద్ధి కార్యక్రమాలు నాలుగున్నర సంవత్సరాల్లో చేసి చూపామని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో తమ సొంత నిధులతో 5 కోట్ల రూపాయలతో త్రాగు నీటి ఆర్.ఓ ప్లాంట్లు నిర్మించామన్నారు. తాళ్లూరు మండల తూర్పు గంగవరం గ్రామంలో త్రాగునీరు చెరువు అభివ ద్ధి పనులు తమ సొంత నిధులతో చేపడతామని



ఆయన హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తాము అన్నివేళలా అందుబాటులో ఉంటామని ఆయన చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలు ప్రజలు అదరించాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరూ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా తాళ్లూరు మండల తూర్పు గంగవరం హరిదాస్ నగర్‌కు చెందిన 150 కార్యకర్తలకు రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల పార్టీ నాయకులు శాగం కొండా రెడ్డి, మన్నం రమేష్, మారం ఇంద్రసేనా రెడ్డి, వులి బ్రహ్మ రెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, సంగా తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీయార్‌లాగే స్పీకర్ కోడెల చరిత్రలో నిలిచిపోతారు : మంత్రి సునీత



సత్తెనపల్లి, సూర్య ప్రతినిధి : సత్తెనపల్లి పట్టణంలో ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాద రావు, మంత్రి పరిటాల సునీత పర్యటించారు. ఎన్టీ యార్ గార్డెన్స్, తారకరామాసాగర్, వావిలాల ఘాట్‌లను సందర్శించారు.

ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ ఎన్టీయార్ చర్త్రిలో ఇది ఒక విశిష్టత అని అన్నారు. రాబోయ్యే రోజుల్లో ఈ ప్రాజెక్టును మరింత మెరుగులు దిద్దడం జరుగుతుందన్నారు. మంత్రి సునీత మాట్లాడుతూ వెనుకబడిన సత్తెనపల్లి పట్టణాన్ని స్పీకర్ కోడెల చర్త్రిలో నిలిచిపోయే అభివద్ధి చేశారన్నారు. హైదరాబాద్ లుంబినీ పార్క్ లాగా ఇక్కడ అభివద్ధి చేయడం జరిగిందన్నారు. అన్న ఎన్టీయార్‌లాగే శివప్రసాదరావు చర్త్రిలో నిలిచిపోతా రన్నారు. ఈ ప్రాంతానికి వస్తే ఏదో దేశంలో ఉన్న ఫీలింగ్ కలుగుతుందన్నారు. ఇది అమరావతి టూరిజంలో మైలురాయిగా ఉంటుందన్నారు. రాయలసీమ జిల్లాల వారు ఇక్కడికి ఎక్కువగా రావాలన్నారు. ఇక్కడ చాలా రకాల మౌలికసదుపాయాలు అభివద్ధి చేయడం జరిగిందన్నారు. సత్తెనపల్లి చర్త్రిలో స్పీకర్ కోడెల చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

రాజంపేటలో టీడీపీ జెండా రెపరెపలాడేలా చేస్తాం : మంత్రి ఆదినారాయణ రెడ్డి



కడప, సూర్య ప్రతినిధి : మంత్రి ఆదినారాయణ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డిలు మాట్లాడుతూ రాజంపేట శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ మేడ మల్లికార్జున్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పించామన్నారు. నిధులు కూడా అత్యధికంగా విడుదల చేశామన్నారు. నియోజకవర్గంలో అభివద్ధి పనులను కూడా వేగవంతం చేశామన్నారు. గెలుపొందిన మేడ మల్లికార్జున్ రెడ్డికి ప్రభుత్వవిప్‌గా అవకాశం కల్పించి వారికి తెలుగుదేశం పార్టీలో టిటిడి బోర్డుమెంబర్‌గా కూడా అవకాశం కల్పించామన్నారు. పార్టీ మారితే హుందాగా బయటికి వెళ్లి పోవాలి తప్ప ఇలా నైతికత లేకుండాచేసి వెళ్ళడం తగదన్నారు. ఒకరిద్దరు వెళ్లి పోయినంత మాత్రాన పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదన్నారు. రాజంపేట నియోజకవర్గంలో మేడ మల్లికార్జున్ రెడ్డికంటే బలమైన అభ్యర్థిని రానున్న ఎన్నికల్లో పోటీకి దింపుతామన్నారు. రాజంపేటలో టీడీపీ జెండా రెపరెపలాడే చేస్తామన్నారు. 36 సంవత్సరాల సుదీర్ఘ చర్త్రి కలిగినటువంటి తెలుగుదేశం పార్టీ ఇలాంటి బెదిరింపులకు ఏమీ లొంగదన్నారు. ఈనెల 22వ తేదీన అమరావతిలో కార్యకర్తల సమావేశం చంద్రబాబుతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మేడ మల్లికార్జున్‌రెడ్డికి కూడా ఆహ్వానం ఉందన్నారు. మేడా పై పత్రికల్లో వస్తున్న కథనాలను ఖండించాలని కోరినా స్పందించలేదన్నారు.

ఈ నెలాఖర్లో మరో రెండు టవర్లకు ర్యాఫ్ట్ ఫౌండేషన్


అమరావతి, సూర్య బ్యూరో : రాజధానిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో నిర్మిస్తున్న సచివాలయ సముదాయంలోని మిగిలిన 2 టవర్లకు సంబంధించిన ర్యాఫ్ట్ ఫౌండేషన్‌ను ఈ నెలాఖర్లోగా వేసేందుకు ఏపీసీఆర్డీయే సమాయత్తమవుతున్నట్లు తెలిసింది. మొత్తం 5 టవర్లతో కూడిన సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లోని 2, 3, 5 నెంబర్ టవర్లకు ఇప్పటికే ఈ ఫౌండేషన్‌ను పూర్తి చేసిన సంగతి విదితమే. దీంతో 1, 4వ నెంబర్ టవర్లకు మాత్రమే ర్యాఫ్ట్ ఫౌండేషన్‌ను వేయాల్సి ఉంది. వీటిల్లో టవర్ నెంబర్ 1కి ఈ నెల 25వ తేదీన, టవర్ నెంబర్ 4కు ఈ నెలాఖర్లోగా ఈ ఫౌండేషన్ వేసే కార్యక్రమాలను ప్రారంభించేందుకు అధికారులు, ఆయా కాంట్రాక్ట్ సంస్థలు సన్నద్ధమవుతున్నాయి. అమరావతిలోని ఎల్పీఎస్ జోన్లలో ఒకటైన 8 ఏ అభివృద్ధికి సీఆర్డీయే టెండర్లను ఆహ్వానించింది. కృష్ణాయపాలెం, వెంకటపాలెంలలోని కొన్ని భాగాలు



ప్రాంతాలుగా ఉన్న ఈ జోన్‌లో అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన రహదారులు, నీరు, మురుగుకాల్వలు, కల్వర్టులు, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు, కమ్యూనికేషన్ ఇత్యాది వ్యవస్థల కోసం యుటిలిటీ డక్ట్‌లు, అవెన్యూ ప్లాంటేషన్ ఇత్యాది వాటితో అభివృద్ధి పరచేందుకు రూ.487 కోట్ల వ్యయమవుతుందని ఈ సంస్థ అంచనా వేసింది.

పైన పేర్కొన్న మౌలిక వసతులను కల్పించడమే కాకుండా వాటిని 7 సంవత్సరాలపాటు నిర్వహించే బాధ్యతలను కూడా ఈ టెండర్‌ను దక్కించుకున్న కంపెనీ నిర్వర్తించాల్సి ఉంటుంది. టెండర్ల దాఖలుకు ఈ నెల 24వ తేదీ నుంచి వచ్చే నెల 14వ తారీఖు వరకు సీఆర్డీయే గడువునిచ్చింది. 14వ తేదీన టెక్నికల్ బిడ్లను తెరిచి, వాటిల్లో అర్హత సాధించిన కంపెనీల ఫైనాన్షియల్ బిడ్లను అదే నెల 18వ తేదీన పరిశీలించనుంది.

త్వరలో మిషన్ భగీరథ ద్వారా సురక్షిత మంచినీరు



- ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే సీఎం లక్ష్యం
- ప్రజావసరాలు పట్టని గత ప్రభుత్వాలు
- 45 లక్షల మందికి ఆసరా పెన్షన్ల అందజేత
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మిషన్‌భగీరథ పథకం ద్వారా త్వరలోనే అన్ని గ్రామాలకు సురక్షితమైన మంచినీరు అందించనున్నట్లు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా నీళ్లందించడంతో మహిళల కష్టాలు తీరనున్నాయని చెప్పారు. ఆదివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టాలను కున్నప్పుడు గుజరాత్‌లో అధ్యయనం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ఆనాటి ఐటీ, పురపాలకశాఖలమంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఒక బృందాన్ని పంపించారన్నారని, ఆ బృందంలో తాను కూడా సభ్యునిగా ఉన్నానని చెప్పారు. మిషన్ భగీరథ పథకాన్ని నాలుగేళ్ల పూర్తి చేయాలని నిర్దేశించుకున్నామని చెబితే, గుజరాత్ అధికారులు ఆశ్చర్యపోయారని, అది అసాధ్యమని పేర్కొన్నారన్నారు. అదే విషయాన్ని తిరిగి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చెబితే ఆయన ఎంతో హుందంగా స్వీకరించి, నాలుగేళ్లలో పూర్తి చేసి అదే అధికారులను ప్రారంభోత్సవానికి ఆహ్వానిద్దామని పేర్కొన్నారని వివరించారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారని వేముల ప్రశాంత్‌రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రజల అవసరాలను పట్టించుకోలేదని విమర్శించారు. గతంలో ప్రజలే కేంద్రంగా పరిపాలన సాగలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో 45 లక్షల మందికి ఆసరా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు భరోసా ఇచ్చిచ్చామన్నారు. మగబిడ్డ పుడితే రూ. 12 వేలు, ఆడబిడ్డ పుడితే రూ. 13 వేలతో పాటు కేసీఆర్ కిట్ ద్వారా పేద గర్భిణులకు అండగా నిలుస్తున్నట్లు ఆయన వివరించారు.

24 గంటలు కరెంట్ ఇస్తున్నాం: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నాటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోలార్ పవర్ ఉత్పత్తిలో దేశంలో రెండో స్థానంలో ఉన్నామని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కరెంట్ ఉత్పత్తి, వాడకంపై ప్రతి రోజు సమీక్ష నిర్వహిస్తారన్నారు. విద్యుత్ వెలుగుల సాక్షిగా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా ఇచ్చే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్న ఆయన, 2019 మార్చి 31 నాటికి ఇంటింటికి సురక్షిత నీరు ఇచ్చి తీరుతామన్నారు. మిషన్ కాకతీయలో భాగంగా 20 వేలకు పైగా చెరువులను బాగు చేసుకున్నామన్నారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ అభివృద్ధి చెందుతోందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని ఇతర రాష్ట్రాల్లోను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనం




తిరుమల, సూర్య ప్రతినిధి : శ్రీవారి దర్శనం కోసం వచ్చే వయోవద్ధులు, దివ్యాంగులకు, 5 సంవత్సరాలలోపు చంటిపిల్లల తల్లిదండ్రులకు టిటిడి సంతప్తికరంగా ఏర్పాట్లు చేస్తోంది. ప్రతినెలా రెండు సామాన్య దినాల్లో వీరికి ప్రత్యేక దర్శనాలు కల్పిస్తోంది. ఇందులోభాగంగా జనవరి 22వ తేదీన వయోవద్ధులు(65 సం॥ పైబడినవారు), దివ్యాంగులకు 4 వేల టోకెన్లను టిటిడి జారీ చేయనుంది. ఉదయం 10.00 గంటల స్లాట్‌కు వెయ్యి, మధ్యాహ్నం 2.00 గంటలకు 2 వేల టోకెన్లు, 3.00 గంటల స్లాట్‌కు వెయ్యి టోకెన్లు జారీ చేస్తారు. వ ద్ధులు, దివ్యాంగులు రద్దీ రోజుల్లో తిరుమలకు వచ్చి ఇబ్బందులు పడకుండా, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిటిడి కోరుతోంది. ఎస్వీ మ్యూజియం ఎదురుగా గల కౌంటర్ల వద్ద వద్ధులు, దివ్యాంగులకు ప్రతిరోజూ 1400 టోకెన్లు జారీ చేస్తున్నారు. ఇక్కడ ఉదయం 7 గంటల నుండి ప్రారంభించి రెండు స్లాట్లకు సంబంధించిన టికెట్లు కేటాయిస్తారు. కావున భక్తులు ముందుగా వచ్చి టికెట్ల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఆ తరువాత ఉదయం 10.00 గంటలకు, మధ్యాహ్నం 3.00 గంటలకు ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామివారి దర్శనం కల్పిస్తారు. 5 సంవత్సరాలలోపు చంటిపిల్లలను, వారి తల్లిదండ్రులను జనవరి 23వ తేదీన ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సుపథంమార్గం ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సాధారణ రోజుల్లో ఒక సంవత్సరం లోపు చంటిపిల్లలకు, వారి తల్లిదండ్రులకు సుపథం మార్గం ద్వారా ప్రవేశం కల్పిస్తారు. భక్తుల కోరిక మేరకు ఐదేళ్లలోపు చంటిపిల్లలను, వారి తల్లిదండ్రులను ఈ రెండు రోజుల్లో సుపథం మార్గం ద్వారా అనుమతిస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని టిటిడి కోరుతోంది.

జగన్ సెమీ ఫైనల్‌లో ఔటవుతాడు : కాంగ్రెస్ నేత బైరెడ్డి

కర్నూలు, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని అధికారపక్షం, విపక్షం రెండూ రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నాయని కాంగ్రెస్ నేత బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీమలోని నాలుగు జిల్లాలను ఎన్నో సమస్యలు వేధిస్తున్నాయని చెప్పారు. వీటిని పట్టించుకోని టీడీపీ, వైసీపీలు కేవలం పవర్ పాలిటిక్స్ పైనే దృష్టి సారించాయని విమర్శించారు. అధికారాన్ని నిలబెట్టుకోవాలన్న తపన ఒకరిదైతే, అధికారంలోకి రావాలనే కోరిక మరొకరిదని అన్నారు. కర్నూలులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జగన్ మైండ్ సెట్ ఏమిలో అర్థంకాదని బైరెడ్డి అన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో ఆయన ఇదే చేస్తుంటారని, సెమీఫైనల్స్ వరకు వస్తారని, ఫైనల్స్ లో ఔట్ అవుతారని చెప్పారు. సెల్ఫ్ గోల్ కుట్టుకుంటారని అన్నారు. ఎన్నికలు మరో మూడు నెలల సమయం కూడా లేదని, ఇప్పుడు కూడా ఆయన అదే తప్పు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి ఏపీలోని చిన్నపిల్లాడి నుంచి పెద్దల వరకు ఎవరిని అడిగినా, అసహ్యించుకోనివాడు ఎవరూ లేరని చెప్పారు. కేసీఆర్‌ను తిట్టనివాడు ఏపీలో ఎవరూ లేరని అన్నారు. ఏపీకి అసలైన విలన్ కేసీఆరేనని, 10 నుంచి 12 ఏళ్ల నుంచి నీచమైన భాషతో ఏపీని వేధిస్తున్నారని మండిపడ్డారు. సంస్కారం ఉన్న వారెవరూ కేసీఆర్ భాషను వాడరని, ఆయన తిట్టే తిట్లు ఏ డిక్షనరీలో ఉండవని అన్నారు. ఏపీలోని తెలుగు వారి గురించి నీచంగా మాట్లాడుతూ, తెలంగాణలో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అలాంటి కేసీఆర్‌తో జగన్ జతకట్టడమేమిటని ప్రశ్నించారు. కేసీఆర్‌తో చేయికలిపితే వైసీపీకి ప్రతికూల ప్రభావం ఉంటుందని చెప్పారు. జగన్ మరోసారి ఫైనల్స్‌లో ఔటవుతారని అన్నారు.



మోడీ ఓటమి భయంతో మాట్లాడుతున్నారు



అమరావతి, సూర్య బ్యూరో : కలకత్తా ర్యాలీపై ప్రధానిమోదీ వ్యాఖ్యలు ఓటమి భయంతో మాట్లాడుతున్నా రని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె. ఎస్.జవహర్ పేర్కొన్నారు. అమరావతి సచివాలయం లోని మంత్రి కార్యాల యం నుంచి ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాఫెల్ కుంభకోణంలో మోదీ ప్రభుత్వం అవినీతితో మునిగిపోతే సరిచేయలేని పరిస్థితి బీజేపీ ప్రభిత్వానిది. దేశంలో పెద్ద నోట్లరద్దు చేసి బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి పేద ప్రజలకు కరెన్సీ దొరక్కుండా చేసిన ఘనత మోదిదని ప్రశ్నించారు. దేశ ప్రజలను బీజేపీ హిట్లర్ పాలన నుండి కాపాడటానికి మహాకూటమి ఏర్పడింది. కలకత్తా ర్యాలీకి ప్రజల్లో వచ్చిన స్పందన చూసి మోదీ అసహనంతో మాట్లాడుతున్నారు. 2019 ఎన్నికల్లో మహాకూటమితో బిజెపిని గద్దె దింపి బిజెపి పాలన నుండి దేశ ప్రజలకువిముక్తి కలిగిస్తామని మంత్రి జవహర్ ధీమా వ్యక్తం చేశారు.

చంద్రబాబు మళ్లీ సీఎం కావడం ఖాయం

- భట్టికి రాహుల్ మంచి అవకాశమిచ్చారు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. చంద్రబాబు సీఎం అయితేనే ఏపీకి మంచిదన్నారు. ఆయన విజన్ కలిగిన నాయకుడని .. అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు బలంగా నమ్ముతున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధి వెనుక చంద్రబాబు ఘనత ఉందని స్పష్టం చేశారు. ఏపీలో టీడీపీ, తెలంగాణలో కాంగ్రెస్ బతికితేనే ప్రజలకు మంచిదన్నారు. ప్రజలు కోరుకున్న తెలంగాణ కాంగ్రెస్ ఇచ్చిందని జగ్గారెడ్డి తెలిపారు. అప్పుడు హోదా అడగని కేసీఆర్.. ఇప్పుడు హోదా అడగడం ఏంటని ప్రశ్నించారు. మెదక్ నుంచి రాహుల్ పోటీ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేసీఆర్ పోటీ చేసినా రాహుల్ బంపర్ మెజారిటీతో గెలుస్తారని జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విజయశాంతి పోటీ చేస్తే సరేనని లేకుంటే తన భార్యకు సీటు ఇవ్వాలని అడుగుతానన్నారు.

భట్టి రాహుల్ మంచి అవకాశమిచ్చారు : కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మంచి అవకాశమిచ్చారన్నారు. ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పోరాడితే భట్టి విజయవంతమవుతారన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డిని మరో ఐదేళ్లు కొనసాగిస్తే తప్పులేదని జగ్గారెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మెదక్ ఎంపీ సీటు కాంగ్రెస్ గెలుస్తుందని జగ్గారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక రాష్ట్రంలో సామాజిక కోణాలు చెల్లవని తేలిపోయిందన్నారు. సీఎల్పీ నేత ఎంపికపై రాహుల్ నిర్ణయమే శిరోధార్యం లాబీయింగ్ ,ఎమ్మెల్యేల అభిప్రాయాలు రెండు సీఎల్పీ నేత ఎంపికలో పనిచేశాయన్నారు. భట్టికి రెడ్లు సహకరించరనడం సరికాదన్నారు. టీఆర్ఎస్ లోకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరు వెళ్లరన్న జగ్గారెడ్డి ఓడిన నేతలకు పార్టీ భరోసా ఇవ్వాలన్నారు.

మా పార్టీలో అందరు స్టార్ లిడర్సే ..నేను తప్పా !

కాంగ్రెస్‌పార్టీలో అందరూ స్టార్ లీడర్లే..నేను తప్పా అని జగ్గారెడ్డి తెలిపారు. పార్టీ ఓటమికి ఉత్తమ్ కారణం కానే కాదు ఉత్తమ్ సమర్థవంతంగా పనిచేశారు ..కానీ పరిస్థితులు అనుకూలించలేదు ఉత్తమ్‌ను పార్టీ ప్రెసిడెంట్‌గా కొనసాగిస్తేనే మంచిదిమరో ఐదేళ్లు కొనసాగించిన ఉత్తమ్‌ను కొనసాగించినా తప్పులేదు ఉత్తమ్ బలహీనుడు కాదు బలవంతుడన్నారు. ఎన్నికలకు ముందు ఉత్తమ్ గొప్పోడన్న సర్వేకు ఇపుడేలే పనికిరారంటారు? సర్వేకు అప్పుడు మంచోడు ఇప్పుడు చెడ్డోడా? సర్వే వీ ఆయన వ్యక్తిగత అభిప్రాయమని జగ్గారెడ్డి తెలిపారు. ప్రజలు కేసీఆర్‌కు రెండోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలు అను కున్నారు, ఇచ్చారన్నారు. చండి యాగం సీఎం కేసీఆర్ వ్యక్తిగతమన్నారు. నాకు ఎలాంటి అవ్వానం లేదు, నాకు అంత ప్రోటోకాల్ లేదుగా ? అని పేర్కొన్నారు. కేసీఆర్ భట్టికి ఇచ్చే ప్రాధాన్యత ..ఉత్తమ్‌కు ఇవ్వకపోవచ్చునన్నారు. మెదక్ ఎంపీ గెలుస్తాం ..నా భార్యకు టికెట్ ఇవ్వాలని అడుగుతున్న విజయశాంతి పోటీచేస్తే ఓకే ..లేదంటే నేను టికెట్ అడుగుతా . ఫిబ్రవరి లో లక్ష మందితో సంగారెడ్డిలో కృతజ్ఞత సభ నిర్వహించబోతున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు.



చంద్రబాబు విజన్ కల్గిన నాయకుడు : అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు నమ్మారు ..వచ్చే ఎన్నికల్లో అదే జరుగుతుంది చంద్రబాబు రెండోసారి ఏపీ సీఎం కావడం ఖాయం చంద్రబాబు సీఎం అయితేనే ఏపీ కి మంచిది బాబు రాష్ట్ర నాయకుడు కాదు ..జాతీయ స్థాయి నాయకుడు హైదరాబాద్ లో ఐటీ డెవలప్ వెనక చంద్రబాబు ఘనత ఉంది ఏపీలో టీడీపీ ..తెలంగాణాలో కాంగ్రెస్ బతికితేనే ప్రజలకు మంచిది ప్రజలు కోరుకున్న తెలంగాణ కాంగ్రెస్ ఇచ్చింది అప్పుడు హోదాను అడగని కేసీఆర్ ..ఇప్పుడు హదా అడగడం ఏంటి ..? మెదక్ నుండి రాహుల్ పోటీచేయాలని కోరుకుంటున్న కేసీఆర్ పోటీచేసినా ..రాహుల్ బంపర్ మెజారిటీతో గెలుస్తారు

జగన్‌కు మంత్రి కొల్లు బహిరంగ లేఖ

అమరావతి, సూర్య బ్యూరో : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు యువజన, క్రీడలు, న్యాయశాఖ మంత్రి కొల్లు రవీంద్ర బహిరంగ లేఖ రాశారు. విద్యాసంస్థల విభజనపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ఉన్నత విద్యామండలి ఆస్తుల పంపకంపై, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేసీఆర్‌కు చెంపపెట్టని అన్నారు. టీఆర్ఎస్‌తో అంటకాగుతూ ఏపీ యువతకు ద్రోహం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. విద్యాసంస్థల విభజనపై అన్యాయం చేసిన, కేసీఆర్‌తో జగన్ అంటకాగడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. ఏపీ విద్యార్థులకు జగన్ క్షమాపణలు చెప్పాలని కొల్లు రవీంద్ర డిమాండ్ల చేశారు. ఏపీ, తెలంగాణ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, గందరగోళ పరిచేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం హయాంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున విద్యా సంస్థలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కేసీఆర్ సష్టించిన సమస్యలను అధిగమిస్తూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు మానసికధైర్యం ఇచ్చి, ఎవరూ నష్టపోకుండా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై, ఇక్కడి ప్రజలపై ద్వేషంతో విద్యార్థులను తీవ్రంగా నష్టపరిచినా ఏనాడూ జగన్ స్పందించలేదన్నారు. ఫెడరల్ ఫ్రంట్ పేరుతో ఇద్దరూ మోడీకి ఊడిగం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధిలో దూసుకుపోతుండటాన్ని సహించలేక ఇక్కడ వినాశనానికి వీరిరువురు పూనుకున్నారన్నారు.



వైసీపీలో అసంతృప్తి పవనాలు

- చర్చనీయాంశమైన వంగవీటి రాజీనామా
- ఫలించని రాయబారం
- సెంట్రల్ అభ్యర్థి ఎవరు
- పాదయాత్రలో మంతనాలు


విజయవాడ, సూర్య బ్యూరో : సంక్రాంతి పండుగ ముగిసింది. సార్వత్రిక ఎన్నికలు దగ్గర్లో ఉండడంతో అభ్యర్థుల ఎంపిక ప్రధాన రాజకీయపార్టీల్లో ఎన్నికల వేడి రాజుకుంటోంది. దీనికి తోడు నియోజకవర్గాలలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ఇటు టీడీపీ, అటు వైసీపీ అభ్యర్థుల ఎంపిక పై ఆయా పార్టీ అధ్యక్షులే స్వయంగా రంగంలో దిగి కసరత్తు సాగిస్తుండడంతో ఎవరికి టికెట్ దక్కుతుందన్న చర్చ సాగుతోంది. మార్చిలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తారన్న సమాచారంతో పార్టీ నేతల్లో సందడి నెలకొంది. ఇక ఎన్నికల సీజన్ మొదలు కావడంతో టికెట్లు ఆశిస్తున్న వారిలో ఉత్కంఠ పెరుగుతోంది. నగరంలో వైసీపీలో మాత్రం తీవ్ర పోటీ నెలకొంది. జరిగిన కీలక మార్పుల ద్వారా అసంతృప్తి పవనాలు వీస్తున్నాయి. వైసీపీ నేత వంగవీటి రాధాకష్ణ రాజీనామా చర్చనీయాంశమైంది. విజయవాడ సెంట్రల్ సీటు ఆశించిన ఆయన్ను విజయవాడ తూర్పు నుంచి పోటీ చేయాలని అధిష్టానం ఆదేశించింది. అయితే తనకు సెంట్రల్ సీటు ఇచ్చితీరాల్సిందేనని గట్టిగా పట్టుబట్టారు. సెంట్రల్ ఇచ్చేదిలేదని, తూర్పు నుంచి లేదా మచిలీపట్నం పార్లమెంట్ నుంచి పోటీచేయాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ చాయిస్ ఇచ్చారు. దీంతో తీవ్ర అసంతప్తికిలోనైన రాధా, ఆదివారం సాయంత్రం వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించేశారు. ఈ సెంట్రల్ నియోజకవర్గం నుంచి వైసీపీ ఎవర్ని బరిలోకి దింపుతారో, రాధాకు సీటు నిరాకరించడం వెనుక ఆంతర్యమేమిటోనని ప్రజలలో పలు ఊహాగానాలు చర్చనీయాంశమయ్యాయి.

సెంట్రల్ అభ్యర్థి ఎవరు

కాంగ్రెస్ సీనియర్ నేత మల్లాది విష్ణు, వైసీపీ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. ఈయన పార్టీలో చేరినప్పుడు విజయవాడ సెంట్రల్ టికెట్ ఆశించారని, స్పష్టమైన హామీ మేరకే వైఎస్ జగన్ సమక్షంలో కండువా కప్పుకున్నారని తెలుస్తోంది. దీంతో సెంట్రల్ విష్ణుకు ఇచ్చి, 2014 ఎన్నికల్లో రాధా ఏ నియోజకవర్గం నుంచి అయితే పోటీచేశారో అక్కడ్నుంచే బరిలోకి దింపాలని అధిష్టానం భావించింది. అయినప్పటికీ సెంట్రల్‌లో ఓ వైపు రాధా, మరోవైపు విష్ణు పార్టీ కార్యక్రమాలను చేపడుతూ వచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే సెంట్రల్‌లో రాధా గట్టిపట్టు సాధించుకున్నారని ఆయన అనుచరులు చెబుతుంటారు. 2019 ఎన్నికల్లో అధిష్టానం కచ్చితంగా టికెట్ ఇస్తుందని గెలిచి తీరుతానని ధీమాతో రాధా జనాల్లోకి వెళ్లారు. అయితే అధిష్టానం సీటివ్వకపోవడం.. అసంత ప్తితో రాధా రాజీనామా చేయడం ఇవన్నీ చకచకా జరిగిపోయాయి. రాధా రాజీనామాతో సెంట్రల్ సీటు మల్లాది విష్ణుకేనని తేలిపోయింది. సెంట్రల్ నుంచి పోటీ చేయడానికి విష్ణుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పోయాయని తెలుస్తోంది.

పాదయాత్రలో మంతనాలు

జగన్ పాదయాత్రలో ఉన్న సమయంలోనే వైసీపీకి చెందిన కీలకనేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ కార్యక్రమంలో రాధా సీటు విషయమై మాట్లాడారు. దీంతో మరోసారి విజయవాడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేగింది. అప్పట్నుంచి పార్టీ కార్యక్రమాలకు రాధా పూర్తిగా దూరంగా ఉంటూ వస్తున్నారు. అప్పట్లో రాధా రాజీనామా చేసి జనసేన తీర్థం పుచ్చుకుంటారని పెద్దఎత్తున వార్తలు వచ్చాయి. దీంతో సీనియర్ నేతలు యలమంచిలి రవి, కొడాలి నాని పార్టీని వీడొద్దని మంతనాలు జరపగా రాజీనామాకు బ్రేక్ పడింది.



ఫలించని రాయబారం : రాధా రాజీనామా చేస్తున్నారని సమాచారం రావడంతో అధిష్టానం సీనియర్ బొత్స సత్యనారాయణను రంగంలోకి దింపింది. ఆదివారం సాయంత్రం రాధాతో బొత్స సుమారు అరగంటకు పైగా రాయబారం నడిపారు. ఈ భేటీలో కచ్చితంగా తనకు సెంట్రల్ ఇచ్చి తీరాల్సిందేనని రాధా ఖరాకండిగా తేల్చిచెప్పారని టాక్. అయితే బొత్స మాత్రం తూర్పు నుంచి టికెట్ ఇవ్వడానికి అధిష్టానం సిద్ధంగా ఉందని చెప్పినట్లు సమాచారం. దీంతో రాయబారం బొత్స ఫెయిల్ అయ్యింది. అయితే ఈ భేటీ వ్యవహారం పూర్తయిన పదినిమిషాలకు వంగవీటి రాధా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. రాజీనామా అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన రెండ్రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. అయితే ఈ రాజీనామా వ్యవహారంపై ఇంత వరకూ వైసీపీ స్పందించలేదు. రాధా ఏ పార్టీలో చేరతారనే విషయంపై ఇంత వరకూ స్పష్టత రాలేదు.

రెల్లి కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : రెల్లి సంక్షేమ సంఘం



విజయవాడ, సూర్య బ్యూరో : రెల్లి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాయకులు తుమ్మి రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా జాయింట్ కోఆర్డినేటర్ పోతిన వెంకట మహేష్‌ను పార్టీ కార్యాలయంలో కలిసి రెల్లి కులాన్ని స్వీకరించి రెల్లి కులస్తుల ఆత్మగౌరవాన్ని పెంచినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి రుణపడి ఉంటామని 72 సంవత్సరాలుగా ఆత్మగౌరవాన్ని పెంపొందించిన ఒక్క రాజకీయ నాయకుడు కూడా లేరని అది ఒక్క పవన్‌కళ్యాణ్ వల్లనే నేటికి సాధ్యమైందని రాబోయే రోజుల్లో మమ్మల్ని రాజ్యాధికార దిశగా నడిపించే విధంగా పవన్ కళ్యాణ్ మద్దతివ్వాలని రెల్లి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ అంశాలను పవన్‌కళ్యాణ్ దష్టికి తీసుకువెళ్లాలని సంఘ నాయకులు పోతిన వెంకట మహేష్‌కు వినతిప్రం ఇచ్చి తెలియజేశారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ అందరికీ సంక్షేమానికి పాటుపడే పార్టీ జనసేన పార్టీ అని అందరూ గ్రహించారని రాబోయే కాలంలో ప్రజలు దీనిపై సరైన తీర్పు నివ్వబోతున్నారని చెప్పారు. అలాగే రెల్లి కులస్తులకు తమ పార్టీతో తాము ఎప్పుడు అండగా వుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షులు ధనాల వెంకటేశ్వరావు, దుప్పి శతఘ్నుడు, వద్దాది వెంకటరమణ కోన రాము తదితరులు పాల్గొన్నారు.

జగన్, కేసీఆర్ కలయిక రాష్ట్రాభివృద్ధికి విఘాతం : కాంగ్రెస్ నేత బైరెడ్డి



కర్నూలు, సూర్య బ్యూరో : జగన్ రాజకీయాలకు పనికిరారని కాంగ్రెస్ నేత బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు మద్దతివ్వడమంటే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును కాలరాయడమేనని కర్నూలులో అన్నారు. జగన్ తీరు సెమీఫైనల్ వరకు వచ్చి ఫైనల్‌లో ఓడినట్టు ఉందని ఎద్దేవా చేశారు.


ఆంధ్రకు ఏం మేలు చేశారని కేసీఆర్‌తో జతకడుతున్నారని జగన్‌ను ప్రశ్నించారు. జగన్, కేసీఆర్ కలయిక రాష్ట్రాభివద్ధికి విఘాతమన్నారు. ఏ విషయంలో న్యాయం చేశారని కేసీఆర్‌ను భుజాలకు ఎత్తుకొని ఊరేగించేలా జగన్ వ్యవహరిస్తున్నారని నిలదీశారు. కేసీఆర్‌తో జతకట్టడం ప్రత్యేక హోదాకు గండికొట్టడమేనని వ్యాఖ్యానించారు.

నేడు దావోస్‌కు మంత్రి లోకేశ్ బృందం



అమరావతి, సూర్య బ్యూరో : ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ బందం దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సుకు వెళ్లనుంది. 21న బయల్దేరి వెళ్లి 24వ తేదీవరకు దావోస్ వేదికగా పెట్టుబడుల వేట సాగించనుంది. పలు ప్రఖ్యాత కంపెనీల సీఈవోలు, ఛైర్మన్లతో మంత్రి భేటీ అవుతారు. పలు కీలక అంశాలపై దావోస్ వేదికపై ప్రసంగించనున్నారు. 21న లోకేశ్ బందం దావోస్ చేరుకొంటుంది. 22న డెలాయిట్, ప్రోక్టర్ అండ్ గేంబుల్, విప్రో, పెగా సిస్టమ్స్ తదితర మెగా కంపెనీల అధినేతలతో భేటీ అవుతుంది. 23న ఎజైల్ గవర్నెన్స్, డిజిటల్ గవర్నెన్స్, ఇండియా 4.0 అంశాలపై లోకేశ్ కీలకోపన్యాసం చేస్తారు. 24న సస్టెయినబుల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తదితర అంశాలపై చర్చలు జరుపుతారు. ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దావోస్‌కు వెళ్లాలని తొలుత అనుకున్నారు. రాజకీయంగా బిజీ కావడం, గణతంత్ర ఉత్సవాలు ఉండడం తదితర కారణాలతో ఆయన రద్దుచేసుకున్నారు. కాండ్యుయెంట్, టీసీఎల్, అదానీ డేటాపార్క్, రిలయన్స్ జియో, ఫ్లెక్స్‌ట్రానిక్స్ వంటి ప్రఖ్యాత కంపెనీలు లోకేశ్ చొరవతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయి. డిక్సన్, ఫాక్స్‌కాన్, సెల్‌కాన్‌లాంటి సంస్థల్ని రాష్ట్రానికి రప్పించడంలో కీలకపాత్ర పోషించారు. వీటన్నింటి దష్ట్యా దావోస్ వెళ్లే బందానికి సారథ్యం వహించే బాధ్యతను లోకేశ్‌కు అప్పగించారు. ఈ బందం దావోస్‌లో డెలాయిట్, ప్రోక్టర్ అండ్ గేంబుల్, విప్రో, పెగా సిస్టమ్స్, ఆర్సెలార్ మిట్టల్, నెస్లే, ఏటీ అండ్ టీ, ఇన్వోస్కో కంపెనీల ప్రతినిధులతో భేటీ కానుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెసలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న విధానాలు, ఇస్తున్న రాయితీలు ఆయా కంపెనీల ప్రతినిధులకు బందం సభ్యులు వివరించనున్నారు. లోకేశ్ బందం దావోస్‌లో అడుగుపెట్టేనాటికి అక్కడ మైనస్ 7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రోజుకు దాదాపు 15గంటలకు పైగా సాగే వివిధ సమావేశాల్లో ఈ బందం పాల్గొననుంది. ఈ బందంలో వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య, వ్యవసాయ రంగ ప్రభు త్వ సలహాదారు విజయకుమార్, ఇంధనం, మౌలిక, పెట్టుబడుల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్, ఏపీఈడీబీ సీఈవో జాస్తి కష్ణకిషోర్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఆరోఖియారాజ్, ఏపీఐఐసీ ఎండీ అహ్మద్‌బాబు, సమాచార శాఖ కార్యదర్శి రామాంజనేయులు, ఐటీ ఓఎస్డీ కిరణ్ గుత్తా, ఐటీ జీఎం శ్రీనివాస్ తదితరులుంటారు.

తోడుదొంగలంతా బీజేపీలోనే ఉన్నారు



అమరావతి, సూర్య బ్యూరో : దాడులతో అన్నివర్గాల ప్రజల్లో ప్రధాని మోదీ అభద్రత పెంచారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలలో బీజేపీపై తీవ్ర వ్యతిరేకత ఉందని ఏపీ మంత్రి యనమల రామకష్ణుడు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి, మోదీ నియంతత్వానికి మధ్యే వచ్చే ఎన్నికల్లో పోటీ అన్నారు. ఏపీలో చంద్రబాబు నీతివంతమైన పాలనకు, జగన్ అవినీతి కుంభకోణాలకు మధ్య పోటీ అని యనమల వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో ఐక్యతా ర్యాలీ చూసి బీజేపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని మంత్రి యనమల అన్నారు. 22 పార్టీల నేతలను ఒకే వేదికపై చూసి మోదీ బెంబేలు పడుతున్నారని, సిల్వసాలో మోదీ చేసిన వ్యాఖ్యలు భయానికి నిదర్శనమని ఆయన అన్నారు. దోపిడీదారులంతా ఒక్కటయ్యారని మోదీ అనడం దివాలాకోరుతనమని, రాఫెల్‌కన్నా పెద్ద దోపిడి ఏం ఉందని, రూ.43వేల కోట్ల దోపిడీ మోదీ ఘనతేనని ఆయన అన్నారు. తోడుదొంగలంతా బీజేపీలోనే ఉన్నారన్నారు. రాఫెల్‌పై సుప్రీంకోర్టును కేంద్రం తప్పుదోవ పట్టించిందని, బ్యాంకింగ్ వ్యవస్థపై మోదీ నమ్మకం పోగొట్టారని యనమల తీవ్ర స్థాయిలో విమర్శించారు.

సీఎం ఎవరిని పార్టీలోకి తీసుకున్నా కలిసి పనిచేస్తాం : బుద్ధా వెంకన్న



విజయవాడ, సూర్య బ్యూరో : మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకష్ణ తెలుగుదేశం పార్టీలో చేరితే స్వాగతిస్తామని ఎమ్మెల్సీ, టీడీపీ విజయవాడ అర్బన్ అధ్యక్షుడు బుద్దా వెంకన్న తెలిపారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాధాకష్ణ టీడీపీలో చేరుతారన్న ప్రచారం ఇప్పటి వరకూ తమ దష్టికి రాలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎవరిని పార్టీలోకి తీసుకున్నా, కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాధాకష్ణ టీడీపీలో చేరితే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు.

బీజేపీని ఓడించడమే లక్ష్యం : బీకేఎంయూ



విజయవాడ, సూర్య బ్యూరో : రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే మన ముందున్న రాజకీయ కర్తవ్యమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ) జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పెరియస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో పెరియస్వామి మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన హామీల్లో ఏఒక్క దానిని నెరవేర్చలేదు సరికదా రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల సమస్యలను పట్టించుకోలేదని తెలిపారు. కేవలం కార్పోరేట్లు, బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తూ కార్మికులకు మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని ఆయన మండిపడ్డారు. వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 26వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా భూమి లేని పేదలుకు భూమిని ముఖ్యంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. కేంద్ర వ్యవస్థలను సైతం దెబ్బతీస్తూ లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని పెరియస్వామి పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు గడుస్తున్నా ఎక్కడా పేదలకు ఒక్క ఎకరం భూమి కూడా పంపిణీ చేయలేదన్నారు. కనీసం ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వడంలేదన్నారు. ఇదే సమయంలో వేలాది ఎకరాల భూములను రైతుల నుంచి ప్రభుత్వం సేకరించి కార్పోరేట్లకు కట్టబెడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు బండి వెంకటేశ్వరరావు, పి.కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో పెద్దాపురం నుంచే పోటీ చేస్తా




కాకినాడ, సూర్య ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ పెద్దాపురం నుంచే పోటీ చేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి చినరాజప్ప స్పష్టంచేశారు. పెద్దాపురం నుంచి తాను పోటీ చేయడంలేదన్న వదంతుల్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో తాను తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం నియోజకవర్గాన్ని రూ.1000 కోట్లతో అభివద్ధి చేశానని చెప్పారు. ఈ నెల 22న టీడీపీ నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్టు చినరాజప్ప తెలిపారు



రాష్ట్రంపై కుట్రలు పన్నుతున్నారు : మంత్రి ఉమా

అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను తెలంగాణ సీఎం కేసీఆర్ వద్ద వైసీపీ అధ్యక్షుడు జగన్ కాంట్రాక్టులు, రూ.వందలకోట్ల డబ్బు కోసమే తాకట్టు పెట్టారని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. జగన్ హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్రంపై కుట్రలు పన్నుతున్నారని ఆక్షేపించారు. విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అడ్డగోలుగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే ఏపీ ప్రభుత్వం న్యాయస్థానాల్లో పోరాటం చేస్తోందని, జగన్ మ్రాం కేసీఆర్‌తో చేతులు కలిపి రాష్ట్ర రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. భాజపాతోనూ వైసీపీ కుమ్మక్కైందని ఉమ పునరుద్ఘాటించారు. కడపలో జరిగిన బీజేపీ సభకు వైసీపీ నేతలు జనసమీకరణ చేశారని దేవినేని ఆరోపించారు. బీజేపీ, కేసీఆర్‌తో కలిసి నడిచే జగన్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. పులివెందులకు నీరిచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని, ఇంత చేసినా కనీసం జగన్ ఒక్క మాట కూడా మాట్లాడటకపోవడం దారుణమన్నారు. మహిళలను అడ్డంపెట్టుకుని రాజకీయాలు చేసే స్థాయికి జగన్ దిగజారారని మంత్రి ఉమా అన్నారు.

చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటా : టీడీపీ నేత మేడా



కడప, సూర్య బ్యూరో : తాను పార్టీ మారతానని వస్తున్న వార్తలపై కడప జిల్లాకు చెందిన టీడీపీ సీనియర్ నేత మేడా మల్లికార్జునరెడ్డి స్పందించారు. ఆదివారం ఆయన కడపలో విలేకరులతో మాట్లాడారు. నేను పార్టీమారే ప్రసక్తే లేదని, త్వరలో చంద్రబాబును కలిసి జరిగింది చెబుతానని ఆయన అన్నారు. అలాగే దొడ్డిదారిలో మంత్రి అయినవాళ్లు పెత్తనం చెలాయిస్తు న్నారని మేడా అన్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటానని మల్లికార్జునరెడ్డి అన్నారు.

సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్



సూళ్లూరుపేట, సూర్య ప్రతినిధి : సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ విదేశాల నుంచి వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి నేలపట్టు ప్రాంతంలో పక్షులు విడిది చేసి సంతానోత్పత్తి తర్వాత వెళ్లడం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. మొన్న సంక్రాంతి పండగ, నేడు పక్షుల పండగ, ఫిబ్రవరి మొదటి వారంలో పేదల పండగ జరగబోతోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రెట్టింపుతో పేద కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. పేదల కోసం చంద్రబాబు నాయుడు ఇంకా అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. వ్యవసాయానికి కరెంట్ సరఫరాను 7 నుంచి తొమ్మిది గంటలకు పెంచారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ పరిమితిని రూ. 2.5 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారన్నారు. 2.70 కోట్ల మంది పేదల జీవితాలకు బీమా చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. రుణమాఫీకి సంబంధించి 8 వేల కోట్లు త్వరలో రైతుల ఖాతాలో జమ చేయబోతున్నామన్నారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌తో రుణమాఫీ చేసిన మొదటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. అభివద్ధి, సంక్షేమ పథకాల అమలులో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాం కానీ ఒకరిని చూసి కాపీ కొట్టాల్సిన అవసరం మాకు లేదన్నారు. గోదావరి–పెన్నా నదులు అనుసంధానానికి శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు 64 శాతం పూర్తయ్యాయి. యుద్ధప్రాతిపదికన పనులను పూర్తిచేస్తూ రికార్డులు సష్టిస్తున్నామన్నారు. 93 లక్షల మంది ఆడపడుచులకు 10 వేల చొప్పున పసువు–కుంకుమ కానుక ఇచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు, మరోసారి ఇదే ఆలోచన చేస్తుండటం శుభపరిణామమన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. ఇవన్నీ చూసి కొందరికి రాత్రుళ్లు నిద్రపట్టడం లేదన్నారు. ప్రజల్లో సానుభూతి పొందాలని పిచ్చిపిచ్చి ప్రయోగాలు, దుర్మార్గమైన ఆలోచనలు చేస్తున్నారన్నారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రంతోపాటు పక్షుల విడిది కేంద్రంగా సూళ్లూరుపేట ప్రాంతానికి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు రావడం అందరం గర్వించదగిన విషయమన్నారు. వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్‌ను పరిశీలించి అధికారులను అభినందించారు. సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య బహిర్గతమైన విభేదాలు

అనంతపురం, సూర్య బ్యూరో : ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిల మధ్య విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. జేసీపై ప్రభాకర్ చౌదరి ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్రమంగా ఇల్లు, ఇంటి స్థలాలు సంపాదిస్తుంది ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డే అంటూ విమర్శలు చేశారు. ఆదివారం లలిత కళాపరిషత్‌లో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ బీసీల అభివద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. అక్రమంగా ఇల్లు, ఇంటి స్థలాలు సంపాదిస్తుంది కూడా ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డేనంటూ విమర్శలు చేయడంతో వీరిద్దరి మధ్య ఉన్న విభేదాలు మరోమారు బహిర్గతమయ్యాయి. ఒకేపార్టీకి చెందిన వీరిద్దరి మధ్య విభేదాలు గత కొంతకాలంగా నెలకొన్న సంగతి తెలిసిందే.





గిరిసీమల్లో హాట్ బెలూన్లు

టూరిజం వినూత్న యత్నాలు

అసలే చలికాలం, ఈ చలికాలంలో బెలూన్‌లో పైకి ఎగిరిపోవడం అంటే చలికి ఇక అంతే సంగతులు. ఆంధ్రా కాశ్మీర్‌గా పేరు గాంచిన అరకులో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు బెలూన్ ఫెస్టివల్ నిర్వహించింది. ఈ ఫెస్టివల్‌లోఅంతర్జాతీయంగా పేరొందిన 15 దేశాలకు చెందిన పైలట్లు (బెలూన్లు నడిపేవారు) ఈ వేడుకలో పాల్గొన్నారు. ఇక శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట ఐటిడిఏలో సైతం ఈ తరహా బెలూన్ ఫెస్టివల్‌ని ఏరో స్పోర్ట్స్ ఫెస్టివల్ పేరుతో నిర్వహించింది. దీనికి వేలాదిగా పర్యాటకులు హాజరు కావటంతో ఏటా ఈ వేడుకని నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ ప్రకటించింది.

విశాఖ జిల్లాలో ప్రకృతి సౌందర్యానికి మారుపేరైన అరకు లోయలో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్. అరకు లోయలో అంతర్జాతీయ హాట్ బెలూన్ ఫెస్టివల్ సరికొత్త అందాల్ని తీసుకొచ్చింది. బెలూన్లను ఎగురవేసేందుకు 13 దేశాల బృందాలు అరకు తీసుకువచ్చారు. జనవరీ 18 నుం చి 20 వరకు జరిగిన ఈ వేడుక పర్యాటకంగా అరకులోయకు మరింత గుర్తింపు తెచ్చే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పండుగను నిర్వహించి, చల్లని వాతావ రణంలో గడిపేందుకు అరకు వస్తున్న పర్యాటకులు ఈ హాట్ బెలూన్లు కనువిందు చేసాయి. సముద్ర మట్టానికి 50వేల అడుగుల ఎత్తులో ఈ బెలూన్లు ఎగురుతాయని నిర్వాహకులు చెబుతున్నారు. 2017లో జరిగిన హాట్ బెలూన్ ఫెస్టివల్‌లో భారత్‌తో పాటు థాయ్ లాండ్, టర్కీ, ఫ్రాన్స్, న్యూజిలాండ్ వంటి 13 దేశాలకు చెందిన 16 బెలూన్లు గాల్లో చక్కెర్లు కొడుతూ కనువిందు గొప్పగా ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ ఏర్పాట్లు చేయుటంతో 2018లో మరోవారు అందాల అరకు లోయ ఈ అరుదైన వేడుకకు వేదికగా మారింది. ఆంధ్రప్రదేశ్ పర్యా టక శాఖ తలపెట్టిన బెలూన్ ఫెస్టివల్ కన్నుల పండుగగా సాగింది. ఈ బెలూన్ ఫెస్టివల్‌కు కేవలం మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు, అమెరికా, ఇంగ్లాండ్, దక్షిణ కొరియా, మలేషియా మొదలగు పది దేశాలకు పైన వారు కూడా ఈ బెలూన్ ఫెస్టివల్ లో పాల్గొనడానికి పనిలోపనిగా అరకు పర్యటనకు ఇక్కడి వస్తుంటారు. ఇలా ఇక్కడి వచ్చే వారు హాట్ బెలూన్ ఫెస్టివల్ ను సంబరంగా జరుపుకుంటారు.



కొండల్లో పయనం

అరకు లోయలో ఈ బెలూన్ ఫెస్టివల్ ని పర్యాటకశాఖ నేతృత్వంలో ఈ-ఫ్యాక్టర్ సంస్థ నిర్వహించింది. ఆహ్లాదమైన పర్యావరణం, జనావాసాలు తక్కువగా వుండడం, లోయలతో కొండలు ఉండడం తదితర అంశాలను పరి గణనలోకి తీసుకొని, అరకును వేదికగా ఎంపిక చేసింది. దాదాపు 13 దేశా లకు చెందిన పైలెట్లు పాల్గొని దాన్ని విజయవంతం చేశారు. ఈసారి 15 దేశా ల నుంచి- భారత్‌తో పాటు ఇంగ్లండ్, థాయ్‌ల్యాండ్, యూఎస్ఏ, ఫ్రాన్స్, స్పెయిన్, మలేషియా, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, బెల్జియం, ఇట లీ, స్లొవాకియా, బ్రెజిల్ దేశాల నుంచి- పైలెట్లు పాలుపంచుకొన్నారు. దేశంలో ఇటువంటి అడ్వెంచర్ ట్రావెల్ ఫెస్టివల్స్ నిర్వహణలో అనుభవం వున్న ఈ-ఫ్యాక్టర్ సంస్థ వీటి నిర్వహణ బాధ్యతలను చేపట్టి విజయవంతం చేసింది. ప్రతి రోజు సూర్యోదయం కాగానే కార్యక్రమాలు . సముద్రమట్టం నుంచి ఐదువేల అడుగుల ఎత్తు వరకూ బెలూన్లు ఎగరాయి. వీటికి ఆకట్టుకునేలా లైటింగ్ కూడా ఏర్పాటు చేసారు. వివిధ రంగుల్లో ఇంద్రధనస్సుల్ని తలపించేలా నింగిలోకి ఎగిరే బెలూన్లు సందర్శకులకు ఆహ్లాదం పంచాయి.

హాట్ ఎయిర్ బెలూన్ పైలట్ కంట్రోల్ చేసేంత ప్యారా మీటర్ ఎత్తులో ఉంటుంది, ఎయిల్ బెలూన్ గాలి వీచే దిశలో పయనిస్తుంది. ఈ ఎయిర్ బెలూన్ రైడ్ పర్యాటకులకు ఒక మంచి అనుభూతిని కలిగించింది. ఉదయం పారామోటరింగ్ ప్రదర్శనలు చాలా అద్భుతంగా ఉంటాయి. జైపూర్ నుంచి భారతదేశానికి చెందిన మొదటి పారామోటరింగ్ మహిళా పైలట్ అయిన వేదకా థాపర్ ఈ వేడుకలో పాల్గొని చూపరులను ఆకర్షించారు. వివిధ ఆకారాల్లో రూపొందించిన బెలూన్స్ జోడించిన కలర్స్ బెలూన్ ఫెస్టివల్ ను మరింత ఉత్సాహోభరితంగా చేసాయి అనటంలో సందేహం లేదు.

ప్రతిబంధకాలు అధిగమించి

ప్రభుత్వం ఎంతో ఉత్సాహంగా దాదాపు నాలుగు కోట్ల రూపాయలు వెచ్చింది తలపెట్టిన ఈ బెలూన్ ఫెస్టివల్ ను ప్రతికూల పరిస్థితులు ఈ ఫెస్టివల్ కు ప్రధాన ప్రతిబంధకంగా మారింది. అయితే వాతావరణం మెరుగు పడటం, సూర్యుడు ఆకాశంలో కనిపించి మంచుకు తోడుగా ఆహ్లాదకర వాతావ రణాన్ని తీసుకురావటంతో నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు,

ఏడు కిలోమీటర్ల రెయిడ్

ఈ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు పైలట్లు కొంతమంది హెలికాప్టర్‌లోనూ, మరికొందరు రోడ్డు మార్గంలోనూ అరకులోయకు చేరుకుని, అరకులోయ సమీపంలోని దళపతిగూడ వద్ద 50 గుడారాలతో పాటు అక్కడే కాన్ఫరెన్స్, డైనింగ్ హాళ్లను ఏర్పాటు చేశారు. ఉదయం 7.30 నుంచి 9 గంటల వరకు సాయంత్రం 6.30 నుంచి 8 గంటల వరకు రెయిడ్స్ చేసారు.. బెలూన్ రెయిడ్స్ కోసం అరకు సమీపంలోని సుంకరమెట్ట నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న చంపగూడ వరకు బెలూన్ రెయిడ్ జరిగింది. తొలిరోజు ఉదయం 18, సాయంత్రం మూడు బెలూన్లను గాలిలోకి పంపారు. గంటకు 3000 హార్స్‌పవర్ కలిగిన గ్యాస్‌ను వెలిగిస్తూ గాల్లోకి తీసుకెళ్లారు. ఇందుకు ఒక్కో బెలూన్ గంటకు 120 కిలోల గ్యాస్‌ను ఖర్చు చేస్తోంది. ఒక్కో బెలూన్‌లో సామర్థ్యాన్ని బట్టి 58 మంది వరకు ప్రయాణించగలిగారు. ఒక్కో బెలూన్‌లో ఒక్కో పైలట్, మరో కోపైలెట్ ఉన్నారు. ఈ బెలూన్లు 3 నుంచి 5 వేల అడుగుల ఎత్తులో అరకులోయ పరిసరాల్లో గంటకు పైగా విహరించాయి. తదుపరి రోజులలోనూ నిబంధనలు మార్పులు రావటంతో మరిన్ని బెలూన్లని ఏర్పాటు చేసి పర్యాటకులు ఇబ్బంది పడకుండా చూసారు. పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు కూడా చేసారు.



డ్రా ద్వారా ఎంపిక

బెలూన్లలో షికార్ చేసేందుకు ఆన్‌లైన్‌లో 4 వేల మంది నమోదు చేసుకు న్నారు. బెలూన్లు 5 వేల అడుగుల ఎత్తు వరకు ఎగిరే అవకాశం ఉన్నప్పటికీ ఎయిర్ ట్రాఫిక్ నిబంధనల కారణంగా 2,500 అడుగుల ఎత్తున విహరించేలా మార్పుచేసారు. దీంతో ఏజెన్సీ అందాలను ఆకాశం నుండే ఉచితంగా వీక్షించే అవకాశం కలిగింది. ఒక్కో బెలూన్ గంటపాటు ఆకాశయానం చేసే సామర్థ్యం కలిగి ఉండటంతో పాటు ఇందులో ఐదుగురు వెళ్లేం దుకు వీలుగా ఏర్పాటు ఉండటంతో ఒక్కో బెలూన్‌లో రోజుకి 70 మంది ఆకాశం నుంచి అరకు ఏజెన్సీ అందాలు చూసే అవకాశం దక్కింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున లాటరీ తీసి మొత్తం 210 మందికి ఆకాశయానం చేసే అవకాశం కల్పించినట్టు టూరిజయంశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు ఐటీడీఏ పీవో డీకే బాలాజీ ఫెస్టివల్‌ను ప్రారంభించి మొదటి బెలూన్‌లో గిరిజన విద్యార్థులతో కలసి గాల్లోకి ఎగిరారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

సిక్కోలులో

శ్రీకాకుళంలోని సీతంపేట ఐటిడిఏ పరిధిలోని ఆదివాసీ గిరుల్లో బెలూన్(ఏరో స్పోర్ట్సు) ఫెస్టివల్ ఘనంగా జరిగింది. ఇది జిల్లాలో సీతంపేట ఏజెన్సీ చారిత్రా త్మక ఘట్టానికి శ్రీకారం చుట్టిందనే చెప్పాలి.. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఏరో స్పోర్ట్సు ఫెస్టివల్‌కి వేదిక కావటం విశేషం. సీతంపేట లో ఐటిడిఏ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ అడ్వెం చర్ పార్కు ఇప్పటికే సందర్శకులను ఆకర్షి స్తోంది. ఇప్పటికే ఓవైపు పార్కులతో పాటు నీటి పరవళ్లు తొక్కే జలపాతాలు ఉత్తరాంధ్ర లో ఈతంపేట గిరిజన గ్రామాలకు ఓ ప్రత్యేక తీసుకు రాగా, తాజాగా జరిగిన బెలున్ ఫెస్టివ ల్ ఒక నూతన ఒరవడికి శ్రీకా రం చుట్టింద నే చెప్పాలి. సాహసం చేయరా డింభకా..అనే నినాదంతో ఈ వేడుకలను నిర్వహించడానికి సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ చేసిన ఏర్పా ట్లు అందరినీ కట్టి పడేసాయి. సాహసంతో కూడిన ఈ క్రీడలలో పాల్గొనడానికి ఆన్లైన్లో పేర్లను నమోదు చేసుకునే ప్రక్రియ ఆరంభిం చడంతో వందలాదిగా ఈ సాహస విన్యాసా లలో పాల్గొనేందుకు ఆసక్తి చూపారు.

మన గిరిసీమలు అనుకూలం



అరకులోయ, సీతంపేటలలో జరిగిన బెలూన్ ఫెస్టివల్ పర్యాటకులను ఎంతో ఆకర్షించాయి. ఇక్కడ తమ శాఖ నిర్వహించిన బెలూన్ ఫెస్టివల్స్ విదేశీయులు సైతం హాజరు కావటంతో ఈ ప్రాంతాలు పర్యాటకంగా మరింత అభివృద్ధికి ఆస్కారం ఏర్పడిందనటంలో సందేహం లేదు. దేశంలోనే బెలూన్ ఫెస్టివల్ నిర్వహించేందుకు అరకు వేదికగా కావడం ఆనందంగా ఉందని భవిష్యత్‌లో ఈ కార్యక్రమం శాశ్వతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం

– పర్యాటకశాఖ మంత్రి భూమ అఖిలప్రియ .

ప్రేరణ ఇచ్చిన కలెక్టర్

సాహసం చేయరా డింభకా..ఏరో స్పోర్ట్సు ఫెస్టివల్‌ని ప్రారంభించిన శ్రీకాకుళం జిల్లా కలె క్టర్ కె.ధనంజయరెడ్డి హాట్ ఎయిర్ బెలూన్ లో విహరించారు. ఇందులో జిల్లా కలెక్టర్‌తో పాటు ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ కూడా పాల్గొనటంతో చాలా మందికి స్ఫూర్తినిచ్చింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సాహస క్రీడలు నిర్వహించడం రాష్ట్రం, జిల్లా చరిత్రలో వినూత్నమన్నారు. సీతంపేట మంచి పర్యాటక భవిత కలిగిన ప్రదేశమని, ఇటువంటి ప్రదేశాల్లో పర్యాటకులను ఆకర్షించడానికి ఏరో స్పోర్ట్సు వంటి క్రీడలను ప్రోత్సహించడం ద్వారా పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందడంతో పాటు వల్ల సీతంపేట ప్రాంతంలో వివిధ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తద్వారా ఆదాయ ఆర్జన కలిగి గిరిజనులు ఆర్థికంగా ముందంజ వేయడానికి దోహదం చేస్తుందని అన్నారు. సీతంపేట ప్రాంతం ప్రకృతి అందాలకు నిలయమని పేర్కొంటూ జగతి మెట్టలో పర్యాటక రిసార్టును నిర్మిస్తున్నామని, సీతంపేటలో గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎకోపార్కును మంజూరు చేశామని చెప్పారు.

– సత్యగోపాల్, హైదరాబాద్



తెలుగు సీమలో రాజ్యమేలుతున్నది వీళ్లే



నేతి బీరకాయలో నెయ్యి ఉండదన్నట్లుగా.. మన తెలుగు సినిమాల్లో తెలుగు హీరోయిన్ ఉండదు. ప్రస్తుతం తెలుగు చిత్రసీమను రాజ్యమేలుతున్నవారంతా పరాయి భాషలకు చెందిన భామామణులే. ప్రస్తుతానికి ఈ భాషా బేధాన్ని పక్కన పెట్టి.. టాలీవుడ్‌ను రూల్ చేస్తున్న హీరోయిన్స్ గురించి సరదాగా కాసేపు ముచ్చటించుకుందా.

తెలుగమ్మాయి కాకపోయినా.. మన తెలుగు హీరోను పెళ్లి చేసుకుని తెలుగింటి కోడలైపోయిన సమంతా గురించి ముందుగా చెప్పుకుందాం. బాలీవుడ్‌ని మినహాయిస్తే, మన తెలుగులో.. పెళ్లి చేసుకున్నాక హీరోయిన్‌గా లైమ్‌లైట్‌లో ఉన్నవారు ఇప్పటివరకు ఎవరూ లేరు. ఆ రికార్డును సమంత బ్రేక్ చేసింది. తెలుగు సినిమా వసూళ్ల చరిత్రలో నాన్ బాహుబలి రికార్డు నెలకొల్పిన రంగస్థలం.. సమంత వివాహానంతరం మాత్రమే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆ తర్వాత వచ్చిన యు టర్న్, అభిమన్యుడు చిత్రాలు కూడా ఆమెకు మంచి ఫలితాలనే ఇచ్చాయి. ప్రస్తుతం తన పతిదేవుడు నాగచైతన్యతో కలిసి మజిలి సినిమా చేస్తున్న సమంత.. నందినీరెడ్డి దర్శకత్వంలోనూ ఒక సినిమా చేస్తోంది. ఈ రెండూ కాక తమిళ 96 తెలుగు రీమేక్‌లోనూ నటిస్తోంది.







అంతకుముందు కూడా నేనూ శైలజ, నేను లోకల్ వంటి చిత్రాలతో తన ఖాతాలో హిట్స్ కలిగి ఉన్న కీర్తి సురేష్.. మహానటి చిత్రంతో తన ప్రతిభను ఘనంగా నిరూపించుకుని, మిగతా హీరోయిన్స్‌కు అందనంత ఎత్తుకు ఎదిగిపోయింది. ఆ తర్వాత నుంచి తన నటించే చిత్రాల ఎంపికలోనూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్న కీర్తి సురేష్ పందెం కోడి-2, సర్కార్ చిత్రాలతోనూ మంచి విజయాలు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో ఇంకా పేరు పెట్టని లేడీ ఓరియంటెడ్ సినిమాలో నటిస్తున్న కీర్తి తమిళంలోనూ రెండు మూడు సినిమాలు చేస్తూ బిజీగా ఉంది.

అనుష్క నటిస్తున్న ఏ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో లేకున్నా.. ఆమెకు గల క్రేజ్ పెద్దగా తగ్గలేదు. గతేడాది భాగమతితో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన అనుష్క.. ప్రస్తుతం తెలుగులో మాధవన్, అంజలితో కలిసి సినిమా చేస్తోంది. మాధవన్, అంజలి వంటివారు కూడా ఇందులో నటిస్తున్నారు.

పూజా హెగ్డే మహేష్‌తో నటిస్తున్న మహర్షి, ప్రభాస్‌తో నటిస్తున్న పేరు పెట్టని మరో చిత్రం ప్రస్తుతం సెట్స్‌లో ఉన్నాయి. ఈ అమ్మడు టైటిల్ రోల్ ప్లే చేసిన అరవింత సమేత వీర రాఘవ మంచి హిట్ అయ్యింది. తెలుగులో మహేష్‌బాబు, ప్రభాస్ వంటి సూపర్‌స్టార్స్‌తో సినిమాలు చేస్తున్న పూజా హెగ్డే.. హిందీలోనూ పెద్ద హీరోల సినిమాలు చేస్తోంది.

భరత్ అనే నేనుతో మంచి బోణి కొట్టిన కైరా అద్వానీకి వినయ విధేయ రామ నిరాశనే మిగిల్చినప్పటికీ.. ఆమెకు గల క్రేజ్‌కు మాత్రం ప్రస్తుతానికి ఢోకా లేదనే చెప్పాలి. అల్లు అర్జున్-త్రివిక్రమ్ కలయికలో త్వరలో సెట్స్‌కు వెళ్లనున్న సినిమా కోసం ఈ భామ పేరు పరిశీలిస్తున్నారన్న వార్తలు వస్తుండడమే ఇందుకు ఉదాహరణ.

బాలకృష్ణతో కలిసి నటించిన జై సింహా అనుకున్న స్థాయిలో విజయం సాధించకపోయినా.. తమిళంలో మంచి విజయాలు నమోదు చేసిన సినిమాలు తెలుగులో అనువాదమై, ఆశించిన స్థాయిలో అలరించకపోయినా.. నయనతారకు గల క్రేజ్ తెలుగులో ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ప్రస్తుతం చిరంజీవితో సైరా చిత్రంలో నటిస్తున్న నయనతార.. కొరటాల దర్శకత్వంలో చిరంజీవి నటించే తదుపరి చిత్రంలోనూ.. బోయపాటి దర్శకత్వంలో బాలయ్య స్వయంగా నటిస్తూ నిర్మించే చిత్రంలోనూ హీరోయిన్ ఛాన్స్ కొట్టేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలుస్తోంది.

తొలిప్రేమ తర్వాత హాట్ ఫేవరెట్‌గా మారిపోయిన రాశిఖన్నా ప్రస్తుతం తెలుగులో ఒక్క సినిమా కూడా చేయడం లేదు. ఎందుకంటే తమిళంలో నాలుగయిదు సినిమాలు చేస్తూ యమ బిజీగా ఉన్న ఈ అందాల రాశి తెలుగులో మంచి అవకాశాల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

గీత గోవిందం, ఛలో చిత్రాలతో గతేడాది ఘన విజయాలు సొంతం చేసుకున్న రష్మికను దేవదాస్ కొంచెం నిరాశపరిచినప్పటికీ.. ఈ కన్నడ బ్యూటీకి అవకాశాలకు కొదవలేదు. ప్రస్తుతం డియర్ కామ్రేడ్ చేస్తోంది. ఛలో ఫేమ్ వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్ నటించే భీష్మలో హీరోయిన్‌గా ఎంపికైంది. త్వరలోనే ఈ చిత్రం సెట్స్‌కి వెళ్లనుంది.

ఖైదీ నెంబర్ 150, నేనే రాజు నేనే మంత్రి చిత్రాలతో తెలుగులో, మెర్సల్, వివేగం సినిమాలతో తమిళంలో బ్లాక్‌బస్టర్ హిట్స్ తన ఖాతాలో జమ చేసుకున్న ఈ అందాల చందమామకు 2018 అంతగా కలిసిరాలేదు. అ, ఎమ్.ఎల్.ఏ, కవచం చిత్రాలు నిరాశను మిగిల్చాయి. అలా అని ఈ అమ్మడికి క్రేజ్ తగ్గిందా అంటే.. అస్సలు లేదు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తోనే సీత అనే సినిమా చేస్తున్న కాజల్.. తమిళంలో పారిస్ పారిస్ అనే సినిమా చేస్తూ బిజీగా ఉంది.

ఇక ఇటీవలకాలంలో కొంత డీలా పడ్డ తమన్నా ఎఫ్-2 చిత్రంతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. పోయినేడాది తమన్నా నటించిన నా నువ్వే, నెక్స్ట్ ఏంటి చిత్రాలు ఆమెకు తీరని నిరాశనే మిగిల్చాయి. తమన్నా టైటిల్ రోల్ ప్లే చేసిన దటీజ్ మహాలక్ష్మి త్వరలోనే విడుదల కానుంది.

ఏడెనిమిదేళ్ల తర్వాత తెలుగులో రీ ఎంట్రీ ఇచ్చిన ఇలియానాకు అమర్ అక్బర్ ఆంటోని చేదు ఫలితాన్నిచ్చింది. అయినా ఇప్పటికిప్పుడు ఈ గోవా బ్యూటీ క్రేజ్‌కి వచ్చిన ప్రమాదమేమీ లేదు. వినయ విధేయ రామలోని ఐటం సాంగ్ కోసం తొలుత అనుకున్నది ఇలియానానే కావడం గమనార్హం. ఆ సాంగ్ చేయకపోవడం ఒకరకంగా ఇలియానాకు మంచిదే అయ్యిందనే విషయాన్ని పక్కన పెడితే.. రెమ్యూనరేషన్ విషయంలో మరీ కొండెక్కి కూర్చోకుండా రీజనబుల్‌గా ఉంటానంటే.. ఈ అమ్మడికి అవకాశాలు ఇవ్వడానికి టాలీవుడ్ దర్శకనిర్మాతలు ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నారు.

మందకొండిగా సాగుతున్న మెహరీన్ కెరీర్‌కి కూడా ఎఫ్-2 ఊపిరి పోసింది. ప్రస్తుతం తమిళంలో రెండు సినిమాలు చేస్తున్న మెహరీన్ తెలుగులోనూ త్వరలో ఓ భారీ బడ్జెట్ సినిమా చేయనుంది.

ఇక చివరిగా చెప్పుకోవాల్సింది సాయిపల్లవి గురించి. ఫిదాతో ప్రేక్షకుల్ని ఫిదా చేసేసి, ఎంసిఏ చిత్రాన్ని తన భుజాలపై మోసి హిట్ తీరం చేర్చిన సాయిపల్లవికి 2018 అస్సలు కలిసిరాలేదు. ఈ భామ నటించిన కణం, పడిపడి లేచే మనసు చిత్రాలు డిజప్పాయింట్ చేశాయి. తమిళంలో పల్లవి నటించిన మారి-2 ఓ మోస్తరు విజయం సొంతం చేసుకుంది!!



అనిల్ రావిపూడికి అరుదైన అవకాశం?





పటాస్, సుప్రీమ్, రాజా ది గ్రేట్, చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ సాధించి రీసెంట్‌గా ఎఫ్-2తో డబుల్ హ్యాట్రిక్‌కి శ్రీకారం చుట్టిన అనిల్ రావిపూడి ఒక్కసారిగా కేవలం నాలుగు చిత్రాలతోనే టాప్ డైరెక్టర్‌గా ఎదిగాడు. తన ప్రతి సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ మిస్ అవకుండా ప్రేక్షకులను అలరిస్తూ వరుస విజయాలను సాధిస్తున్నాడు అపజయమెరుగని యువ దర్శకుడు అనిల్ రావిపూడి. ఇప్పుడు తనతో సినిమాలు చేయడానికి అగ్ర హీరోలు సైతం ఇంట్రెస్ట్ చూపిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. తాజాగా సూపర్ స్టార్ మహేష్.. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారనే విషయం చిత్ర పరిశ్రమలో వినిపిస్తోంది. అదే నిజమైతే వీళ్లిద్దరి క్రేజీ కాంబినేషన్ సెన్సేషన్ అవడం ఖాయం. ఎఫ్-2 చిత్రానికి మహేష్ ప్రచార చిత్రాలను రిలీజ్ చేసి పరోక్షంగా ఆ సినిమాకి సపోర్ట్ చేసారు. ఎఫ్ 2 చిత్రం చూసిన మహేష్ సినిమా చాలా బాగుంది.. అని సోషల్ మాధ్యమాల్లో ట్వీట్ చేయడమే కాకుండా అనిల్‌కి ప్రత్యేకంగా ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. అప్పటినుండి అనిల్ మహేష్‌తో టచ్‌లో వున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం మహేష్ సుకుమార్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం మార్చ్‌లో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రం తర్వాత అనిల్ సినిమా చేస్తారని, ఈ చిత్రాన్ని దిల్ రాజు నిర్మిస్తారని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి!!

మా అక్క రూటే వేరంటోంది



పరిణితి చోప్రా స్వయానా ప్రియాంక చోప్రాకు కజిన్ అనే విషయం తెలిసిందే. పెద్దమ్మ, పిన్నమ్మ పిల్లలైన ఈ ఇద్దరు హీరోయిన్ల మధ్య మంచి సఖ్యతే ఉంది. అందుకే తన అక్క ప్రియాంక పెళ్లిలో పరిణితి చేసిన హడావడి అంతా ఇంతా కాదు. అప్పుడే కాదు. పెళ్లయిన ఇన్ని రోజుల తర్వాత కూడా ఈ అమ్మడి ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. పెళ్లి సందర్భంగా తన అక్క ప్రియాంకతో కలిసి తీయించుకున్న ఫోటోను ట్విట్టర్‌లో షేర్ చేసి, మా అక్క రూటే సెపరేటు. తను ఏం చేసినా చాలా ప్లానింగ్‌తో చేస్తుంది. తన పెళ్లిని తాను డిజైన్ చేసుకున్న పద్ధతిని ప్రత్యక్షంగా, అత్యంత దగ్గరగా చూసిన నేను ఆమెకు పెద్ద ఫ్యాన్ అయిపోయానంటోంది!!

అక్కడ అక్కినేని అన్నపూర్ణమ్మ చెప్పిందే వేదం



ఎవరెస్టు ఎంటర్టైన్మెంట్ పతాకంపై ఎం ఎన్ ఆర్ చౌదరి నిర్మిస్తున్న చిత్రం 'అన్నపూర్ణమ్మ గారి మనవడు' సీనియర్ మోస్ట్ నటీమణి అన్నపూర్ణమ్మ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో మాస్టర్ రవితేజ టైటిల్ రోల్ ప్లే చేస్తున్నారు. శ్రీహర్ష మరో ముఖ్య పాత్రధారి. నర్రా శివనాగేశ్వర్‌రావు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ అమరావతి పరిసర ప్రాంతంలో ఉన్న అందమైన ఓ గ్రామంలో జరిగింది. ఓ పల్లెటూరిలో ఎవరికి ఏం జరిగినా రచ్చబండ పంచాయతీ దర్బార్‌లో పెద్ద దిక్కైన అక్కినేని అన్నపూర్ణమ్మ అనే పవర్ ఫుల్ పాత్రలో నటీమణి అన్నపూర్ణ కనిపిస్తున్నారు. ఆ పల్లెటూరిలోనే ఆమెకు ధీటుగా ఎదురెళ్లే వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడుగా సీనియర్ నటుడు బెనర్జీ నటిస్తున్నారు. ఈ చిత్రంలో అర్చన హీరోయిన్‌గా నటిస్తుండగా జీవ, రఘుబాబు, కారుమంచి రఘు, తాగుబోతు రమేష్, సుమన్ శెట్టి, అదుర్స్ సాయి, రమాప్రభ, శ్రీలక్ష్మి, ప్రభ, జయ వాణి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారని నిర్మాత ఎం ఎన్ ఆర్ చౌదరి తెలిపారు!!



పదే పదే అత్యాచారం... మృతశిశువును ప్రసవించి విద్యార్థిని మరణం

చెన్నై : ఓ విద్యార్థినిపై పదే పదే అత్యాచారం చేసి, ఆమెకు గర్భం వచ్చేందుకు కారణమైన ఓ యువకుడిని పోలీసులు పోక్సో చట్టం కింద అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తమిళనాడులో జరిగింది. మరిన్ని వివరాల్లోకి వెళితే, ఊతంకరై పుదూర్ భూగునై గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక ఓ ప్రైవేట్ కాలేజీలో చదువుతూ, తన తాత, అవ్వల వద్ద ఉంటోంది. ఆమెపై కన్నేసిన అదే ప్రాంతానికి చెందిన తమిళరసన్ (27) అనే యువకుడు ఆమెను లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలో విద్యార్థిని గర్భం దాల్చింది. ఈ విషయాన్ని ఆమె కొంత కాలం దాచిపెట్టింది. ఆపై ఆమె ఆరోగ్యం విషమించింది. ఆసుపత్రికి తరలించగా, గర్భంలో మృత శిశువు ఉందని వైద్యులు గుర్తించి ఆపరేషన్ చేశారు. ఆపై ఆమె ఆరోగ్యం మరింతగా క్షీణించగా, మెరుగైన చికిత్స కోసం సేలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం దక్కలేదు. ఆ బాలిక చికిత్స పొందుతూ మరణించగా, ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు తమిళరసన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

రాహుల్ ప్రధాని అభ్యర్థి అన్నాను... తప్పేమిటి?

- అది మా కోరిక. నాదే కాదు. యావత్ తమిళనాడు ప్రజల వాంఛ
- డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్
- రాహుల్‌పై బీజేపీ ఎంపీ ప్రశంసలు

చెన్నై : తమిళనాడులోని ప్రతిపక్ష డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మీడియాపై నిప్పులు చెరిగారు. రాహుల్ గాంధీకి ప్రధాని కావల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయని కొద్ది రోజుల క్రితం తమిళనాడులో డీఎంకే నిర్వహించిన ర్యాలీ సందర్భంగా స్టాలిన్ అన్నారు. అయితే, శనివారం కోలకతాలో జరిగిన ప్రతిపక్షాల ఐక్యత సభలో ఈ విషయం గురించి స్టాలిన్ ప్రస్తావించలేదు. దీనిపై ఓ మీడియా స్టాలిన్‌ను ప్రశ్నించింది. దానికి సమాధానమిస్తూ స్టాలిన్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. 'డీఎంకే ర్యాలీలో ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు రాహుల్ గాంధీకి మద్దతు ఇస్తున్నట్లు నేను చెప్పిన మాట వాస్తవమే. రాహుల్‌కు ఎందుకు మద్దతు ఇస్తున్నారని, దాని వెనక కారణమేమిటని ఓ మీడియా నన్ను అడిగింది. అప్పుడు ఆ విధంగా ప్రశ్నించిన మీడియా శనివారం రాహుల్ గాంధీ పేరును ఎందుకు సూచించలేదని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది. చెన్నైలో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థి అని అన్నాను. అందులో తప్పేముంది? అది మా కోరిక. నాదే కాదు. యావత్ తమిళనాడు ప్రజలూ రాహుల్‌నే కోరుకుంటున్నారు. అదే విధంగా పశ్చిమ బెంగాల్‌లో కూడా ఎన్నికల తరువాత ఏదో ఒకటి తేలుతుంది' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీపై భారతీయ జనతా పార్టీ మహిళా ఎంపీ సరోజ్ పాండే ప్రశంసలు కురిపించారు. రాహుల్‌లో ఇటీవల కొంత పరిణతి కనిపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బీజేపీ రాజ్యసభ ఎంపీ అయిన పాండే గతంలో రాహుల్‌కు మందబుద్ధి ఉందని పేర్కొనడం గమనార్హం. రాహుల్ ఇటీవలి రాజకీయ ఎత్తుగడలను ప్రస్తావిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా గతంలో వ్యాపం స్కామ్‌ను రాజకీయ వ్యూహంలో భాగంగా కాంగ్రెస్ భుజాలకెత్తుకుందని, ఇది సరైన ఫలితాలు ఇవ్వకపోవడంతో ప్రతిపక్షాలు రాఫేల్ స్కామ్‌ను తెరపైకి తెచ్చాయని సరోజ్ పాండే ఆరోపించారు. ఇక కోల్‌కతాలో ప్రతిపక్షాల ఐక్యత ర్యాలీపై ఆమె విమర్శలు గుప్పించారు. తన సొంత రాష్ట్రం బెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని మమతా బెనర్జీ ప్రతిపక్షాల ర్యాలీకి నేతృత్వం వహించడం విస్మయం కలిగిస్తోందన్నారు. బెంగాల్‌లో ప్రతిపక్షాలను అణచి వేస్తున్న మమతా సమక్షంలో ప్రతిపక్షాలన్నీ మోడీపై పోరాడతామని ప్రకటించడం అవివేకమని ఎద్దేవా చేశారు. బీజేపీ సత్తా ఏపాటిదో ఈ నేతలను చూస్తే అర్థమవుతుందని అన్నారు.



పొగరుబోతు పోలీస్‌పై బదలీ వేటు



లక్నో : ఓ బాధితురాలు తన కాళ్లపై పడేలా ప్రవర్తించిన ఓ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు ఉన్నతాధికాం ుంలు బుద్ధి చెప్పారు. అతనిని విధుల నుంచి తప్పించి పోలీస్ లైన్‌కు బదలీ చేశారు. బ్రహ్మ దేవి అనే 75 ఏళ్ల వృద్ధురాలికి 20 ఏళ్ల మనవడు ఉన్నాడు. అతను ఒక కంపెనీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందా డు. కంపెనీ యజమాని గుప్తాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వృద్ధురాలు లక్నోలోని గుడంబ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా కేసు నమోదు చేయాలని ఆమె విలపిస్తూ పోలీసులను అభ్యర్థించింది. అక్కడే ఉన్న ఇన్‌స్పెక్టర్ తేజ్ ప్రకాశ్ సింగ్ నిర్లక్ష్యంగా కూర్చొని చోద్యం చూశాడు. ఒక దశలో ఆమె ఇన్‌స్పెక్టర్ కాళ్లపై పడి ప్రాధేయపడింది. ఈ వీడియో ఇప్పుడు వైరల్ అయింది. దీంతో లక్నో పోలీసు అధికారులు చర్యలు ప్రారంభించారు. ఇన్‌స్పెక్టర్ సింగ్‌ను అక్కడి నుంచి బదలీ చేశారు.

దేశంలోనే అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌లో ఇలా దేశంలోని తొలి మూడు అత్యుత్తమ పోలీస్ స్టేషన్లలో ఒకటిగా గుడంబ పేరు గాంచింది. గత ఏడాది కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నుంచి అవార్డు కూడా లభించింది. పక్కాగా రికార్డుల నిర్వహణ, అత్యంత మర్యాదపూర్వకంగా వ్యవహరించే సిబ్బందే ఈ అవార్డు రావడానికి కారణాలుగా పేర్కొన్నారు. తాజాగా ఆ స్టేషన్‌లోని పోలీసులే ఇలా వ్యవహరించడం గమనార్హం.

గురుగ్రామ్ నుంచి వెనుతిరగండి ఎమ్మెల్యేలకు యడ్యూరప్ప సూచన



బెంగళూరు : గడచిన సోమవారం నుంచి హర్యానా రాష్ట్రం గురుగ్రామ్ రిసార్టులో గడుపుతున్న బీజేపీ ఎమ్మెల్యేలందరూ వెనుతిరిగి బెంగళూరుకు రావాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యడ్యూరప్ప సూచించారు. ఈ మేరకు బీజేపీ ఎమ్మెల్యేలంతా వెనుతిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. గత సోమవారం ఢిల్లీ నుంచి ఎమ్మెల్యేలందరూ గురుగ్రామ్ రిసార్టుకు వెళ్లిన విషయం తెలిసిందే. గురువారం సాయంత్రం గురుగ్రామ్ నుంచి సుమారు 40 మంది ఎమ్మెల్యేలను మరో రిసార్టుకు తరలించారు. చివరకు ఎమ్మెల్యేలందరూ శనివారం సాయంత్రానికి బెంగళూరుకు వాపసు రావాలని ఆదేశించారు. ఆపరేషన్ కమల అమలు చేసేందుకై బీజేపీ నేతలు పక్కా ప్రణాళికతో ముందడుగు వేశారు. తొలుత సొంత ఎమ్మెల్యేలను కట్టడి చేసుకోవాలని భావించి హర్యానాకు తీసుకువెళ్లారు. ఇది ఇలా ఉండగా, ఆపరేషన్ కమలకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆకర్షించకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చలేమని నిర్ధారణకు వచ్చిన బీజేపీ నేతలు వెనుతిరిగి వచ్చేందుకు సిద్ధమయ్యారు.

మోడీకి ప్రత్యామ్నాయం లేదు

పుణె : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యామ్నాయం లేదని, ఆయనను కాదనుకుంటే దేశంలో అరాచకం నెలకొంటుందని కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ అన్నారు. కోల్‌కతాలో శనివారం జరిగిన ప్రతిపక్షాల ర్యాలీపై ఆయన విమర్శలు గుప్పిస్తూ, ప్రజలు బలమైన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారా, బలహీన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారా అనేది ఎన్నికల కీలకాంశాల్లో ఒకటవుతుందని అన్నారు. 'కోల్‌కతాలో శనివారం జరిగిన ర్యాలీని చూడండి. ప్రతిపక్షాలన్నీ ఒకే వేదికపైకి వచ్చాయి. మోడీని గద్దె దింపడమే ఆ పార్టీల ఏకైక లక్ష్యమని చాలా స్పష్టంగా తేలింది. మరి మోడీకి ప్రత్యామ్నాయం ఎవరు? ఆ ప్రత్యామ్నాయం ఎవరో వారు చూపించలేదు. మోడీ లేకుంటే దేశంలో అరాచక పరిస్థితులకు వీలు ఉంది' అని జవదేకర్ అన్నారు. గతంలో ఐకే గుజ్రాల్, చంద్రశేఖర్, హెచ్‌డీ దేవెగౌడ సారథ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వాలను ప్రస్తావిస్తూ, బలహీన ప్రభుత్వాల హయాంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, అదే ప్రజలు మోడీ సారథ్యంలో పటిష్ఠమైన, విధానాలకు కట్టుబడిన ప్రభుత్వం వల్ల చేకూరే ప్రయోజనాలను కూడా చవి చూశారని అన్నారు. బలమైన ప్రభుత్వం కావాలో, బలహీన ప్రభుత్వాన్ని ఎంచుకుంటారో ప్రజలే తేల్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్షాల ర్యాలీలో కనీస ఉమ్మడి కార్యక్రమానికి కమిటీ ఏర్పాటు చేయడమో, డ్రాఫ్ట్ మేనిఫెస్టో కమిటీని నియమించడమో జరగలేదని, ఈవీఎంలపై మాత్రం ప్యానల్ వేశారని ఎద్దేవా చేశారు. దానిని బట్టే రాబోయే ఓటమికి ప్రతిపక్షాలు ఇప్పటి నుంచే సాకులు వెతుకుతున్నాయనే విషయం అర్థం అవుతోందని జవదేకర్ అన్నారు.

సీట్లు పెరుగుతాయి

2014 సార్వత్రిక ఎన్నికల్లో కంటే 2019 సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మరిన్ని ఎక్కువ సీట్లతో పాటు వోట్ల షేర్ పెరుగుతుందని జవదేకర్ ధీమా వ్యక్తం చేశారు. గతంలో బీజేపీ సాధించిన 282 సీట్లకు అదనంగా ఈసారి పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాల నుంచి కూడా సీట్లు వచ్చి చేరుతాయని అన్నారు.



బీజేపీయేతర పార్టీల కూటమికి కాంగ్రెస్ నాయకత్వం : తేజస్వి యాదవ్



న్యూఢిల్లీ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల బాధ్యతను సమర్థంగా నిర్వహించగలిగే సత్తా కాంగ్రెస్‌కే ఉందని ఆర్జేడీ అగ్ర నేత తేజస్వి యాదవ్ అన్నారు. అయితే, ప్రాంతీయ పార్టీలకు సముచిత గౌరవం ఇస్తూ, కాంగ్రెస్ నాయకత్వం విశాల హృదయంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. కాం గ్రెస్ చాలా కాలం నుంచి ఉంద ని, ప్రస్తుతం దేశంలో రెండో అతి పెద్ద రాజకీయ పార్టీ అదేనని, దేశవ్యాప్తంగా విస్తరించిందని చెప్పారు. ప్రతిపక్షాలన్నిటిలోనూ ఎక్కువ స్థానాలను గెలుచుకోగలిగిన పార్టీ కూడా అదేనన్నారు. అందువల్ల కూటమిని ఏర్పాటు చేయాలనుకున్నా, నాయకత్వం వహించాలనుకున్నా ఆ పార్టీని తప్పు పట్టబోనన్నారు. అయితే, ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక క్షేత్ర స్థాయి పరిస్థితులు ఉన్నాయన్న విషయాన్ని అంగీకరించాలన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ జట్టు కట్టిన తరువాత అఖిలేశ్ యాదవ్, మాయావతిలతో మర్యాదపూర్వకంగా మాట్లాడానని, కాంగ్రెస్‌పై ఒత్తిడి తెచ్చేందుకే తాను ఆ విధంగా మాట్లాడినట్లు భావించరాదని తేజస్వి స్పష్టం చేశారు.

వాకింగ్‌కు వెళ్లిన బీజేపీ నేత హత్య



భోపాల్ : మధ్య ప్రదేశ్‌లోని బర్వానీ ప్రాంతానికి చెందిన భారతీయ జనతా పార్టీ మనోజ్ థాకరే మృతి చెందారు. ఆదివారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన మనోజ్ గ్రామంలోని రాధా స్వామి భవన్ సమీపంలో విగతజీవిగా కనిపించినట్టు బర్వానీ ఏఎస్పీ చెప్పారు. మృత దేహానికి కొద్ది దూరంలో రక్తపు మరకలతో కూడిన ఒక రాడ్‌ను కనుగొన్నట్టు తెలిపారు. దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు. మనోజ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉండవచ్చని వర్ల పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి దినేష్ కుశ్వాహ అనుమానం వ్యక్తం చేశారు. కాగా, రాజకీయ నేతల వరుస హత్యలు మధ్య ప్రదేశ్‌లో కలకలం రేపుతున్నాయి. వారం రోజుల క్రితం మంద్‌సౌర్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ ప్రహ్లాద్ బంధ్‌వార్‌ను దుండగులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ప్రహ్లాద్ హత్య కేసుతో సంబంధాలు ఉన్నాయని రాజస్థాన్‌లోని ప్రతాపగఢ్‌లో మనీస్ బైరాగి అనే బీజేపీ కార్యకర్తను పోలీసులు అరెస్టు చేశారు.

అలా చేస్తే మా మద్దతు కాంగ్రెస్‌కే



లక్నో : కాంగ్రెస్ పార్టీకి విశ్వ హిందూ పరిషత్ ఓపెన్ ఆఫర్ ఇచ్చింది. అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తామని లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో చేరిస్తే కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వగలమని పేర్కొంది. ప్రయోగరాజ్‌లో కుంభ మేళాకు హాజరైన వీహెచ్‌పీ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు అలోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తమకు అన్ని తలుపులూ మూసేసిందని, అయితే మూసిన తలుపులు తెరచి రామ మందిర నిర్మాణాన్ని మేనిఫెస్టోలో చేరిస్తే ఆ పార్టీకి మద్దతు ఇచ్చే విషయం ఆలోచిస్తామని చెప్పారు. ఈ నెల 31న వీహెచ్‌పీ ధర్మ సంసద్ జరుగునున్న నేపథ్యంలో అలోక్ కుమార్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'ధర్మ సంసద్‌లో సాధువులు, సంతుల ఆశీస్సులు తీసుకుంటాం. రామ మందిరం అంశాన్ని వారి ముందు ఉంచి సలహాలు కోరుతాం. ఆ తరువాతే భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తాం' అని కుమార్ తెలిపారు. తమ పార్టీ ఇటీవల అన్ని రాజకీయ పార్టీలనూ కలిసి, పార్లమెంటు ముందుకు రామాలయ అంశం వస్తే మద్దతు ఇవ్వాల్సిందిగా కోరిందని చెప్పారు. రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయానికి రావాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా రామాలయం అంశాన్ని చేర్చాలని తాము కోరామన్నారు. అన్నీ పార్టీలూ ఆ పని చేస్తాయనే అనుకుంటున్నామని తెలిపారు. కాగా, కాంగ్రెస్‌కు మద్దతుపై తాను చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించడంతో కుమార్ మరోసారి స్పందించారు. తన వ్యాఖ్యలను మరీ అంతగా సాగదీయరాదని, అత్యుత్సాహంతో చూడరాదని అన్నారు. 'అది (మద్దతు ఇవ్వడం) మా పని కాదు. మేము అలా చేయం' అని అన్నారు. కాగా, రామాలయ నిర్మాణంపై ఆర్డినెన్స్‌కు భారతీయ జనతా పార్టీపై ఒత్తిడి తెచ్చే క్రమంలోనే వీహెచ్‌పీ నేత ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉండవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

శశికళ ఉంటున్నది జైలు కాదు... అదొక సొంత ఇల్లు!!



బెంగళూరు : తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి శశికళ పరప్పణ అగ్రహార జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. కానీ ఆమె జైలు జీవితం అత్యంత ఆహ్లాదకరంగా గడుస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. జైళ్ల శాఖ డీఐజీ డి. రూప తనిఖీలో వెల్లడైన అంశాలపై విశ్రాంత ఐఏఎస్ అధికారి వినయ్ కుమార్ దర్యాప్తు జరిపారు. శశికళ పరప్పణ అగ్రహార జైలులో శిక్ష అనుభవించేందుకు వెళ్లడానికి ముందు 5 సెల్స్‌ను ఖాళీ చేయించారని వెల్లడైనట్లు వినయ్ కుమార్ దర్యాప్తు నివేదిక నిర్ధారించింది. 2017 ఫిబ్రవరి 14 ఉదయం మహిళల బ్యారక్‌లో సీ1 నుంచి సీ5 జైలు గదుల్లో నాలుగింటిలో ఖైదీలు ఉన్నారని, అదే రోజు సాయంత్రానికి ఆ నలుగురు ఖైదీలను మరొక చోటికి తరలించి, ఈ నాలుగు గదులను కూడా ఖాళీ చేయించారని రికార్డులు సూచిస్తున్నట్లు పేర్కొంది. శశికళకు కల్పించిన క్లాస్-ఏ సదుపాయాలను అనంతర కాలంలో ఉపసంహరించినట్లు కనిపించడం లేదని దర్యాప్తు నివేదిక తెలిపింది. ఆమె తన వ్యక్తిగత దుస్తులను ధరించేందుకు అవకాశం కల్పించారని వెల్లడవుతోందని పేర్కొంది. పరిపాలన విభాగంలోని మొదటి అంతస్తులో ఆమెను కలవడానికి వచ్చేవారితో ఆమె సమావేశం కావడానికి అవకాశం కల్పించినట్లు స్పష్టమవుతోందని తెలిపింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న శశికళకు క్లాస్-ఏ సదుపాయాలను ఎందుకు కొనసాగిస్తున్నారో జైలు అధికారులు వివరించలేదని వినయ్ కుమార్ తన నివేదికలో పేర్కొన్నారు. ఇది తీవ్రమైన లోపమని పేర్కొన్నారు.

కేరళ ప్రభుత్వానికి కమల్ మద్దతు



చెన్నై : ప్రముఖ నటుడు కమలహాసన్‌పై భారతీయ జనతా పార్టీ నేత రాజా విరుచుకుపడ్డారు. కమల్ స్థాపించిన మక్కళ్ నీది మయ్యం హిందువుల ద్రోహి పార్టీ అని తీవ్ర విమర్శలు చేశారు. శబరిమల ఆలయంలోకి రుతుస్రావ వయసులో ఉన్న మహిళలు (10–50 వయోవర్గం మహిళలు) వెళ్లవచ్చని, అయ్యప్పస్వామిని దర్శించుకోవచ్చని గత ఏడాది సెప్టెంబర్ 28న సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన మహిళలను ఆందోళనకారులు, హిందుత్వ సంఘాల సభ్యులు అడ్డుకున్నారు. తాజాగా ఈ విషయమై కమలహాసన్ స్పందిస్తూ, శబరిమల వ్యవహారంలో కేరళ ప్రభుత్వాన్ని తప్పు పట్టకూడదని అన్నారు. దీనిపై బీజేపీ జాతీయ కార్యదర్శి హెచ్. రాజా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'శబరిమల వ్యవహారంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టకూడదట. సుప్రీం కోర్టు తీర్పును అమలు పరచాలని కమలహాసన్ అంటున్నారు. అలాగైతే 2017లో ప్రవం చర్చ్ వ్యవహారంలో న్యాయస్థానం తీర్పును పినరయి విజయన్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదు? ఈ విషయం గురించి ప్రశ్నించే ధైర్యం కమలహాసన్‌కు ఉందా? మొత్తం మీద మక్కళ్ నీది మయ్యం హిందువుల ద్రోహి పార్టీనే' అని ట్విట్టర్‌లో దుయ్యబట్టారు.

మాయావతి ఆడా? మగా?

- వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే
- బహిరంగ సభలో మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు
- బీజేపీ నేతలు మతిస్థిమితం కోల్పోయారన్న బీఎస్పీ నేత
- బీజేపీలో వణుకు మొదలైందన్న అఖిలేశ్ యాదవ్

లక్నో : బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతిపై భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే సాధనా సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఓ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ, మాయావతి ఆడా కాదు, మగా కాదని అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. తనను ఘోరంగా అవమానించిన పార్టీతోనే ఇప్పుడు ఆమె చేతులు కలిపారని అన్నారు. 1995లో లక్నో గెస్ట్ హౌస్‌లో తనకు జరిగిన అవమానాన్ని మరచిపోయి మరీ ఇప్పుడు ఆమె వారితో చేతులు కలిపారని ఆరోపించారు. సాధనా సింగ్ వ్యాఖ్యలపై బీఎస్పీ నేత సతీశ్ మిశ్రా స్పందించారు. ఎస్పీ– బీఎస్పీ పొత్తుతో బీజేపీ నేతలు మతి స్థిమితం కోల్పోయారని విమర్శించారు. వారిని తక్షణం ఆగ్రా, బరేలీలోని మానసిక వైద్యశాలలో చేర్చాలని సూచించారు. సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ, ఎస్పీ–బీఎస్పీ కూటమితో బీజేపీలో వణుకు మొదలైందన్నారు.



స్పెయిన్‌లో 330 అడుగుల బోరుబావిలో పడిపోయిన రెండేళ్ల బాలుడు



మాడ్రిడ్ : ప్రమాదవశాత్తు 330 అడుగుల లోతైన బోరు బావిలో పడిన రెండేళ్ల బాలుడిని రక్షించేందుకు అధికారులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. స్పెయిన్‌లో జరిగిందీ ఘటన. మలాగాలోని టోటాలన్‌లో తమ ఎస్టేట్‌ను ఓ కుటుంబం పర్యవేక్షిస్తుండగా బాలుడు జులెన్ ప్రమాదవశాత్తు బోరుబావిలో పడిపోయాడు. గత ఆదివారం ఈ ఘటన జరగగా అప్పటి నుంచి సహాయక కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. బావికి సమాంతరంగా టన్నెల్ తవ్వుతున్న అధికారులు బాలుడిని రక్షించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఘటన జరిగి ఇప్పటికే వారం రోజులు గడచిపోవడంతో బాలుడు బతికి ఉండే అవకాశాలు కనిపించడం లేదు. సహాయక కార్యక్రమాల్లో స్థానికులు కూడా పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. బాలుడు క్షేమంగా ఉండాలంటూ దేశవ్యాప్తంగా ప్రార్థనలు చేస్తున్నారు. దేశం మొత్తం జులెన్ వెనుకే ఉందని, ధైర్యంగా ఉండాలని అంటూ ఎక్కడికక్కడ బ్యానర్లు ఏర్పాటు చేశారు.

పది రోజులు సెలవు ఇవ్వండి

- వైరల్ అవుతున్న కానిస్టేబుల్ లీవ్ లెటర్
- పది రోజుల సెలవు కావాలని దరఖాస్తు
- పెళ్లి కావడంతో ఆగలేకపోతున్నానన్న కానిస్టేబుల్
- దాపరికం లేకుండా వాస్తవ పరిస్థితి వివరణ

బెంగళూరు : కొత్తగా పెళ్లి చేసుకుని ఓ ఇంటివాడైన కర్నాటక కానిస్టేబుల్ ఒకరు రాసిన సెలవు దరఖాస్తు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. అది చదివిన వారు రకరకాల కామెంట్లతో నవ్వు తెప్పిస్తున్నారు. కర్నాటకలోని బేగూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న మారుతికి ఇటీవలే వివాహమైంది. పెళ్లికి సెలవులు ఇచ్చినా ఆ తరువాత భార్యతో సన్నిహితంగా గడిపే సమయమే లేకుండా పోయింది. దీంతో సెలవులకు దరఖాస్తు చేసుకోవాలని భావించిన మారుతి ఎటువంటి దాపరికం లేకుండా వాస్తవాన్ని పేపర్‌పై పెట్టాడు. తనకు ఇటీవలే వివాహమైందని, భార్యతో కలసి కొన్ని పూజలు చేయాల్సి ఉందని సెలవు చీటీలో పేర్కొన్నాడు. అలాగే ఊరిలో కూడా కొన్ని పనులు ఉన్నాయని పేర్కొన్న మారుతి కొత్తగా పెళ్లి కావడంతో ఆగలేకపోతున్నానని, మాంచి మూడ్‌లో ఉన్నానని పేర్కొన్నాడు. తన పరిస్థితిని అర్థం చేసుకుని ఫిబ్రవరి 24 నుంచి మార్చి 5 వరకు పది రోజులు సెలవులు మంజూరు చేయాలని కోరుతూ సీఐకి లేఖ రాశాడు. ఈ సెలవు దరఖాస్తు సోషల్ మీడియాకు ఎలా ఎక్కిందో కానీ తెగ వైరల్ అవుతోంది. సాధారణంగా సెలవులు కావాల్సి వచ్చినప్పుడు ఏదో సాకు చెప్పి, అబద్ధాలు ఆడతారని, కానీ కానిస్టేబుల్ మాత్రం తాను ఉన్న పరిస్థితిని నిజాయతీగా వివరించి సెలవు అడిగినందుకు నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. అయితే, మారుతికి సెలవు మంజూరు చేసిందీ, లేనిదీ తెలియరాలేదు.



పంజాబ్‌లో అన్ని స్థానాల్లో పోటీ : కేజ్రీ



చండీగఢ్ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లోని 13 స్థానాల్లో పోటీ చేస్తామని ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. బర్నాలాలో ఆదివారం ఆప్ ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన కేజ్రీవాల్ సంగ్రూర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లా డారు. మోడీ ప్రభు త్వం తో విసుగెత్తిన ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి భంగపాటు తప్పదని కేజ్రీవాల్ జోస్యం చెప్పారు. పంజాబ్ పార్టీ నేతలు ఎంపీ, భగవంత్ మాన్, ప్రతిపక్ష నేత హర్పాల్ చీమా, ఎమ్మెల్యే అమన్ అరోరా కేజ్రీవాల్‌తో భేటీ అయ్యారు. కాగా ఆప్ ఇప్పటికే సంగ్రూర్, ఫరీద్‌కోట్, హోషియార్పూర్, అమృత్‌సర్, ఆనంద్‌పూర్ సాహిబ్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది. మరో వైపు పార్టీ నాయకత్వంతో విభేదించిన ఇద్దరు పంజాబ్ ఆప్ ఎంపీలు ధర్మవీర గాంధీ, హరీందర్ ఖల్సాకు ఈ జాబితాలో చోటు దక్కలేదు. వీరి సస్పెన్షన్ ఎత్తివేతపైనా కేజ్రీవాల్ ఎలాంటి ప్రకటనా చేయలేదు.

ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌కు ముందు శ్రీలంకకు భారీ ఎదురుదెబ్బ

హోబర్ట్ : ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు శ్రీలంకకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు పేసర్ నువాన్ ప్రదీప్ గాయం కారణంగా జట్టు నుంచి తప్పుకున్నాడు. క్రికెట్ ఆస్ట్రేలియా ఎలెవన్‌తో జరిగిన మూడు రోజుల సన్నాహక మ్యాచ్‌లో ప్రదీప్ గాయపడ్డాడు. గురువారం ప్రారంభమైన మ్యాచ్‌లో రెండు ఓవర్లకే తొడ కండరాలకు గాయం కారణంగా మైదానాన్ని వీడాడు. శుక్రవారం అతడికి స్కానింగ్ చేశారు. ఇప్పటికే కుశాల్ మెండిస్ ఫిట్‌నెస్‌పై ఆందోళనగా ఉన్న శ్రీలంకకు నువాన్ ప్రదీప్ గాయపడడం ఎదురుదెబ్బేనని చెబుతున్నారు. కాగా, ఇటీవల ముగిసిన న్యూజిలాండ్ టూర్‌లో నువాన్ ప్రదీప్ ఆడలేదు. అక్టోబరు 2017లో చివరిసారిగా టెస్టు మ్యాచ్ ఆడాడు. ఆస్ట్రేలియాతో రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఈ నెల 24న బ్రిస్బేన్‌లో తొలి టెస్టు జరగనుంది.



న్యూజిలాండ్ చేరుకున్న భారత జట్టు







ఆక్లాండ్ : ఆస్ట్రేలియా టూర్‌ను ఘనంగా ముగించిన భారత జట్టు న్యూజిలాండ్‌లో అడుగుపెట్టింది. కోహ్లీ సేన కివీస్‌తో ఐదు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. భార్య అనుష్కతో కలిసి కోహ్లీ న్యూజిలాండ్ చేరుకున్నాడు. ఆక్లాండ్ విమానాశ్రయంలో వీరికి ఘన స్వాగతం లభించింది. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం నేపియర్‌లో తొలి వన్డే జరగనుంది. భారత జట్టు ఆక్లాండ్ చేరుకున్న వీడియోను బీసీసీఐ ట్విట్టర్‌లో పోస్టు చేసింది. ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ సేన రికార్డు సృష్టించింది. టెస్టు, వన్డే సిరీస్‌లను గెలుచుకుని చరిత్ర కెక్కింది. 71 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై టెస్టు సిరీస్‌ను గెలుచుకున్న టీమిండియా.. ఆ వెంటనే జరిగిన వన్డే సిరీస్‌ను కూడా కైవసం చేసుకుంది. అంతకుముందు జరిగిన టీ20 సిరీస్‌ను 1-1తో సమం చేసింది. అదే ఊపుతో ఇప్పుడు న్యూజిలాండ్‌లో అడుగుపెట్టింది. మరోవైపు, సొంతగడ్డపై శ్రీలంకను చిత్తు చేసిన కివీస్ కూడా అదే జోరును కొనసాగించాలని పట్టుదలగా ఉంది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 1-0తో గెలుకున్న కివీస్, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 3-0తోస్వీప్ చేసింది. అలాగే, ఏకైక టీ20ని కూడా గెలుచుకుని సిరీస్‌ను గొప్పగా ముగించింది.

కుంగుబాటుతో పోరాడా

- ఇప్పుడు.. ఎవరేమి అనుకున్నా అనవసరం
- టీమిండియా క్రికెటర్ యువరాజ్ సతీమణి



ముంబయి : ఒకప్పుడు కుంగుబాటుతో బాధపడ్డానని, దాంతో పోరాడానని క్రికెటర్ యువరాజ్ సింగ్ సతీమణి, నటి హాజెల్ కీచ్ అన్నారు. ఫిట్‌గా కనిపించాలనే ఒత్తిడి తనపై చాలా ఉండేదని, ఇప్పుడు నచ్చినట్లు జీవిస్తున్నానని తెలిపారు. టెన్ ఇయర్ ఛాలెంజ్‌లో భాగంగా ఆమె ఈ విషయాన్ని సోషల్‌మీడియా వేదికగా పంచుకున్నారు. పదేళ్ల ముందు పొడవాటి జుట్టుతో దిగిన ఫొటో, ఇప్పుడు పొట్టి జుట్టుతో దిగిన ఫొటోను జత చేసి షేర్ చేశారు. నా టెన్ ఇయర్ ఛాలెంజ్ ఇదిగో. కుడివైపు ఉన్న ఫొటో నా 22 ఏళ్ల వయసులో దిగింది.. ఎడమవైపు ఉన్నది (తాజాగా) 32 ఏళ్ల వయసులో దిగింది. నా ఈ ప్రయాణం ఎలా జరిగింది!.. కుంగుబాటుతో పోరాటం చేశా, నాజూకుగా కనిపించేందుకు చాలా మితంగా తిన్నాను. నా చుట్టూ ఉన్న వాళ్ల మెప్పు కోసం జుట్టుకు నలుపు రంగు వేసుకుని, దాన్ని పొడవుగా ఉంచుకునేదాన్ని. ఈ నొప్పిని చిరునవ్వుతో దాచేసేదాన్ని. కానీ ఇవాళ నేను నాకు అనిపించింది మాట్లాడుతున్నా.. సౌకర్యంగా జీవిస్తున్నా. నా గురించి ఎవరేమి అనుకున్నా పట్టించుకోవడం లేదు. చివరికి నా జుట్టును కత్తిరించుకునే ధైర్యం వచ్చింది. ఫిట్‌గా ఉండ టానికి ప్రయత్నించడం లేదు. కానీ సంతోషంగా, ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉన్నాను. ఇలా నేను తయారౌతానని ఎప్పుడూ ఊహించలేదు. టెన్ ఇయర్ ఛాలెంజ్‌ను ప్రారంభిం చిన వారికి ధన్యవాదాలు అని హాజెల్ పోస్ట్ చేశారు. హాజెల్ బాడీగార్డ్ సినిమాలో ప్రధాన పాత్ర పోషించారు. సల్మాన్‌ఖాన్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాలో ఆమె కరీనా కపూర్ స్నేహితురాలిగా కనిపించారు. మ్యాగ్జిమమ్ సినిమాలోని అ అంటే అమలాపురం.. అనే పాటలో సందడి చేశారు. అంతేకాదు హ్యారీ పోర్టర్ సినిమాల్లోనూ నటించినట్లు ఇటీవ ల హాజెల్ మీడియాతో చెప్పారు. 2016లో యువరాజ్ సింగ్‌ను ఆమె వివాహం చేసుకున్నారు.

జీవితం కంటే ఏదీ ఎక్కువ కాదు : కోహ్లీ



న్యూఢిల్లీ : టీమిండియా సారథి విరాట్ కోహ్లీ క్రికెట్ చరిత్రలో తనకంటూ ఓ ఇమేజ్ ఏర్పరచుకున్నాడు. ప్రదేశంతో సంబంధం లేకుండా తనలోని ఉద్వేగాలను కోహ్లీ బయటపెట్టేస్తాడు. అయితే ఈ స్వభావాన్ని కొందరు దూకుడు అంటే మరికొందరు కోహ్లీలో ఉండే నాయకత్వ లక్షణానికి ప్రతీక అది అంటుంటారు. ఇక క్రికెట్ అంటే తనకెంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ ఇష్టంతోనే ఇప్పుడు ప్రపంచ స్థాయి క్రికెటర్లలో మేటిగా నిలుస్తున్నాడు. అంతలా ప్రాణం పెట్టి ఆడే క్రికెట్ కంటే తనకు ముఖ్యమైన అంశం మరొకటి ఉందట. ఈ విషయాన్ని కోహ్లీ బయటపెట్టాడు. ఇన్ని రోజులు ఆటకు ప్రాధాన్యం ఇచ్చాను. ఇకపై క్రికెట్‌కే కాకుండా నా కుటుంబానికి సమయం కేటాయించాలని అనుకుంటున్నాను. కొన్నేళ్లుగా నాకు నేను సమయం కేటాయించుకోవడం లేదు. ఇప్పుడు నాజీవితంలోకి నా జీవిత భాగస్వామి వచ్చింది. తనకి, నా కుటుంబానికి సమయం కేటాయించాలనిపిస్తోంది. అనుష్కా నన్ను అర్థం చేసుకోగలుగుతోంది కాబట్టే విదేశీ పర్యటనలో విజయవంతం కాగలుగుతున్నాను. కాబట్టి ఇకపై నా కుటుంబమే నాకు ముఖ్యం. వృత్తి పరంగా, వ్యక్తి గతంగా మనం ఎక్కడికి వెళ్లినా తిరిగి చేరుకోవాల్సింది ఇంటికే కదా!. క్రికెట్ జీవితంలో భాగం మాత్రమే. జీవితం కంటే ఏదీ ఎక్కువ కాదు. క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకోకపోతే మరిన్ని విజయాలు సాధించలేమని ఎంతో మంది అంటుంటే విన్నాను. నా వరకు అది నిజం కాదు. నేను సరిపడినంత ఆడాను. నిజానికి నేను లక్ష్యంగా పెట్టుకున్న దానికంటే ఎక్కువగా ఆడాను. దీనికంటూ ఒక రోజు ముగింపు వస్తుంది అంటూ అని విరాట్ కోహ్లీ యాప్ ద్వారా చెప్పుకొచ్చాడు.

వన్డే మొనగాడు కోహ్లీనే : క్లార్క్





సిడ్నీ : భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాలను ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కెప్టెన్ మైఖేల్ క్లార్క్ పొగడ్తలతో ముంచెత్తాడు. ప్రధానంగా కోహ్లీ వన్డే ఫార్మాట్‌కు మొనగాడని సంబోధించాడు. ఇప్పటి వ ర కు 219 వన్డేల్లో 59 కి పైగా సగటుతో 39 సెంచరీలతో 10,385 పరుగులు చేసిన విరాట్ కోహ్లీయే ఆల్‌టైమ్ నెంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్ అని ఆస్ట్రేలియా మాజీ సారథి మైఖేల్ క్లార్క్ అభిప్రాయపడ్డాడు. గొప్ప ఆటగాడిగానే కాకుండా తెలివైన సారథి అంటూ కోహ్లీపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఆసీస్ గడ్డపై టెస్టు, వన్డే సిరీస్ గెలిచిన ఏకైక భారత, ఆసియా సారథిగా రికార్డు నెలకొల్పడం సాదారణ విషయం కాదన్నాడు. కోహ్లీ వయసు ముప్పైయేనని మరింత క్రికెట్ ఆడే అవకాశం ఉన్నందున్న మరిన్ని రికార్డులు నెలకొల్పే అవకాశం ఉందన్నాడు. ఇక టెస్టుల్లోనూ ప్రస్తుతం కోహ్లీ అత్యుత్తమ ఆటగాడిగా కొనసాగుతున్నప్పటికీ మరింత రాటుదేలాల్సిన అవసర ముందన్నాడు. ప్రపంచంలోని అన్ని అత్యున్నత మైదా నాలలోనూ గొప్పగా రాణించాల్సిన అవసరముందన్నాడు. అలా అయితేనే టెస్టుల్లో కూడా ఆల్‌టైమ్ బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా నిలుస్తాడని పేర్కొన్నాడు.



పాండ్యా ప్రపంచకప్ ఆడుతాడు

మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలతో సస్పెన్షన్‌కు గురైన టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కచ్చితంగా 2019 ప్రపంచకప్ ఆడుతాడని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ అభిప్రాయపడ్డాడు. పాండ్యా భారత జట్టులో కీలక ఆటగాడని, జట్టు సమతూకంగా ఉండాలంటే పాండ్యా ఉండాల్సిందేనని క్లార్క్ చెప్పుకొచ్చాడు. కాఫీ విత్ కరణ్ షోలో పాండ్యా, రాహుల్‌లు ఒళ్లు మరిచి మహిళల పట్ల అశ్లీలంగా మాట్లాడటంతో తీవ్రదుమారం రేగడం.. బీసీసీఐ వారిపై నిషేధం విధించడం తెలిసిందే. ఈ వ్యవహారంపై క్లార్క్ నేరుగా మాట్లాడకుండా పరోక్షంగా ప్రస్తావిస్తూ పాండ్యాకు మద్దతు తెలిపాడు.

టాలెంటెడ్ ఆటగాడైన పాండ్యా భారత జట్టుకు చాలా అవసరం. ఒంటరిగా మ్యాచ్‌లను గెలిపించే సత్తా పాండ్యాకు ఉంది. అతను ప్రపంచ కప్‌లో కచ్చితంగా ఆడుతాడు. ఎంత డబ్బు సంపాదించావనేది అనవసరం. గౌరవ, మర్యాదలే ముఖ్యం. పెద్దలను గౌరవించడం నుంచే ఇది అలవాటవుతోంది. ఇక ప్రొఫెషనల్ ఆటగాళ్లు చాలా మందికి రోల్ మోడల్స్. వారిని అందరు గుర్తుపడుతారు. కావున వారంతా చాలా బాధ్యతగా వ్యవహరించాలి. ప్రతి ఒక్కరు తప్పు చేస్తారు. కానీ ఆ తప్పును గణపాఠంగా తీసుకొని ముందుకు సాగడమే చాలా అవసరం. అని పాండ్యా వ్యాఖ్యలను పరోక్షంగా ప్రస్తావించాడు. ఇక ఈ వివాదాన్ని పరిష్కరించడంలో బీసీసీఐ తాత్సారం చేయడంపై మాజీ క్రికెటర్లు, అభిమానులు మండిపడుతున్నారు. ప్రపంచకప్ ముందు ఈ యువ ఆటగాళ్లకు ప్రాక్టీస్ చాలా అవసరమని, వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఈ యువ ఆటగాళ్లపై విధించిన నిషేధాన్ని విచారణ పూర్తయ్యే వరకు ఎత్తివేయాల్సిందిగా బీసీసీఐ తాత్కాలిక అధ్యక్షుడు సీకే ఖన్నా... క్రికెట్ పాలకుల కమిటీ (సీఓఏ)కి లేఖ రాసిన విషయం తెలిసిందే. ప్రతిష్ఠాత్మకమైన ప్రపంచకప్‌నకు నాలుగు నెలలే ఉన్నందున వీరికి మ్యాచ్ ప్రాక్టీస్ అవసరమని, వర్ధమాన ఆటగాళ్లైనందున ఓ అవకాశం ఇద్దామని ఖన్నా విజ్ఞప్తి చేశారు. వారు ఇప్పటికే బేషరతుగా క్షమాపణలు చెప్పారని, విచారణ కొనసాగిస్తూనే, రాహుల్, పాండ్యాలను తక్షణమే జాతీయ జట్టులోకి తీసుకోవాలని సీఓఏ, బీసీసీఐ అధికారులను ఆయన కోరారు.

కోహ్లీ రికార్డు బ్రేక్ చేసినత ఆమ్లాపై విమర్శలు



పోర్ట్ ఎలిజబెత్ : క్రికెట్‌లో విజయాలు, రికార్డులనేవి టీమిండియా సారథి విరాట్ కోహ్లీ ఇంటి చిరునామాగా మారిన విషయం తెలిసిందే. మహామహా సారథులు, ఆటగాళ్లతో సాధ్యం కాని పలు రికార్డులు, విజయాలను టీమిండియాకు అందించిన ఘనత కోహ్లీకి దక్కుతుంది. అయితే కోహ్లీకి సంబంధించిన ఓ రికార్డును తాజాగా దక్షిణాఫ్రికా సీనియర్ బ్యాట్స్‌మన్ హాషీమ్ ఆమ్లా అధిగమించాడు. పాకిస్తాన్‌తో జరిగిన తొలి వన్డేలో సాధించిన శతకం సాధించడంతో కోహ్లీని వెనక్కి నెట్టాడు. వన్డేల్లో వేగంగా 27 సెంచరీల మార్క్ అందుకున్న ప్లేయర్‌గా అతడు నిలిచాడు. కోహ్లీ 169 ఇన్నింగ్సుల్లో ఈ మార్క్ అందుకోగా.. ఆమ్లా 167 ఇన్నింగ్స్‌లోనే 27 సెంచరీలు చేయడం విశేషం. కోహ్లీ కంటే ముందు సచిన్ (254 ఇన్నింగ్స్) పేరిట ఈ రికార్డు ఉంది. 2017, జనవరిలో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ ఆ రికార్డును బ్రేక్ చేశాడు. ఆమ్లా(108;120 బంతుల్లో 7ఫోర్లు, 1సిక్సర్) సెంచరీ సాధించడంతో దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 266 పరుగులు చేసింది. రెండు వికెట్లు మాత్రమే కోల్పోయినప్పటికీ.. ఆ జట్టు 300 పరుగుల మార్క్ కూడా చేరలేకపోయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ కేవలం ఐదు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. చేతిలో ఇంకా ఎనిమిది వికెట్లు ఉన్నప్పటికీ ధాటిగా ఆడకుండా సెంచరీ కోసం తాపత్రయపడ్డాడని మాజీ ఆటగాళ్లు విమర్శిస్తున్నారు. ఆమ్లా తన స్వార్థం చూసుకోకుండా ఆడి ఉంటే జట్టు స్కోరు 300 దాటేదని.. అప్పుడు దక్షిణాఫ్రికా విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉండేవని మాజీ ఆటగాళ్లు అభిప్రాయపడుతున్నారు.

మా ఓటమికి ఎవరూ బాధ్యులు కారు

ఆసీస్ క్రికెట్ కెప్టెన్ ఆరోన్ ఫించ్



మెల్బోర్న్ : భారత్‌తో జరిగిన వన్డే సిరీస్ కోల్పోవడంపై ఎవర్నీ నిందించలేమని ఆసీస్ పరిమిత ఓవర్ల సారథి ఆరోన్ ఫించ్ అన్నాడు. జట్టులో ఆటగాళ్లందరూ విజయం కోసం ప్రయత్నించారని చెప్పారు. వన్డే సిరీస్ కోల్పోవడంపై ఫించ్ మీడియాతో మాట్లాడాడు. పరిమిత ఓవర్లలో ఆడేటప్పుడు ఒకప్పుడు మా బ్యాట్స్‌మెన్ చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆ సమస్యను మేం దాదావుగా అధిగమించాం. మూడు వన్డేల్లోనూ బాగానే బ్యాటింగ్ చేశాం.అందులో ఎంతో పురోగతి సాధించాం. బ్యాటింగ్ సమస్యకు ఇప్పుడిప్పుడే సమాధానం దొరుకుతోంది. సారథిగా ఈ విషయం నన్ను కలవరపెట్టేది. కానీ టీమిండియాతో జరిగిన మూడు వన్డేల తర్వాత నాకు జట్టుపై కాస్త నమ్మకమేర్పడింది. సిరీస్ గెలవడం కంటే ముందు ఆటను మెరుగుపరుచుకుంటే మ్యాచ్‌లో విజయం సాధించడం పెద్ద సమస్య కాదు. నా బ్యాటింగ్ శైలిలో కూడా మార్పు వచ్చినందుకు సంతోషంగా ఉంది. ఫలానా బౌలర్ లేదా బ్యాట్స్‌మెన్ కారణంగా సిరీస్ కోల్పోయామనే సమస్య మాకు లేదు. మా ఓటమికి ఎవరూ బాధ్యులు కారు. మా జట్టులో ప్రతి ఒక్కరూ బాగా ఆడారు అని కొనియాడారు. టీమిండియాతో మ్యాచ్‌ల తర్వాత ఆసీస్..శ్రీలంకతో టెస్టులు ఆడనుంది. ఈ పర్యటనకు ఫించ్ దూరం కానున్నాడు. బ్యాటింగ్‌ను మరింత మెరుగుపరుచుకోవడానికి తనకో మంచి అవకాశం దొరికిందని.. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటానని ఆయన తెలిపాడు.

ప్రాణాపాయ స్థితిలో టీమిండియా క్రికెటర్

ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు

న్యూఢిల్లీ : టీమిండియా మాజీ క్రికెటర్ జాకబ్ మార్టిన్ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. గత నెలలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన మార్టిన్ ప్రస్తుతం ప్రాణాలతో పోరాడుతున్నాడు. అతడి చికిత్స కోసం ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో సాయం చేయాల్సిందిగా మార్టిన్ కుటుంబం క్రికెటింగ్ కమ్యూనిటీని కోరుతోంది. 2001లో బరోడాకు రంజీ ట్రోఫీని అందించిన జాకబ్ మార్టిన్ గతేడాది డిసెంబరు 28న రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదంలో కాలేయం, ఊపిరితిత్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వడోదరలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన బీసీసీఐ బరోడా క్రికెట్ అసోసియేషన్‌తో కలిపి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించింది. దీంతోపాటు మరిన్ని నిధులు సేకరించేందుకు బీసీసీఐ, బీసీఏ మాజీ కార్యదర్శి సంజయ్ పటేల్ కృషి చేస్తామని పేర్కొన్నారు. నాకు విషయం తెలిసిన వెంటనే జాకబ్ కుటుంబానికి చేతనైన సాయం చేయాలని నిర్ణయించుకున్నా అని సంజయ్ పటేల్ పేర్కొన్నారు. తాను ఇప్పటికే బీసీఏ మాజీ అధ్యక్షుడు సమర్‌జిత్ సిన్హ్ గైక్వాడ్‌తో మాట్లాడినట్టు చెప్పారు. మార్టిన్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారని, అలాగే మార్టిన్ చికిత్స కోసం రూ.5 లక్షల వరకు సేకరిస్తానని తనతో చెప్పారని పేర్కొన్నారు. కాగా, మార్టిన్ చికిత్స కోసం అయిన ఖర్చు ఇప్పటికే రూ.11 లక్షలు దాటిపోయింది. దీంతో ఆసుపత్రి ఇప్పటికే చికిత్స ఆపేసింది. వెంటనే స్పందించిన బీసీసీఐ నేరుగా ఆసుపత్రి ఖాతాలో డబ్బు జమ చేయడంతో చికిత్స కొనసాగుతోంది. 1999లో విండీస్‌తో జరిగిన వన్డేతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి మార్టిన్ అరంగేట్రం చేశాడు. మొత్తం 10 వన్డేలు ఆడిన మార్టిన్... 138 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. 9192 పరుగులు చేశాడు.

షరపోవా ఔట్

- ఓ క్రికెటర్ చేతిలో ఓడిన మారియా
- ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ విభాగంలో మాజీ చాంపియన్ మారియా షరపోవా (రష్యా) కథ ముగిసింది. ఆదివారం జరిగిన ప్రీక్వార్టర్ మ్యాచ్‌లో క్రికెటర్ కమ్ టెన్నిస్ స్టార్ ఆష్‌బార్టీ (ఆస్ట్రేలియా)ఈ రష్యాస్టార్‌ను మట్టికరిపించింది. షరపోవాపై 4-6, 6-1, 6-4 తేడాతో ఆష్‌బార్టీ విజయం సాధించింది. ఈ విజయంతో 22 ఏళ్ల ఆష్‌బార్టీ తొలిసారిగా గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. 2014లో టెన్నిస్‌కు విరామం ఇచ్చి అనూహ్యంగా క్రికెట్ ఆడిన ఆష్‌బార్టీ.. మహిళల బిగ్‌బాష్‌లీగ్‌లో బ్రిస్బేన్ హీట్ జట్టుకు ప్రాతినిథ్యం ఇచ్చింది. టెన్నిస్ రాకెట్ వదిలి బ్యాట్ పట్టుకున్నఈ యంగ్ లేడీ క్రికెట్‌లోనూ అదరగొట్టింది. లీగ్ అరంగేట్ర మ్యాచ్‌లోనే 29 బంతుల్లో 37 పరుగులు చేసి అందరి దృాష్టిని ఆకర్షించింది. అనంతరం మళ్లీ టెన్నిస్ రాకెట్ పట్టుకున్న ఆష్‌బార్టీ గతేడాదే కెరీర్ బెస్ట్ 15వ ర్యాంకును సొంత చేసుకుంది. ఇక తాజాగా ఐదు గ్రాండ్ స్లామ్‌లు గెలిచిన టెన్నిస్ దిగ్గజం షరపోవాను మట్టికరిపించి ఔరా అనిపించింది. కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్ చేరింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-